ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఫిబ్రవరి 20, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 1

## WEDNESDAY, THE 20th FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- II No. - 2**

**1 - Phalgun, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : ఎనిమిదవ రోజు)
**బుధవారము, ఫిబ్రవరి 20, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

**3.** సభా సమక్షములో ఉంచిన పత్రము

**4.** గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి జవాబు, క్లారిఫికేషన్స్ (కొనసాగింపు)

**5.** ప్రకటన

కట్‌మోషన్స్ స్వీకరించు గడువు గురించి

**6.** **2008-2009** సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)పై సాధారణచర్చ (మొదటిరోజు)


---------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today. The first Adjournment Motion given notice of by Sri T. Devender Goud Garu and others regarding the negligent attitude of the Government in not allocating sufficient funds in the Budget 2008-2009 for Pranahita - Yellampalli - Chevella scheme is disallowed.

The second Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to enhance salaries and wages of Beedi workers is disallowed, and

The third Adjournment Motion given notice of by Sri Gummadi Narsaiah garu regarding the financial assistance to the farmers who lost their agricultural produce due to untimely rains in Prakasam district is disallowed.

All the three Adjournment Motions have been disallowed. Members, kindly use the other options.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

On the Adjournment Motion regarding insufficient funds, as alleged in the notice ...

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

బడ్జెట్ మీద రామకృష్ణుడు గారు మాట్లాడవచ్చు. బడ్జెట్‌లో డిమాండ్స్ మీద మాట్లాడవచ్చు. There is scope of discussion. So, when there is a scope for discussion ఆ అంశాన్ని చర్చించే అవకాశం వుంది. Now we will go to the Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు పారిశ్రామిక వాడల ఏర్పాటు

ప్రశ్న నెం.61(8838)

Sri Nadendla Manohar (Tenali) - Will the Hon'ble Minister for Major Industries be pleased to state ;

a) Whether there is any proposal with the Government to establish Industrial Estates exclusively for Women Entrepreneurs in each District; and

b) If so, the details thereof?

**MINISTER FOR INDUSTRIES & COMMERCE :(DR.J.GEETHA REDDY)** :

a) The Board of Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited in its 170th Meeting held on 7-9-2007 decided to earmark 10% extent of land for allotment exclusively for the women entrepreneurs in the Industrial Parks to be developed in future.

b) M/s. Confederation of Women Entrepreneurs has been offered land of 30 acres each in the following Industrial Parks :

1. Automotive Park, Toopran Mandal, Medak District.
2. Biotech Park, Karakapatla, Mulugu Mandal, Medak District.
3. IP - Kucharam village, Toopran Mandal, Medak District.

Association of Lady Entrepreneurs of Andhra Pradesh (ALEAP) was also offered 40 acres of land in Growth Centre - Bobbili and in the proposed Industrial Park at Gundrajpalli, Chittoor District (under acquisition)

MR. SPEAKER : Your concern for the lady entrepreneurs is appreciated.

SRI N. MANOHAR : My concern is always there. I hope the Hon'ble Minister will respond in the right manner. మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో నిన్ననే ముఖ్యమంత్రి గారు సుమారు రు.12000 కోట్లతో పొదుపు సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. అదే రీతిలో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ను ప్రతి జిల్లాలోను ప్రారంభిస్తామని చెప్పారు. ఆగస్ట్ 2007లో ఒక మీటింగ్‌లో ప్రతి జిల్లాలోను మహిళలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మెదక్ జిల్లాలో ప్రత్యేకంగా మహిళలకోసం 3 ఎస్టేట్స్ ప్రారంభించినందుకు మంత్రి గారిని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మరి ఇతర జిల్లాలలో కూడా ఆ విధంగా ప్రారంభించేందుకు ప్రపోజల్స్ వున్నాయని చెబుతున్నారు. గుంటూరు జిల్లాను కూడా దృష్టిలో వుంచుకుని, వీలైతే తెనాలిలో మహిళలకు ప్రత్యేకంగా ఒక ఇన్‌సెన్టివ్ స్కీమ్ క్రింద ఒక ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేస్తే మిమ్మల్ని అభినందిస్తాము.

పొరుగు రాష్ట్రాలలో చూస్తే, కేరళ రాష్ట్రంలో 80 శాతం మంది వుమన్ ఎంప్లాయీస్ వున్నపుడు, అటువంటి యూనిట్స్‌కు ఎక్కువగా అసిస్టెన్స్ ఇవ్వడం జరుగుతోంది. దాని గురించి మంత్రి గారు స్పందిస్తారని ఆశిస్తున్నాను. చాలా మంది గ్రామీణ ప్రాంతాల నుంచి, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు సొంతంగా తమ కాళ్లపై నిలబడి ప్రభుత్వం నుంచి సహాయం ఏమైనా వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. అటువంటి వారికి ట్రైనింగ్ ఫెసిలిటీస్ కల్పిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. జె.గీతారెడ్డి : అధ్యక్షా, మన జనాభాలో సగ భాగంగా వున్న మహిళలకు సంబంధించిన ప్రశ్న వేసినందుకు ముందుగా నాదెండ్ల మనోహర్ గారిని నేను అభినందిస్తున్నాను. మహిళలకు ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది అనేది తెలియజేసే ప్రశ్న. వారు ఈ ప్రశ్న వేస్తూ ఏమన్నారంటే, మీరు ప్రతి జిల్లాకూ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఇస్తామని అన్నారు, గుంటూరు జిల్లాకు కూడా ఇవ్వాలని అడిగారు, తప్పకుండా దానిని పరిశీలిస్తాము. అధికారులకు ఇప్పుడే చెబుతాము. గుంటూరు జిల్లాలో కూడా ల్యాండ్ వుంటే మహిళలకు తప్పనిసరిగా ఇస్తామని, తప్పకుండా దీనిని పరిశీలనకు పెట్టాలని అధికారులకు చెప్పడం జరుగుతుందని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రతి జిల్లాలో మహిళలకు అవకాశాలు కల్పించాలని డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మహిళా సాధికారత కోసం డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఎంత ప్రయాస పడుతున్నారో అందరికీ తెలిసిన విషయమే. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ కోసం వారు చారిత్రాత్మకంగా ఎప్పుడూ లేని విధంగా సహాయ సహకారాలను అందజేస్తున్నారు. అట్లాగే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలోనే ఈ రోజు మహిళలు ఎక్కువ మంది వున్నారు. ఈ దేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు ఒక ఇండస్ట్రియల్ ఎస్టేట్ వచ్చింది అంటే, అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోట్ల విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు గాజుల రామారం గ్రామంలో 30 ఎకరాలు ఇవ్వడం జరిగిందనే విషయం గౌరవ సభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను.

అందులో ఇప్పుడు 100 మంది దాకా లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ వున్నారు. గౌరవ సభ్యులందరూ ఒకసారి వెళ్లి చూడాలని కోరుతున్నాను. 100 మంది మహిళా పారిశ్రామిక వేత్తలు అక్కడ పనిచేస్తున్నారు. వారికి అక్కడ స్థలం సరిపోకపోతే 1 ప్లస్ 1 వేసుకుని పని చేస్తున్నారు. మనకు చాలా విషయాలలో తెలుస్తున్నది ఏమిటంటే, ఎస్‌ఎస్‌ఐ లు సిక్ అయిపోతాయని. కాని అక్కడకు వెళ్లి చూస్తే 100 శాతంఎస్‌ఎస్‌ఐలు సక్సెస్ అవుతున్నాయి. అంటే మహిళలకు చేసుకునే శక్తి, సత్తా వున్నాయని నిరూపించుకుంటున్నారు.

అట్లాగే అలీప్ అనే ఆర్గనైజేషన్, కోవై అనే ఆర్గనైజేషన్ – 2 ఆర్గనైజేషన్లు మా సహకారాన్ని కోరుతున్నారు. కోవై అనే ఆర్గనైజేషన్‌కు ప్రభుత్వం నుంచి సహకారాన్ని అందించడం జరిగింది. ఒక మహిళా పరిశ్రమల మంత్రిగా నా బాధ్యత ఏమిటంటే, మహిళా పారిశ్రామిక వేత్తలకు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహం వల్లనే, నా సొంత నియోజక వర్గంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను మొదలు పెట్టించడం జరిగింది. అలీప్ అనే ఆర్గనైజేషన్ వారు ప్రతి జిల్లాలోనూ కావాలని కోరుకుంటున్నారు. వారికి విజయవాడలో వుంది, చిత్తూరు జిల్లాలో వుంది, ఇంకా మెదక్‌లో కూడా అడుగుతున్నారు. అక్కడ వారికి 30 ఎకరాల భూమిని ఇచ్చే ప్రయత్నంలో వున్నాము. చాలా మంది మహిళా పారిశ్రామిక వేత్తలు ఎంతబాగా పని చేస్తున్నారంటే, తమరి అనుమతితో చెబుతాను, ఉదాహరణకు శ్రీమతి పద్మజా సురేష్‌రెడ్డి గారు పద్మజా పాలిమార్స్ అనే సంస్థను ఎంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ చేయడం జరుగుతోంది, అందుకు వారిని అభినందించాలి.

అట్లాగే ఇంకా చాలా మంది వున్నారు. శ్రీమతి గల్లా అరుణ గారు వున్నారు, ఇంకా ఎంతోమంది వున్నారు. నేను స్పీకర్ గారిని అభినందిస్తున్నాను. ప్రతి ఒక్క ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మహిళలకు 10 శాతం ప్లాట్లు కేటాయించాలనే మా నిర్ణయాన్ని హర్షిస్తూ చాలా మంది మాకు చెప్పడం జరిగింది, వ్రాయడం జరిగింది. ఈ విధంగా మహిళలను ప్రోత్సహిస్తున్నారు, ఎక్కడైతే మహిళలకు అవకాశాలు ఇస్తున్నారో, అక్కడ అటువంటి ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు మనం ఇన్‌సెంటివ్స్ ఎక్కువ ఇవ్వాలని, వారికి ట్రైనింగ్ ఫెసిలిటీస్ ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నారు.

ఉ.8.40

అలాగే వారికి ట్రైనింగ్ ఫెసిలిటీ ఇవ్వాలని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈరోజు మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో మహిళలను ప్రోత్సహించారు. ఎంటర్‌ప్రెన్యూర్స్ గురించి ఒకసారి చూస్తే తెలుస్తుంది. 'బ్రాండిక్స్' అని ఒక కంపెనీ వచ్చింది . విశాఖపట్టణంలో అపెరల్స్ పార్క్ వస్తొంది . అందులో 80 శాతంకన్నా ఎక్కువ మహిళలు ఉన్నారు. అపాచీ షూ ఫ్యాక్టరీ తడ, నెల్లూరులో వస్తోంది. 30,000 మంది ఎంప్లాయీస్ ఉన్నారు. అందులో 20,000 మంది మహిళలు ఉంటారు. ఇటువంటివి మహాళల కోసం ఎంకరేజ్ చేస్తున్నాము. ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తున్నాము. ఆల్‌రెడి అపెరల్స్ షూ ఫాక్టరిలో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో మహిళలకు ఎక్కువగా ఇస్తున్నాము. ఈ పారిశ్రామికవేత్తలకు మొదట ట్రైనింగ్ ఫెసిలిటి పెడుతున్నాము. ఆ తరువాత వారిని ప్రభుత్వం తరఫున కాకుండా ట్రైనింగ్ ఇచ్చి వారిని ఈ ఉద్యోగాలలో తీసుకోవడం జరుగుతుంది. జెమ్స్ అండ్ జ్యువెలరీస్‌లో ట్రైనింగ్ ఇచ్చిన తరువాత వారిని తీసుకోవడం జరుగుతుంది. **We are one of the first States.** మన అరుణగారు కూడా ఇక్కడే ఉన్నారు. 'దిగువమాగంలో' వారికి ఉన్న ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో 100 శాతం మహిళలే ఉన్నారు. ఇందుకుగాను తప్పకుండా వారిని అభినందించాలి. మన తోటి సభ్యురాలు పెట్టిన ఫ్యాక్టరీలో నూటికి నూరు శాతం మహిళలే ఉన్నారంటే, ఈ రాష్ట్రంలో మహిళలకు ఎంత ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతున్నదో తెలుస్తోంది.

శ్రీ ఎం.ఏ. గఫూర్(కర్నూలు)ః పేరు గొప్ప, ఊరు దిబ్బఅని అంటారు. గౌరవ మంత్రిగారు బహాశా స్వర్ణ యుగం వచ్చిందనే పద్ధతిలో చెబుతున్నారు. ఈ దేశం చాలా గొప్పది. మహిళా ప్రధాన మంత్రినే ఇచ్చారు. గాజులమైలారం, గుంటూరు, విజయనగరం బొబ్బిలి ఇలా కొన్ని చోట్లనే ఎందుకు? 33 శాతం రిజర్వేషన్ పెట్టమనండి. జిల్లా వ్యాప్తంగా పెట్టమనండి. ఎక్కడయితే ఎస్.ఇ.జడ్., పెడుతున్నారో, అక్కడ 30 శాతం మహిళలకు కేటాయించమనండి. మహిళా సాధికారతను పెట్టమనండి. అలా ప్రభుత్వం పెట్టడానికి సిద్ధంగా ఉందా? ఇక రెండవది, ఈ గౌరవ మంత్రిణిగారు మాకు అందరికి అందమైన డిజైన్స్‌తో కూడిన ఒక లేఖను వ్రాశారు. మా ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ తరఫున ఎస్సి, ఎస్టి.,మహిళా బెనిఫిషరీస్‌కి రాయితీలు ఇస్తున్నామన్నారు. మా జిల్లాలో రెవ్యూ మీటింగ్ జరిగింది. అక్కడ ఒక్క ఎస్.సి బెనిఫిషరీకి కూడా ప్రభుత్వం ఇన్సెంటివ్ ఇవ్వలేదు. ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కి వ్రాసామని క్రింది అధికారులు చెబుతున్నారు. పై అధికారులు పలకరు. మహిళలకు సంబంధించి నిన్న ఇచ్చిన ప్లాన్‌కి సంబంధించిన నోట్‌లో 30 నుండి 40 శాతం వరకూ ఇన్సెంటివ్స్ ఇచ్చారని అన్నారు. అయితే ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి. ఎంత మంది మహిళా ఎంటర్‌ప్రీనియర్స్ రాష్ట్రంలో ధరఖాస్తులు పెట్టారు. ఎన్ని మంజూరు చేశారు. దయచేసి చెప్పమనండి. మహిళలకు ఇండస్ట్రీలో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారా?

MR. SPEAKER : Minister garu, you please make a note of it.

శ్రీ కె. కళా వెంకటరావు(వనుకూరు)ః మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ ఉన్నారని అన్నారు. మంత్రిగారి జవాబు ప్రకారంగా ఎక్కువగా అపెరల్ పార్క్‌లో లేబర్ గురించి చెబుతున్నారు. ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎంత మంది వచ్చారు? ఎస్ఎస్ఐలో, అదే విధంగా లార్జ్ స్కేల్ ఇండస్ట్రీలో దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారా? ఉంటే వారికి ఆర్డినరిగా ఇచ్చే సబ్సిడీకన్నా మహిళా ఎంటర్‌ప్రీన్యూర్స్‌కి ఉండే సబ్సిడీ ఏమయినా ఎక్కువగా ఇవ్వడం జరుగుతోందా? లేదంటే, ప్రత్యేకంగా మార్జిన్ మనీ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి ఇస్తున్నారా?ఇది కాకుండా, నేషనలైజ్డ్ బ్యాంక్స్‌కానీ, కోఆపరేటివ్ బ్యాంక్స్‌కాని ఈ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్స్ అప్లై చేస్తే వారికి ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం లెండింగ్ కోసం ఇచ్చే అమౌంట్‌లో కొంత అమౌంట్ కేటాయిస్తున్నారా?

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, చాలా సంతోషం. మహిళలకు సంబంధించి స్పెషల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని జిల్లాల్లో, అన్ని ప్రాంతాలలో చేయాలి. దురదృష్టకరం ఏమంటే, వాస్తవంగా ఫీల్డ్ మీద మహిళలకు సంబంధించి ఎంటర్‌న్యూర్స్ ఎవరైతే ఉన్నారో వారిని కాదనడం లేదు. ఒక్క హైదరాబాద్ నగరంలో తీసుకుంటే చేపలు అమ్ముకునే మహిళలు, బండ్ల మీద కూరగాయలు అమ్ముకునే మహిళలు, వందల వేల మంది ఉపాధి కోల్పోతున్నారు. ఈ సూపర్ బజార్లలో, మాల్స్‌లో, కూరగాయలు, పండ్లు, మాంసం, మొదలైనవి అమ్ముకుంటూ ఉంటే, ఈ మాంసం, చేపలు అమ్ముకునే ఆరె కటిక, గంగపుత్రులు మొదలైనవారు వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారు. ప్రభుత్వం ఈనాడు రిలయన్స్ కంపెనీ, మొదలైన కంపెనీవారికి సబ్సిడీలు ఇస్తూ, ప్రోత్సహించడంవల్ల, పైన చెప్పిన వాళ్లంతా ఉపాధి లేకుండా పోతున్నారు. వారిని ప్రభుత్వం ఎంటర్‌టైన్ చేయడం మంచిదే. మహిళలకు చాలా బాగా జరుగుతున్న మాట కాదనడం లేదు. కానీ ఫీల్డ్ మీద లేకుండా చెప్పడం భావ్యం కాదు. వేలాది మంది మహిళలు హైదరాబాదులో, ఇతరత్రా ఉపాధి కోల్పోయారు. వారికి సంబంధించి పరిశీలించాలని కోరుతున్నాను.

డా.జె. గీతారెడ్డిః వారి ప్రశ్న నాకు రాలేదు. ఏమి ప్రశ్న వేశారో నాకు తెలియదు. కళా వెంకటరావుగారు సభకు కొంచెం ఆలస్యంగా వచ్చారు. నేను మొదట్లో అంతా చెప్పాను. వారు అడిగిన ప్రశ్నలకు చాలా వరకు జవాబు చెప్పడం జరిగింది.ఎక్కువగా ఎస్.ఎస్.ఐలు ఉన్నాయి. అందులోనూ సిక్ యూనిట్స్ ఉంటాయి. మహిళా పారిశ్రామిక వేత్తలు నిర్వహించే పరిశ్రమలు నూటికి నూరు శాతం విజయవంతంగా నుడుస్తున్నాయి. స్పెషల్‌గా ఇన్సెంటివ్స్ గురించి అన్నప్పుడు 20% investment subsidy on fixed capital investment limited to Rs. 20.00 lakhs. జనరల్ ఎంటర్‌ప్రీన్యూర్స్‌కి 15 శాతం ఉంటే, మహిళా ఎంటర్‌ప్రీన్యూర్స్‌కి 20 శాతం ఇస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి ఎంటర్‌ప్రీన్యూర్స్‌కి 40 శాతం ఇస్తూ, రు.50 లక్షలకు లిమిట్ పెట్టడం జరిగింది. 5% of the project will be provided as State Capital Assistance. అలాగ్ as a grant from National Equity Fund Scheme, ఈ సదుపాయాలు మేము ఇవ్వడం జరిగింది. 5% Interest subsidy limited to Rs. 5.00 Lakhs . జనరల్‌గా పురుషులకి 3 శాతం ఇంట్రెస్ట్ సబ్సిడీ ఇస్తే, మహిళలకి 5 శాతం ఇస్తున్నాము. క్యాపిటల్ ఇక్విప్‌మెంట్‌లో 8 శాతం సబ్సిడీ ఇస్తూ, రు.25 లక్షలు ఇస్తున్నాము. జనరల్‌కి రు.20 లక్షలు ఇస్తున్నాము. ఈ విధంగా కాకుండా, రిజర్వేషన్ ఆఫ్ ల్యాండ్ కూడా వీరికి ఇస్తున్నాము. మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇటువంటి స్టెప్ తీసుకోవడం జరిగింది. వేరే రాష్ట్రాల్లో తీసుకొన్నట్లు తెలియదు. మనమే మొదలు పెడుతున్నాము. తప్పకుండా 33 శాతం ఇస్తారాఅని గఫూర్‌గారు అడిగారు. మొదటిసారిగా మన రాష్ట్రంలో ఇది 10 శాతం అయినా, విజయవంతం అయితే 30 శాతం అమలుచేయడానికి మాకు సమస్య లేదు. మహిళా సాధికారత కోసం డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు కొనసాగుతోంది. మిసియేట్ సర్వే is one of the institutions which does mostly surveys. ఈ సర్వేలో 77,000 మంది మహిళలు ఈ ఒక్క రాష్ట్రంలోనే ఎస్.ఎస్.ఐ. యూనిట్స్‌లో ఉన్నారు. కిషన్‌రెడ్డిగారు చెప్పిన యూనిట్స్ అన్నీ కలిపితే we have 77,000 women entrepreneurs. ఈ విషయం వారికి తెలియాలి . This is the 5th highest in the Country. మన దేశంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో వారంతా ఒక లక్ష వరకూ ఉంటే మన రాష్ట్రంలో 77,000 వరకూ ఉన్నాము. మనం నంబర్ వన్ అవుతాము. అటువంటి స్టెప్ ఈ ప్రభుత్వం తీసుకుంటోందని చెబుతున్నాను. ఇది మొదలు పెట్టింది ఈ సంవత్సరమే. ఏ రోజు నిర్ణయం తీసుకున్నామనేది కూడా చెప్పాము. ఇన్సెంటివ్స్‌కిగాను అందరూ ప్రోత్సహించాలి. అందరి సహకారం కావాలని ప్రతి ఒక్కరికి లేఖలు వ్రాసాను. అందరికీ లేఖలు చేరాయి. మా శాఖ ఒక్కరి బాధ్యత కాదు. ప్రభుత్వ బాధ్యత, ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి బాధ్యత కూడా ఉంది. ప్రతి ఒక్క మహిళా లబ్ధిపొందే విధంగా వారికి సమాచారాన్ని అందచేయాలి. ఉ.8.50

ఇంతవరకు మా కొత్త ఇండస్ట్రియల్ పాలసీ క్రింద 2005-2010 వుమెన్ బెనిఫిషరీస్‌కి సంబంధించి 125 గ్రాంట్ చేశాము. సబ్సిడీ అమౌంట్ సుమారుగా రు.50 కోట్లు ఇవ్వడం జరిగింది. మంచి పునాది వేశాము. మంచి పరిణామము. దీనిని అందరూ అభినందించాలి. మహిళలకు సహకరించాలని కోరుకుంటున్నాను.

శ్రీ నాదెండ్ల మనోహర్ః మంత్రిగారు క్వోట్ చేసిన జిఒ నెం .178, జూన్ 2005లో ఇచ్చిన వ్యాల్యూస్ ఆర్ వెరీ లెస్. మార్కెట్ వ్యాల్యూస్ పెరిగాయి. క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్సు ఆర్ హయ్యర్. మహిళలకు ఇచ్చే సబ్సిడీకి పరిమితి పెట్టారు. దానిని కన్సిడర్ చేయమని కోరుతున్నాను. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనం నెం .1

స్థానంలో ఉన్నాము. ఐటిసి పాలసీ, బయో టెక్నాలజీ పాలసీ ద్వారా మహిళలకు ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

MR.SPEAKER:- Minister garu your suggestion is required. He is influenced by the debate.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః ఈ రోజు రూపొందించిన ఇండస్ట్రియల్ పాలసీ ఇండియాలో వన్ ఆఫ్ ది బెస్ట్. ఈ రోజు మహిళలకు సంబంధించిన విషయం . కనుక మీ ద్వారా రాష్ట్రంలోని మహిళలకు విడోస్‌కు, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్‌కు ఏమైనా స్పెషల్ ఇన్‌సెంటివ్స్ ఇచ్చి సమాజంలో వారికి గౌరవ స్థానం కల్పిస్తారా?

MR.SPEAKER:- That is good.

SMT. DR J.GEETHA REDDY:- I am so happy. నాదెండ్ల మనోహర్‌గారు, ప్రతాపరెడ్డిగారు మంచి సజెషన్సు ఇచ్చారు. We will certainly examine it and try to incorporate.

## మెట్‌పల్లి నియోజకవర్గంలో ఎస్.ఆర్.ఎస్.పి. క్రింద పునరావాస గ్రామాల సర్వే

ప్రశ్న నెం . 62 (8947)

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మెట్‌పల్లి నియోజక వర్గంలోని ఎస్ఆర్ఎస్పి క్రింద అన్ని పునరావాస గ్రామాలు, భూములు గ్రామ సరిహద్దులు 30 సంవత్సరాల నుండి సర్వే చేయని, పరిష్కరించని విషయం వాస్తవమేనా?

ఆ) సర్వే సెటిల్‌మెంట్ భూమి రికార్డుల కమీషనర్ ఈ విషయంలో న్యాయం జరపలేకపోయారన్న మాట వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**రెవిన్యూ శాఖామాత్యులు (శ్రీ ధర్మాన ప్రసాదరావు )ః**

అ. లేదండి. 1983లో అన్ని పునరావాస గ్రామాల సరిహద్దులను సర్వే చేసి సరిహద్దులను నిర్ధారించడమైంది.

ఆ. లేదండి.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములుః మంత్రిగారు సమాధానం ఇచ్చారు. దానిని మరల ఒకసారి పునః పరిశీలించమని కోరుతున్నాను. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు తెలంగాణాకు లైఫ్‌లైన్. పెద్ద ప్రాజెక్టును టేకప్ చేశారు. అప్పుడు నిజామాబాద్ జిల్లా నుండి మీ నియోజక వర్గంలోని కుస్తాపూర్, రత్నాపూర్, నడికుడి, సంగం, శ్రీరాంపూర్, కేశాపూర్, కొత్తూరు, భట్టిప్రోలు మొదలైన గ్రామాలను తుకారాం కాన్‌స్టిట్యుయెన్సీకి, వేరే కాన్‌స్టిట్యుయెన్సీకి రిహ్యాబిలిటేట్ చేయడం జరిగింది. ఇప్పటికి 30 సంవత్సరాలు అయింది. ఇప్పటికీ అక్కడ సర్వే సెటిల్‌మెంట్ కాలేదు. 1983లో బౌండరీస్ ఫిక్స్ చేయమని అధికారులకు వ్రాశారు. మల్టిప్లిసిటీ ఆఫ్

లిటిగేషన్ను కేసులు లేని కోర్టులు లేవు. వారికి సర్టిఫికెట్సు ఇచ్చారు. భూములు తీసుకొని, వేరే భూములు ఇస్తామని సర్టిఫికెట్సు ఇచ్చారు. అవి వారి దగ్గరున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాదుల చుట్టూ తిరుగుతున్నారు. వారికి ఇంతవరకు భూమి చూపించలేదు. బౌండరీస్ ఫిక్స్ కాలేదు. 1983లో ఫిక్స్ చేస్తామన్నారు. పదిహేను రోజుల క్రితం ఈ క్వశ్చన్ రెయిజ్ చేసిన తరువాత అధికారులు వచ్చి బౌండరీస్ ఫిక్స్ చేస్తామని అన్నారు. Technicality I am not confronting with you I am not confronting with anybody here. Anything that should be finalized. రెండవది సర్టిఫికెట్సు ఇచ్చిన వారికి భూములు ఇవ్వలేదు. ఇంతవరకు కంపెన్సేషన్ రాని రైతులు చాలామంది ఉన్నారు. అటువంటి కేసులు కోర్టుల ముందున్నాయి.

MR.SPEAKER:- You want a suggestion.

శ్రీ కొమిరెడ్డి రాములుః Please give me, హైకోర్టులో జస్టిస్ బిలాల్ నజ్కీ 24 గంటలలో కంపెన్సేషన్ పే చేయమన్నారు. లోక్ అదాలత్‌లో విచారించి మరల నిర్ణయం తీసుకొని శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో ఇచ్చిన విధంగా వీరికి కూడా కంపెన్షేషన్ ఇవ్వాలి. గవర్నమెంట్ వీరికి ప్లాట్స్ ఉంచాము అని చెప్పింది. ప్లాట్సు ఖాళీగా ఉన్నాయి. 30 సంవత్సరాల తరువాత కూడా అలాట్‌మెంట్ కాలేదు. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి స్పీకర్‌గారి ఛాంబర్‌లో డిస్కస్ చేసి సర్వే సెటిల్‌మెంట్ చేయాలి. సర్టిఫికెట్సు ఉన్న వారికి భూములు ఇవ్వాలి. భూమి ఇవ్వకపోతే 30 సంవత్సరాల క్రింద కంపెన్సేషన్ ఇవ్వాలి. వాళ్లందరూ ముసలి వాళ్లు అయ్యారు. కొంతమంది తిరిగి తిరిగి చనిపోయారు. దీని మీద స్పందించి ఏదైనా ఒక సొల్యూషన్ తీసుకురావాలని కోరుతున్నాను. లోక్ అదాలత్‌ను పెట్టి ఒక నెల, పదిహేను రోజుల లోపు ఈ ఇష్యూస్ అన్నీ సార్ట్ అవుట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః బౌండరీస్ ఫిక్సేషన్ పైన సమాధానంలో ఉందని అన్నారు. ఫీల్డ్ మీద కొన్ని ఇబ్బందులున్నాయని అంటున్నారు. దాని పరిష్కారం కోసం ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలి. నష్ట పరిహారం గురించి ఇరిగేషన్ మినిస్టర్‌గారు, మీరు కలిసి ఒక మీటింగ్ పెట్టిస్తే బాగుంటుంది.

MR.SPEAKER:- It is very specific.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః రాములుగారు చెప్పిన విషయంలో చాలా వాస్తవాలున్నాయి. సర్టిఫికెట్ బౌండరీస్ యాక్టుకు సంబంధించి ఫైనల్ చేయడానికి 90 రోజుల లోపల సెటిల్ చేస్తాము. అవసరమైతే మీటింగ్ పెట్టిస్తాము. లేదంటే ఫైనల్ సేత్వార్ చేయించే వరకు సర్వే సెటిల్‌మెంట్ చేయడం జరుగుతుంది. కంపెన్సేషన్‌కు సంబంధించి ఇరిగేషన్ మినిస్టర్‌గారికి కమ్యునికేట్ చేస్తాము. వారిని కూడా మీటింగుకు పిలిచి డిస్కస్ చేస్తాము. ఫైనల్‌కు తెచ్చే విషయం వారు చూస్తారు. 90 రోజుల లోపల హౌస్‌లో చేస్తాము.

MR.SPEAKER:- Meeting would be better.

SRI KOMIREDDY RAMULUః Can you hold a meeting?

MR.SPEAKER:- We will have a meeting.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మీటింగ్ మీ ఛాంబర్సులోనే అడుగుతున్నారు.

MR.SPEAKER:- You see రాములుగారు మీరు అడిగిన ప్రశ్నకు ఇద్దరు మంత్రులు స్పందిస్తున్నారు. సంతోషపడండి.

శ్రీ జె. రత్నాకర్ రావుః పునరావాస గ్రామాలకు అక్కడ ఏ గ్రామాలుంటే ఇక్కడ పేర్లు పెట్టి సర్టిఫికెట్సు ఇచ్చారు. ఇప్పటికీ హద్దులు నిర్ణయం చేయలేదు. పాస్ బుక్స్ ఇవ్వకపోతే బయట బ్యాంకుల్లో వారికి లోన్ దొరకని పరిస్థితి ఉంది. చాలాసార్లు ప్రయత్నం చేశాను. మంత్రిగారు ఒకసారి కూర్చుంటే సెటిల్ అవుతుంది. అక్కడ వారికి లాభం చేసిన వాళ్లమవుతాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మీరు చెప్పిన విధంగా ఒక మీటింగు ఏర్పాటు చేసి, ఫైనల్ డెసిషన్ తీసుకొని 90 రోజులలో కంప్లీట్ చేసే ప్రక్రియ పూర్తి చేస్తాము.

KOMIREDDI RAMULU :- My humble request and appeal is గత 30 సంవత్సరాల నుండి పెండింగులో ఉంది. తొంబై రోజులంటే అసెంబ్లీ సెషన్ అయిపోతుంది. మంత్రులు, ఆఫీసర్లు ఎవరూ ఉండరు. Sir, any day which is convenient for the Hon'ble Minister. తరువాత ఎనీ డే in the Hon'ble Speaker's Chamber, రెవిన్యూ మినిస్టర్‌తో,ఇరిగేషన్ మినిస్టర్‌తో , అధికారులతో మీ ఛాంబర్‌లో మీటింగ్ కాల్‌ఫర్ చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మీటింగు గురించి కాదు. మీటింగ్ సెషన్ లోపల పెడతాము. పూర్తి చేసేది 90 రోజుల లోపల చేస్తాము. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, నేను కలిసి చేస్తాము.

శ్రీ కొమిరెడ్డి రాములుః స్పీకర్ గారి ఛాంబర్‌లో మీటింగ్ పెట్టండి.

MR.SPEAKER:- There is no confusion on that త్వరలో రెవిన్యూ మినిస్టర్, ఇరిగేషన్ మినిస్టర్ కలిసి మీటింగుకు వస్తారు. ఎస్ఆర్ఎస్‌పి ఇష్యూస్‌లో దానిని సార్ట్ అవుట్ చేస్తామని చెప్పారు.

**ఉ. 9.00**

శ్రీ నోముల నర్సింహయ్యః సార్ పునరావాసానికి సంబంధించి సోదరులు రాములు గారు చెప్పింది సబబుగా వుందని, దానిపై చర్యలు తీసుకోవటానికి సంబంధించి మంత్రి గారు తమరి ఛేంబర్స్‌లో మీటింగ్ పెట్టడానికి అంగీకరించారు. పునరావాసానికి సంబంధించి ఈ రోజున పులిచింతల కాని ఎప్పుడో మునిగిపోయిన శ్రీశైలం కాని మొదలైన వాటి సమస్యలున్నాయి. దయచేసి ఈ సెషన్‌లోనే వాటిపైతీసుకున్న చర్యల గురించి చెపితే ఆ పేరు హౌస్‌కు వస్తుంది. కండక్ట్ చేసిన తమరికి వస్తుంది.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, ఈ ఇష్యూ రెవిన్యూ రిలేటెడ్ మేటర్ కాబట్టి మంత్రి గారు సంబంధిత అధికారులతో మీటింగ్ పెడతామన్నారు. It is a revenue related issue.

శ్రీ నోముల నర్సింహయ్యః ఒకే సార్..... ఎస్ఆర్ఎస్పి మెట్‌పల్లికి సంబంధించినది మాత్రమే కాకుండా టోటల్ ఎస్ఆర్ఎస్పి క్రింద అధికారులతో ఒక మీటింగ్ పెట్టమనండి

మిస్టర్‌స్పీకర్ః తే లేక రాములు గారికి అవకాశమొచ్చింది. వారికి వచ్చిన అవకాశాన్ని మిగతా వాటితో ముడిపెట్టి జనరలైజ్ చేయకండి

శ్రీ నోముల నర్సింహయ్యః రాములు గారు పార్ట్ ఆఫ్ ది స్టేట్ కదా సార్ paret of Andhra Pradesh కదా వారి మెట్‌పల్లికి సంబంధించినదే కాకుండా టోటల్ ఎస్ఆర్ఎస్పి కి సంబంధించి ఒక మీటింగ్ పెట్టమనండి. అట్లాగే మిగతా అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన విషయం కూడా ప్రభుత్వాన్ని ఆలోచించమనండి.

MR.SPEAKER:- Specific issue we will take up.

## దేవాదాయ కమీషనరు నిధులను దుర్వినియోగపరచుట

**ప్రశ్న నెం. 63(8789)**

శ్రీ పి.శంకరరావు(షాద్‌నగర్), శ్రీ పులి వీరన్న(మహబూబ్ నగర్) –గౌరవ నీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. 2003వ సంవత్సరం కోసం 20 లక్షల విలువగల 2.5 లక్షల కేలండర్లను, డైరీలను ముద్రించడంలో అప్పటి దేవాదాయ శాఖ కమీషనర్ లక్షలాది రూపాయలను దుర్వినియోగపరచిన విషయం వాస్తవమేనా?

ఆ. కమీషనరు , ఆరాధన ఎడిటరు 500 కేలండర్లు, డైరీలు మాత్రమే ముద్రించి మిగిలిన మొత్తాన్ని స్వాహా చేసిన మాట వాస్తవమేనా?

ఇ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్నచర్య ఏమిటి?

**(దేవాదాయ శాఖ మంత్రి) శ్రీ జె.రత్నాకర్‌రావుః**

అ. లేదండి.

ఆ. లేదండి

ఇ. కాంట్రాక్టు నిబంధనను ఉల్లంఘించినందుకు శ్రీపురాణపంద శ్రీనివాస్‌పై చర్యను ప్రారంభించడమయింది.

శ్రీ పి.శంకర రావుః అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెబుతూ ఎ ప్రశ్నకు నో అన్నారు. బి ప్రశ్నకు నో అన్నారు. సి ప్రశ్నకు సంబంధించి action has been initiated against Sri Srinivas, who has been demanded the contract. అని చెప్పారు. What is the nature of the violation and who is responsible for that అనేది వారు చెబుతున్నారు వయోలేషన్ చేశారని. ఏమి వయోలేషన్ చేశారు, then what action has been taken against him? తరువాత ఇంకొక సప్లిమెంటరీ అదనంగా అడుగుతున్నాను. ఇవ్వాళ ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని టెంపుల్స్‌కి పూజల కోసమో, మెయింటెనెన్స్ కోసమో ఫండ్స్

ఇస్తున్నారు? వాటిలో రీజియన్‌వైజ్‌గా ఎన్ని వున్నాయి, తెలుగాణాలో ఎన్ని టెంపుల్స్‌కిచ్చారు? ఒక అలిగేషన్ ఏమంటే ఆంధ్ర రీజియన్‌లో ఎక్కువిచ్చారని….. ఇంకొకటి తిరుపతిలో యాత్రికుల క్యూలైన్లలోనే లడ్డులు అమ్ముతున్నారు. So far no action has been taken.

MR.SPEAKER:- What action has been taken so far? I am not disputing the matter. What action has been taken by the Government?

శ్రీ జె.రత్నాకర్ రావు: అధ్యక్షా, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దేవాలయ మరియు పూజా విధానాలకు సంబంధించి ఆరాధన మాసపత్రికను 1954లో ప్రారంభించడం జరిగింది. పురాణపండ శ్రీనివాస్ మరియు సుబ్రహ్మణ్య శర్మ ఆపత్రికకు సంపాదకులు, ఉప సంపాదకులుగా నియమించబడ్డారు. వారి యొక్క కనిష్ట కొటేషన్ మేరకు 20 వేల డైరీలు, 20 వేల కేలండర్లు ముద్రించారు. సీజీఎఫ్ నుంచి రు. 20 లక్షల 50 వేలు చెల్లించడమైంది. దాని తరువాత వీరు రు. 2 లక్షల 32 వేల 500 విలువగల 7750 కేలండర్లను,రు. 3 లక్షల08 వేల420 విలువగల 4400 డైరీలను ముద్రించి ఇవ్వడమైంది. మొత్తం విలువ రు. 5 లక్షల40 వేల 920/-లు. ఇంకనూ రు. 14 లక్షల34 వేల080 విలువగల సరుకును ఇవ్వలేదు. పై బకాయిల రూపంలో రు. 4 లక్షల07 వేల650/-లకు వారు చెక్కు జారీ చేశారు. అయితే ఈ చెక్కు బౌన్స్ అయింది. అందువల్ల వారు దేవాదాయ శాఖకు చెల్లించాల్సిన మొత్తం విలువపై ఐపిసి420,460 మరియు 408 సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు నెంబర్ 160/2003 కేసును నారాయణగూడ పోలీసు స్టేషన్‌లో దాఖలు చేయడమైనది. వీరి నుండి బాకీ సొమ్మును వడ్డీతో సహా రాబట్టుకొనుటకు చీఫ్ జడ్జ్, సిటీ సివిల్‌కోర్టు,హైదరాబాదులో ఓఎస్‌సి984/2006 అనే దావా కూడా వేయడం జరిగింది. కమీషనర్‌కు సిజిఎఫ్ నుండి రు. 50 లక్షలకు మించి నిధులు మళ్లించే అధికారం లేనందున రు. 20 లక్షల50 వేలు ఆరాధనా ఎఫ్‌డిఆర్‌లను మార్చి తిరిగి సిజిఎఫ్‌కు జమ చేయడమైంది. అప్పటి అదనపు కమీషనర్ శ్రీమతి ఎస్.అరుణకుమారి గారిపై రికార్డులు ట్యాంపర్ చేశారన్న అభియోగంపై ఐపిసి201,466 మరియు 474 సెక్షన్ల క్రింద నారాయణగూడా పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నెం.411/2003ను దాఖలు చేయడమైనది. శ్రీమతి ఎస్.అరుణ కుమారి గారిపై తదుపరి 15 ఛార్జీలు నమోదు చేసి ప్రభుత్వం వారికి తెలుపగా ఆమెపై 15 ఛార్జీలు మోపుతూ ఆమెను విధుల నుంచి తాత్కాలికంగా తొలగించడమైంది. సదరు ఉత్తర్వులపై ఆమె ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నందు అప్పీల్ దాఖలు చేయగా ఆమె సస్పెన్షన్ ఎత్తివేయడం జరిగింది. ఆమె తిరిగి విధులకు హాజరై తేది 31.5.2006 నాడు పదవీ విరమణ చేయడమైనది. ఆమెపై మోపిన ఛార్జీలపై శ్రీ రామచంద్రారెడ్డి,ఐఎఎస్ ను విచారణాధికారిగా నియమించడమైనది. విచారణ జరిపి తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం దానిపై తుది నిర్ణయం తీసుకోవలసి వున్నది. వారు తిరుపతి లడ్డూల గురించి, తెలంగాణా ప్రాంతంలోని సిజిఎఫ్ నిధుల గురించి అడిగారు వాటికి సంబంధించి వేరే ప్రశ్న వేసినట్లయితే వాటికి సరియైన సమాధానం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పులి వీరన్న: అధ్యక్షా, చెక్స్ బౌన్స్ అయిన తరువాత సరియైన చర్యలు తీసుకోకపోవడం మూలాన అటువంటి పరిస్థితి వచ్చింది. పెద్దయెత్తున రికవరీ జరగాల్సివున్న ఆమెను రీయిన్‌స్టేట్‌చేశారు. అదనపు కమీషనర్‌కు అస్యూర్డ్ శాలరీస్ వున్నాయి కాబట్టి రు. 20 లక్షల మిసప్రాప్రియేషన్ జరిగిన దానిపై ఆమె నుండి రికవరీ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం క్యూలైన్లలో లాట్లలో లడ్డూల అమ్మకం జరుగుతున్న విషయాన్ని, దానిని అరికట్టాలన్న విషయాన్ని ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంపై ప్రభుత్వం కూడా దేవస్థానం ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి దానిని అరికట్టేందుకు చర్యలు

తీసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలోనే అతిముఖ్యమైన మా మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యం కొండలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయమున్నది. తిరుమలలో ఏడుకొండల స్వామి అయితే మన్యం కొండలో మూడు కొండల స్వామి. ఆ టెంపుల్‌ను డెవలప్ చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ప్రభుత్వం తరఫున రెకమెండ్ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్ రావు: అధ్యక్షా, చెక్ బౌన్స్ అయిన తరువాత ఆరు నెలల లోపల కోర్టులో కేసు వేయాల్సిన అవసరమున్నా ఏ కారణం చేతనో వేయలేదు. తరువాత ఐపిసి 420,460 మరియు 408 సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసు పెట్టారు. ఇది పెండింగులో వున్నది. కోర్టు నుంచి ఆ వివరాలు ఇంకా అందవలసి వున్నది. అట్లాగే ప్రభుత్వం నుంచి తుది నివేదిక వస్తే దానిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇక సభ్యులు ప్రస్తావించిన తిరుపతి లడ్డూల గురించి తమరు ఆదేశిస్తే దేవస్థానం వారికి తెలియజేయడమవుతుంది.
ఉ.9.10

## వరంగల్ జిల్లాలో మేడారం జాతరకు సదుపాయాలు

**ప్రశ్న నెం.64 (9416)**

సర్వశ్రీ ఇ. దయాకర్‌రావు, వి . నరేందర్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎ. శ్రీదేవి, సిహెచ్. రాజేశ్వరరావు, జి. సాయన్న – గౌరవనీయులైన దేవాదాయ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరంగల్ జిల్లా, మేడారం జాతర వద్ద సౌకర్యాలను కల్పించడం కోసం అన్ని ప్రభుత్వ శాఖలు సమర్పించిన ప్రతిపాదనల మొత్తం ఎంత?

ఆ) ఇప్పటి వరకు, ప్రభుత్వం మంజూరు చేసిన శాఖావారి మొత్తం ఎంత?

ఇ) హైదరాబాదులో జరిగిన సదరు జాతర సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, ప్రతి పనిని కేటాయించేందుకు టెండర్లను ఆహ్వానించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఈ ) అయితే, సదరు నిర్ణయానికి వ్యతిరేకంగా, నాసిరకం పనులు చేస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఉ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**దేవాదాయ శాఖామంత్రి (శ్రీ జె. రత్నాకర్ రావు):**

అ) ఈ సమ్మక్క–సారక్క జాతర చిట్టవీడ ప్రాంతమైన మేడారం గ్రామంలో జరుగును. మేడారం గ్రామం తాడా వాయి మండలానికి 14 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 104 కిలోమీటర్ల దూరంలో కలదు.

ఆ) ఈ సమ్మక్క–సారక్క జాతర చట్టం 30/87 లో సెక్షన్ 6(ఎ) క్రింద ప్రచురితం కాబడింది. దేవాలయ, ధర్మాదాయ శాఖ కమిషనర్, హైదరాబాదు వారి పరిపాలన క్రింద వచ్చును.

ఇ) ఆర్. జ్ఞానేందర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి – ప్రస్తుతం ఈ దేవాలయ రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతరకు వివిధ కొండ జాతులకు చెందిన 80 లక్షల మంది భక్తులు హాజరవుతారు. అందువల్ల ప్రభుత్వం వారు ఈ జాతరను రాష్ట్ర జాతరగా జీ.ఓ. నెం . 127, తేదీ 01.02.1996

ద్వారా ప్రకటించడం జరిగింది. ఈ జాతర 20.2.08 నుంచి 23.2.08 వరకు నిర్వహించబడు తుంది.

ఈ జాతర ఏర్పాట్లు సమీక్షించే నిమిత్తం ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన 28.8.07 నాడు సాయంత్రం 4.30 గంటలకు సంబంధిత మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ రూ. 36.30 కోట్లకు జాతరకు వచ్చే భక్తులకు సదుపాయాల కల్పన నిమిత్తం ప్రతిపాద నలు తయారుచేసి సమర్పించారు. కలెక్టర్ ప్రతిపాదించిన పనులను ప్రభుత్వం వారు పరిశీలించిన తర్వాత , జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన నిమిత్తం రూ. 26.30 కోట్లను ఈ దిగువన తెలిపిన వివిధ శాఖలకు మంజూరు చేసి ఉన్నారు.

| వరుస సంఖ్య | శాఖ పేరు | మంజూరైన మొత్తం (లక్షలలో) |
|---|---|---|
| 1. | రోడ్లు, భవనాలు | 599.08 |
| 2. | గిరిజన సంక్షేమ శాఖ | 338.00 |
| 3. | సాగునీరు శాఖ | 669.50 |
| 4. | దేవాదాయ శాఖ | 42.47 |
| 5. | ఎపియస్ఆర్టిసి | 15.10 |
| 6. | పంచాయతీరాజ్ | 412.00 |
| 7. | జాతీయ రహదారులులు | 75.28 |
| 8. | వైద్య, ఆరోగ్య శాఖ | 35.54 |
| 9. | గ్రామీణ నీటి సరఫరా | 362.00 |
| 10. | యన్పిడిసియల్(విద్యుత్ సరఫరా) | 20.00 |
| 11. | ఐ అండ్ పి ఆర్ శాఖ | 4.50 |
| 12. | పోలీసు శాఖ | 37.50 |
| 13. | రెవెన్యూ శాఖ | 20.00 |
| | మొత్తం | 2630.97 |

పైన తెలిపిన వివిధ శాఖలు నిర్ధేశించబడిన వారి వారి నిబంధనల ప్రకారం పనులు నిర్వహిస్తాయి. పనులకు సంబంధించి పై శాఖలు నాణ్యత, నియంత్రణ విభాగాలు తరచుగా వచ్చి తనిఖీలు చేస్తాయి. జిల్లా కలెక్టర్ మరియు శాఖల ఉన్నతాధికారులు ఆయా పనులను తరచుగా వచ్చి పర్యవేక్షిస్తారు. పనులన్నీ కూడా నిర్ధే శించిన నిబంధనల ప్రకారం జరుగుతాయి.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట)ః సార్, మంత్రిగారు నిధులు మంజూరు చేసిన విషయం చెప్పడం జరిగింది. చాలా సంతోషం, ఎందుకంటే సమ్మక్క-సారక్క జాతర చాలా ఇంపార్టెంట్ జాతర అని మీకందరకూ తెలుసు . అది పేద వర్గాలకు, గిరిజన వర్గాలకు సంబంధించిన జాతర . సుమారు ఒక కోటి మంది భక్తులు

అక్కడకు రావడం జరుగుతుంది. రూ. 36 కోట్లకు ప్రతిపాదనలు చేస్తే, రూ 26 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ రూ. 26 కోట్లలో ఏఏ డిపార్టుమెంటుకు ఎంత కేటాయించారో మంత్రిగారు చదివి విని పించారు. అయితే అక్కడ పనులు నాణ్యతా లోపంగా జరిగాయని చెబితే, లేదు చాలా పకడ్బందీగా జరిగా యని మంత్రిగారు తన స్టేటుమెంటులో చెప్పడం జరిగింది. నేను ఒక్కటే మంత్రిగారిని అడుగుతున్నాను, మీరొకసారి ఇన్‌స్పెక్షన్ చేసి వుంటే పరిస్థితి అర్థమై ఉండేది. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు సంబంధించి ప్రతి డిపార్టుమెంటు చేపట్టే పనులు ఆరు మాసాలు లేదా సంవత్సరం ముందే పూర్తి చేయడం జరుగతుండేది. ఇయితే ఇప్పుడు కేవలం ఒక్క నెల ముందు మాత్రమే టెండర్స్ పిలవడం, టెండర్స్ పిలిపిస్తే ఎవ్వరూ రాలేదని చెప్పి పనులను నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం జరిగింది. మొత్తం పనులని చెప్పడం లేదు, కొన్నింటికి టెండర్స్ పిలచారు, మరి కొన్నింటినీ నామినేషన్ మీద ఇచ్చారు. టెండర్స్ పిలిచిన చోట కాంప్రొమైజ్ చేసి ఐదు శాతం ఎక్సెస్ మీద పనులు కేటాయించడం జరిగింది. ఈ పనుల నాణ్యత చాలా అధ్వాన్నంగా వుంది స్పీకర్‌గారూ . ఆర్‌డబ్ల్యుయస్ పనులు గానీ, స్నాన ఘట్టాలు గానీ నాణ్యత లేకుండా చేశారు. ఐదు వందల మీటర్ల పొడవు ఉండవలసిన స్నాన ఘట్టాలను నాలుగు వందల మీటర్లకు తగ్గించారు. నాణ్యత లేకపో వడం వల్ల స్నాన ఘట్టాలు లీకై మొత్తం కూలిపోయాయి. జల్లు పడే విధంగా ఏర్పాటు చేసిన ఘట్టాలు ఇప్ప టికే లేకుండా పోయాయి. ఇంకా జాతర మొదలే కాలేదు, ఇప్పుడిప్పుడే మొదలవుతోంది, ఇప్పటికే చేసిన పను లన్నీ నాణ్యత లేకపోవడం వల్ల పాడైపోయాయి.

ఇక రోడ్ల విషయానికి వస్తే, బసరా–నార్ల కు పోయే రోడ్డు , తాడ్వాయి–మేడారం రోడ్డు మొత్తం కంకర, మొరం కుప్పలతో నిండిపోయి వున్నాయి. మొత్తం దుమ్ము లేస్తున్నాయి, భక్తులు చాలా ఇబ్బందులు పడుతు న్నారు. పనులైతే పూర్తయ్యాయి గానీ పరిస్థితి ఈవిధంగా ఉండడం వల్ల అసలు పనులు పూర్తి కాకపోయింటే బాగుండేదనే ఫీలింగు భక్తుల్లో రావడం జరిగింది. బాత్ రూములు మొత్తం కూలిపోయాయి. కాంట్రాక్టర్లకు కట్టబెట్టడానికి, అక్కడి రాజకీయ నాయకులకు కట్టబెట్టేందుకు రూ. 26 కోట్లను మంజూరు చేశారనే విషయం స్పష్టమవుతోందని మీ పార్టీవాళ్లే అనడం జరుగుతోంది. నామినేషన్ పేరు మీద జాతర – మరుగు దొడ్ల లో అవినీతి కంపు అని వార్తా పత్రికలో వచ్చింది. కేటాయింపులో కోతలు, ఎంచుకున్న వారికే దోసిళ్లలో రూ. 6కోట్లు, లోపిస్తున్న పర్యవేక్షణ, కరువవుతున్న నాణ్యత, మేడారం నిధులను కాంగీయులు భోంచేస్తున్నారు, రూ. 26కోట్లు నీళ్ల పాలు – టెండర్లకు తిలోదకాలు , మురుగుతున్న నిధులు, మరుగుదొడ్ల ఘాటు వాసన , నీటి సౌకర్యం కోసం ... పనులు చేయకుండా నిధులు కాజేసిన కాంగ్రెస్సోళ్లు, త్రాగు నీరు మళ్లించేందుకు ...... తూతూ మంత్రంగా రోడ్ల పనులు, జుట్టుతీయకముందే మేడారం పోతే గుండు కొడుతున్నారు, మేడారం పనుల్లో కోట్ల అవినీతి ... ఈ విధంగా వార్తా పత్రికలలో వార్తలు వచ్చాయి. అధ్యక్షా, మంత్రిగారి మీద నాకు కొంత నమ్మకం వుంది. అక్కడ మొత్తం అవినీతిమయమైపోయింది. పోయినసారి రూ. 10కోట్లు మంజూరు చేశారు. ఈనాడు, జ్యోతి పేపర్లలో వస్తే ఏదో కావాలని రాశారని అంటారు, తెల్లారి అన్ని పేపర్లలో, వార్త దిన పత్రికతో సహా వార్తలు వచ్చాయి, అమ్మగారికి వచ్చింది కోటి రూపాయలు – రాజకీయ నాయకులకు వచ్చింది రూ. 3కోట్ల ముడుపులు అని పేపర్లలో పెద్ద హెడ్డింగ్స్‌తో వచ్చింది. గిరిజన జాతులకు చెందిన జాతర విషయంలో కూడా అవినీతికి పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆరు నెలల క్రింద పిలిచి – పోయిన సారి అవినీతి జరిగింది, ఈసారి అవినీతి జరగకుండా పనులు చేయించడని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆవిధంగా చెప్పిన తర్వాత కూడా పనులను నామినేషన్ మీద ఇచ్చారు.

అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అక్కడ ఒక బ్రిడ్జి కట్టారు, ప్రస్తుతం సియం గారి దగ్గర సెక్రటరీగా పని చేస్తున్న ప్రభాకర్‌రెడ్డిగారే దాన్ని పర్యవేక్షణ చేసి ఆ బ్రిడ్జిని కట్టిస్తే, అది ఒక శాశ్వత కట్టడంగా నిల బడిపోయింది, అదే విధంగా స్నాన ఘట్టాలు కూడా చెక్కుచెదరలేదు. అయితే పోయిన రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కట్టిన స్నాన ఘట్టాలు మాత్రం చెడిపోయాయి. మీరు రాత్రి, మార్నింగ్ టి.వి.లలో చూసే వుంటారు, భక్తులకు అక్కడ అసౌకర్యాలు ఎక్కువగా వున్నాయి. ఇద్దరు డయోరియా వల్ల చనిపోయారని మీడియాలో రావడం జరిగింది. నాకు ఇంతకు ముందే ఫోను వచ్చింది మరొక ఇద్దరు చనిపో యారని, ట్రాఫిక్ మొత్తం జామ్ అయిందని. అధ్యక్షా, మంత్రి రత్నాకర్‌రావుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఫ్లోర్ లీడర్స్ అందరినీ అక్కడకు తీసుకెళ్లి పోయిన సారి జరిగిన జాతర పనులు, ఇప్పుడు జరిగిన జాతర పనులను పరిశీలిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ 9.20

శ్రీ వి. నరేంద్ర రెడ్డి (మహబూబాబాద్): అధ్యక్షా, మేడారం జాతరకు సంబంధించి నిన్నటి నుండి అక్కడకు యాత్రీకులు, భక్తులు వస్తున్నారు. రద్దీ ఎక్కువ అయిపోయింది. అక్కడి జాతరకు పది లక్షల మంది రాత్రికి అక్కడ చేరారని సమాచారం వుంది. మేజర్‌గా ఈ రోజు సారలమ్మ వస్తుంది, రేపు సమ్మక్క వస్తుంది. ఈ రోజు రాత్రి వరకూ దాదాపు ముప్పయి, నలభై లక్షల మంది, రేపు ఇంకొక ఇరవై, ముప్పయి లక్షల మంది మొత్తం దాదాపు ఎనభై, తొంభై లక్షల మంది భక్తులు రేపు సాయంత్రం వరకూ అక్కడకు వచ్చే అవకాశం వుంది. ఇవాళ పది లక్షల మంది వచ్చిన దానికే నిన్నటి నుండి అక్కడి భక్తులు ఇబ్బంది పడుతున్నారు. భయంకరమైన ఇబ్బంది నిన్నటి నుండి వుంది సార్. ముప్పయి ఆరు కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు రాగా, ఇరవై ఆరు కోట్ల రూపాయలు ఇచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. కరెక్టే, ఇరవై ఆరు కోట్ల రూపాయలలో అక్కడ పనులు ఏమి జరిగాయనేది ఒకసారి ఆలోచించండి. దాదాపు తొమ్మిది మాసాల క్రితం ముఖ్యమంత్రి గారు ఒకసారి శాసనసభ్యులతో మీటింగ్ పెట్టి, పనులు ఏమున్నా కూడా ఇమ్మీడియట్‌గా టేకప్ చేయమన్నారు. ఇక్కడ ఒక విషయం సార్. రెండు సంవత్సరములకొకసారి జరిగే ఈ జాతరకు చివరి నిమిషంలో వర్క్స్ టేకప్ చేయడమనేది ఇక్కడ మేజర్‌గా వున్న లోటుపాటు. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా అక్కడ పర్మినెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఆ రోజులలో, 1996వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు దీనిని స్టేట్ ఫెస్టివల్‌గా అనౌన్స్ చేయడం జరిగింది. ఈ రోజు పరిస్థితి సార్, అక్కడ టేకప్ చేసిన వర్క్‌లు అన్నీ కూడా లోపభూయిష్టంగా వున్నాయి.

మిస్టర్ స్పీకర్ : చెబుతాను నేను.

శ్రీ వి. నరేంద్ర రెడ్డి : నేను అక్కడకు పది రోజుల క్రితం పోయివచ్చాను సార్. అక్కడ జరుగుతున్న అవినీతి కానివ్వండి, పనులు లేకపోవడం కానివ్వండి, రెండవది నిన్నటి వరకూ పనులు కంప్లీట్ కావని కూడా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా మొన్న అక్కడకు వెళ్లేది వుంది, అక్కడ పనులు ఓపెన్ చేసేది వుంది. ఏ ఒక్క పని కూడా కంప్లీట్ కాలేదు కాబట్టి ముఖ్యమంత్రి గారు కూడా వెళ్లలేదు సార్ అక్కడకు. అక్కడి పరిస్థితి మాత్రం చాలా భయంకరంగా వుంది. అక్కడ ఇన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. రెండవదేమిటంటే అక్కడ చుట్టూ వున్న ఏడెమినిది వందల ఎకరాల రైతులు ప్రతిసారీ జాతర వచ్చినప్పుడు ఇబ్బంది పడుతున్నారు. వాళ్లు కనీసం రెండవ పంట వేసుకోలేకపోతున్నారు. అక్కడి రైతాంగం రెండవ పంట నష్టపోతుంది. ఐదారువందల ఎకరాలకు ఎకరానికి ఒక్క ఐదు వేల రూపాయలు ఇస్తే ఏమి

పోతుంది. వాళ్లు పోరాటాలు చేశారు సార్ అక్కడ. ఎన్ని చేసినా కూడా ఈ కాంట్రాక్టర్లకు, వాళ్లకు దోచి పెట్టడానికి డబ్బులు పనికి వస్తున్నాయి తప్ప రైతులకు మాత్రం ఏమీ లేదు.

శ్రీమతి కె. సురేఖ (శ్యాంపేట): అధ్యక్షా, మేడారం జాతర విషయంలో ప్రతిపక్ష సభ్యులు ఏదైతే క్వొశ్చన్ రెయిజ్ చేయడం జరిగిందో వాళ్లు మాట్లాడినవన్నీ కూడా సత్యదూరాలు. వాళ్ల ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడి గిరిజనుల యొక్క పండుగను దృష్టిలో పెట్టుకొని పెద్ద మొత్తంలో డబ్బు కేటాయించి ఈ రోజున కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వాళ్ల పీరియడ్‌లో కూడా ఇదే పద్ధతిలో కొంత అమౌంట్ శాంక్షన్ చేసినప్పుడు టెండర్లు పిలిస్తే, అదంతా రిమోట్ కంట్రోల్ ఏరియా అయినందున టెండర్లకు ఎవరూ రాకపోతే నామినేషన్ పద్ధతిలో అక్కడ బ్రిడ్జ్ కట్టివ్వడం జరిగింది. సేమ్ అదే పద్ధతిలో ఈ రోజున టెండర్లు పిలిస్తే ఎవరూ రాకపోతే నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం జరిగింది. అవినీతి గురించి మాట్లాడే హక్కు వారికి లేదు. మరి నీళ్ల ప్రభుత్వం వున్నప్పుడు ఇదే జాతర సమయంలో అక్కడి జిల్లా యస్‌పి, నాకు పేరు చెప్పడం ఇష్టం లేదు. ఇక్కడ గతంలో విప్‌గా వున్న ఆయనను ట్రాఫిక్ నుండి క్లియర్ చేయడానికి గాను ఆరుగంటలు ఆలస్యంగా సమ్మక్క ఆరోజు గద్దె మీదకు వచ్చింది.

( అంతరాయం )

వాళ్లకు సమ్మక్క, సారక్క జాతరల గురించి మాట్లాడే అధికారం లేదు.

MR. SPEAKER : That is enough. మినిష్టరు గారు చెబుతారు.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ జె. రత్నాకరరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు దయాకరరావు గారు మాట్లాడినప్పుడు ఈ టెండర్ల గురించి, అక్కడ వుండే వర్క్స్ గురించి కూడా....

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ ఈ. దయాకరరావు నుండి అంతరాయం )

నన్ను చెప్పనియ్యి, నువ్వేదో మాట్లాడేస్తివి, మమ్ములను చెప్పనివ్వకపోతే మర్యాద కాదు కదా. నేను చెబుతానండీ, అక్కడ ఏమి జరిగిందో చెబుతాను. నేను ఛాలెంజ్ చేస్తాను సార్ ఇప్పుడు.

( పండుగ గురించి మాట్లాడే అవకాశం ఇవ్వమని శ్రీ జి. దేముడు స్పీకరు గారిని రిక్వెస్ట్ చేశారు )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు సమస్య పండగ పైన లేదు, ఆరోపణలపైన వుంది. అందుకని అది వారిని చెప్పనివ్వండి.

శ్రీ జె. రత్నాకరరావు : అధ్యక్షా, ఈ జాతర గురించి ఏదైతే వుందో, ఏదో నెల రోజుల క్రింద, పదిహేను రోజుల క్రింద కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని చెప్పారు, అది వాస్తవం కాదు. 28.8.2007 నాడు సాయంత్రం ముఖ్యమంత్రి గారి పేషీలో అక్కడకు సంబంధించిన శాసనసభ్యులందరూ, వరంగల్‌కు సంబంధించిన శాసనసభ్యులందరూ, వివిధ డిపార్టుమెంట్స్ అధికారులందరితో సమావేశమై అక్కడ అభివృద్ధి గురించి వివరంగా తెలుసుకొని ముప్ఫయి ఆరు కోట్ల రూపాయలు అవసరమని వివిధ డిపార్టుమెంట్స్‌కు

సంబంధించిన వారు ఆ రోజున చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి శాంక్షన్ ఇవ్వడం జరిగింది. దయాకర్‌రావు గారూ, ప్రతిసారీ మా దేవాదాయ శాఖ పక్షాన ఈ కార్యక్రమాలు జరిగేవి. అయినా నేను ఆలోచించి జిల్లా కలెక్టరుకు అధికారం అప్పజెప్పి, ఆ కార్యక్రమం చేయించడానికి కూడా వారికి ఆదేశాలు ఇచ్చి డబ్బును కూడా వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ రోజున అక్కడ ఏ వర్క్ జరిగినా కలెక్టరు గారి ఆధ్వర్యంలో జరిగింది గానీ, మా డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో కాదు. మేము అక్కడ చేసినటువంటి కార్యక్రమాలు జరిగాయా, లేదా అనేది ప్రతి రోజూ జిల్లా కలెక్టరుతో మాట్లాడి పర్యవేక్షించడం తప్ప ఇంకొకటి ఏమీ కాదు. రెండుసార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రావడం లేదు. మేము టెండర్ల ద్వారానే ఇచ్చాము తప్ప ఇంకొకటి కాదు. టెండరు మూడవ సారి వచ్చినప్పుడే ఇచ్చాము. 5 శాతం ఎక్సెస్‌తో అనేది వాస్తవమైన మాట అయినా అక్కడ జరిగినటువంటి వర్క్స్ గురించి దయాకరరావు గారు ఛాలెంజ్ చేశారు. అపోజిషన్ లీడర్స్‌తో నిన్ననే అక్కడకు వెళ్లాను. రోడ్లు వెడల్పు చేయడం జరిగింది. అక్కడ సింగిల్ లేన్ రోడ్డు వుంటే డబుల్ లేన్ రోడ్డు చేశాము. ఆ తరువాత బండ్లు నడవడానికి కూడా పక్కన మట్టిపోసిన రోడ్లు ఏర్పాటు చేశాము. దాని తరువాత కల్వర్ట్ కూడా వెడల్పు చేశాము. దాదాపు 6 వేల మురుగుదొడ్లు ఏర్పాటు చేశాము. స్నానాల కొరకు దాదాపు నాలుగు లక్షల పైచిలుకు మంది రోజూ స్నానాలు చేయడానికి స్నానాల ఘట్టం బ్రహ్మాండముగా అక్కడ ఏర్పాటు చేశాము. పైనుండి స్నానం చేయడానికి కూడా ఎత్తు పైప్‌లైన్ పెట్టి క్రింద మహిళలకు, తలస్నానాలు చేయాలనేటటువంటి ఉద్దేశ్యంతో క్రింద మహిళలకు గానీ, పురుషులకు గానీ అటువంటి వసతులు ఏర్పాటు చేశాము. వివిధ శాఖలకు చెందిన అధికారులందరు, జిల్లా కలెక్టరు గారు, యస్‌పి గారు రాత్రికి అక్కడే పడుకోవడం జరిగింది. అక్కడ ఏ సమస్య వున్నా 80 లక్షల మంది వస్తారని అనుకున్నారు. అక్కడ ఏదైనా కొద్దోగొప్పో జరిగితే, ఏదైనా అసౌకర్యం కలిగితే కాదని అనడం లేదు. కాని మేము చేసినటువంటివి ఏదైతే వుందో బాగా చేశాము. ముఖ్యమంత్రి గారు గతసారి అక్కడకు వెళ్లినప్పుడు సమ్మక్క, సారక్క అని రెండు చెట్లు వున్నాయి తప్ప ఇంకొకటి ఏమీ లేకుండా వుంది. చుట్టూ అక్కడ గోడ కట్టాము. ఒక ద్వారం ద్వారా సమ్మక్క, సారక్కలను దర్శనం చేసుకొని రెండవ ద్వారం ద్వారా వెళ్లడానికి రు.10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఈసారి సావారం కట్టాము. దాని తరువాత చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా అవసరమని 920 మీటర్ల కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేశాము. తిరుపతి దేవస్థానం వారిని రిక్వెస్ట్ చేసి 50 లక్షలతో మూడు షెడ్లు ఏర్పాటు చేసి 5 వేల మంది రాత్రికి పడుకొనే అవకాశం గానీ, వారికి మిగతా వసతులు కూడా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలు చేశాము. కంకర కుప్పలు ఎక్కడా లేవు. దయాకర రావు గారు ఎప్పుడు పోయారో నాకు తెలియదు గానీ నేను నిన్న అక్కడకు పోయాను కంకర కుప్పలు ఎక్కడా లేవు. అక్కడ రాత్రింబవళ్లూ కష్టపడి పని చేస్తున్నారు.

( అంతరాయం )

దయాకరరావు గారూ, దయచేసి వినండి. మా పల్లెటూర్లో ఒక సామెత వుంది. రసీదు తప్పితే మసీదు, మసీదు తప్పితే రసీదు అని వుంది. ఆయన దేనికి తయారుగా వున్నా నేను సిద్ధం సార్. రెండవదేమిటంటే నిధుల దుర్వినియోగం గురించి మాట్లాడారు. అట్లాగే లక్ష్యంపేట తదుపరి శ్రీధర్‌బాబు గారి దగ్గర .......

( అంతరాయం )

కాళేశ్వరంలో మాకు రెండు కోట్ల రూపాయలు శాంక్షన్ అయినాయి. మేము ముగ్గురం సియం గారి దగ్గరకు పోయి మా తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని, ధర్నా చేస్తామని వార్నింగ్ ఇచ్చాక వారు ఇమ్మెడియట్‌గా, నేను ధరంపూర్ వెళ్లిపోయాను. అక్కడ వున్న మంత్రి దామోదర్ రెడ్డి గారు ....

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

దయచేసి చెప్పేది వినండి. మా మీద నేరారోపణ చేసి మీరు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. దామోదర్ రెడ్డి గారు రాత్రి 12 గంటలకు టెలిఫోన్ చేసి అక్కడ ఎక్కడెక్కడ ఏమి కావాలని అడిగితే, నేను టెలిఫోన్ మీద చెబితే శాంక్షన్ చేశారు. దామోదర్ రెడ్డి గారు వారి నియోజకవర్గానికి సంబంధించిన గౌడ్, పేరు సరిగా నాకు జ్ఞాపకం లేదు. ఆ గౌడ్ గారిని వెంబడి తీసుకువచ్చి ఈ వర్క్‌లు అన్నీ మేము చేస్తామని చెప్పారు. మాకు పని కావాలని చెప్పి నేను ఒప్పుకున్నాను. సింగిల్ టెండర్ లేదు. ఏమీ టెండరు లేకుండా నామినేషన్ మీద రెండు కోట్ల రూపాయల వర్క్ చేస్తే, ఈ రోజు చూస్తే తెలుస్తుంది అక్కడి పరిస్థితి. ఈ రోజు మేము చేశామనే మాట సరైంది కాదు. మీకు కూడా తెలుసు దయాకరరావు గారు. ఈ రోజు అపోజిషన్ వాళ్లకు చెబుతాను. మేడారం అందరమూ వెళదాము రండి సార్. 23 నాడు మా సియం గారు వెళదామని అంటున్నారు. మీరందరూ కూడా వచ్చి చూస్తే అక్కడ మేము చేసిన కార్యక్రమాలు ఏవిధంగా వున్నాయో దయచేసి మీరు చూడవలసిందిగా మిమ్ములనందరినీ కోరుతున్నాను.

ఉ.9.30

అక్కడ సి.సి కెమేరాలు కూడా ఏర్పాటు చేసాము. కంట్రోల్ రూమ్స్ కూడా ఏర్పాటు చేసాము. ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కూడా సౌకర్యాలు ఏర్పాటు చేసాము. మేము జిల్లా కలెక్టర్ ద్వారా పనులు చేయిస్తున్నాము తప్ప ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా పనులు చేయించడం లేదు. నామినేషన్ ద్వారా వర్క్స్ ఇవ్వలేదు, టెండర్ పద్ధతి ద్వారానే వర్క్స్ ఇచ్చాము. రెండు సార్లు టెండర్లు పిలవడం జరిగింది. టెండర్స్ పిలవకపోతే పనులు కావనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము తప్ప ఇంకొకటి కాదు. ఈ మధ్యన అక్కడ వర్షాలు పడ్డాయి. బస్సులు కూడా వెళ్లలేని పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఫారెస్ట్ వారు పర్మిషన్ ఇవ్వకపోతే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అక్కడ కంకర వేయించి రోడ్లు బాగు చేయించారు. బస్సు టికెట్స్ తీసుకోడానికి అక్కడ 26 కౌంటర్లు ఏర్పాటు చేసాము. ప్రతి డిపో నుండి అదనంగా యాభై బస్సులు పెట్టాము. ఈసారి ఆర్.టి.సి ఆదాయం కూడా బాగా పెరిగింది. మొన్న 15వ తేదీ నాడు అయిదు లక్షల రూపాయలు, 18నాడు పన్నెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. నిన్న ఎంత ఆదాయం వచ్చిందో నాకు తెలియదు. మొత్తానికి ఆదాయం మాత్రం బాగా వచ్చింది. రోజూ దగ్గర, దగ్గర ఎనభై లక్షల మంది యాత్రికులు వస్తున్నారు. అక్కడ లోపాలున్నాయని అపోజిషన్ పార్టీ వారు అంటున్నారు. దయాకర్ రావు గారిని నాతో రమ్మనండి. లోపాలు లేవని నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : అధ్యక్షా, ఈ సమ్మక్క , సారక్క జాతర గిరిజనులకు సంబంధించిన పండుగ. కేవలం గిరిజనులే కాకుండా అన్ని కులాల వారు కూడా ఈ జాతరలో పాల్గొంటారు. ఇది ఆసియా ఖండంలోనే పెద్ద జాతర. మన రాష్ట్రం వారే కాకుండా దేశం నలుమూలల నుండి ప్రజలు ఈ జాతరకు హాజరవుతారు. డయేరియా వల్ల కొంతమంది చనిపోయారు. అక్కడ సరైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మంచినీటి సమస్య ఎక్కువగా ఉంది. మంచినీళ్లకు సంబంధించి ట్యాంకర్లతో నీళ్లు పంపించే ఏర్పాటు ఏమైనా చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా మెడికల్ క్యాంప్స్ కూడా ఏర్పాటు చేయ్యాలని కోరుతున్నాను. టెండర్ల ద్వారా పనులు కావని నేను ప్రతిసారి చెబుతున్నాను. టెండర్ పద్ధతి కాకుండా నామినేషన్ పద్ధతి మీద వర్క్స్ చేయిస్తే బాగుంటుదని లేదంటే డిపార్ట్‌మెంట్స్‌కి అప్పజెప్పి పనులు చేయించాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, మంత్రి గారు దేనికంటే దానికి ఛాలెంజ్ అంటున్నారు. చాలా సంతోషం. ములుగు రోడ్డు దగ్గర కంకర కుప్పలుగా పడి ఉంది. అక్కడ కంకర కుప్పలను చూపిస్తాను. కంకర కుప్పలు లేకపోతే, నాకు ఏ శిక్ష వేసినా భరిస్తాను. స్నానగదులకు పగుళ్లు వచ్చాయి. అవి కూడా చూపిస్తాను, ఆ విధంగా అక్కడ లేకపోతే వారు ఏ శిక్ష వేసినా భరించడానికి సిద్ధంగా ఉన్నాను. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన వర్క్స్ నాణ్యత, పోయిన సంవత్సరంలో జరిగిన వర్క్స్ నాణ్యత, ఇప్పుడు జరిగిన పనులలో నాణ్యతకు తేడా చూపిస్తాను. ఏ విధమైన తేడా లేకపోతే, మీరు నాకు ఏ శిక్ష వేసినా భరిస్తాను. దయచేసి, అందరి ఫ్లోర్ లీడర్స్‌ని, ప్రెస్‌ని, మీడియాని అందరినీ రమ్మనండి. నేను అందరికీ చూపిస్తాను. అవినీతిని ప్రూవ్ చేస్తాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, సమ్మక్క, సారక్క జాతర గిరిజనులకు సంబంధించినది. మన రాష్ట్ర గిరిజనులే కాకుండా ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహరాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది గిరిజనులు ఈ జాతరకు వస్తారు. ఖమ్మం, వరంగల్ ఇలా ప్రతి ప్రాంతం నుండి గిరిజనులు ఆ జాతరకు వస్తారు. నిన్న అక్కడ 2 వ్యక్తులు చనిపోయారు. వారు డయేరియాతో చనిపోయారని తెలిసింది. అక్కడ ప్రజలకు సౌకర్యాలు లేవు. ఏదైనా తప్పు జరిగితే అధికారులను సస్పెండ్ చెయ్యడం కాకుండా, ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 24వ తేదీ దాకా మంత్రి గారు అక్కడే ఉండి, అధికారులను మానిటర్ చేసి, అక్కడ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. నరేందర్‌రెడ్డి : అధ్యక్షా, వర్క్స్ జరుగుతున్నాయని మంత్రి గారు చెబుతున్నారు. ఎన్ని వర్క్స్ జరిగాయో మంత్రి గారికి తెలుసు. వర్క్స్ విషయంలో దేవాదాయశాఖకు సంబంధం లేదు, జిల్లా కలెక్టర్ గారికి అప్పజెప్పామని మంత్రి గారు చెబుతున్నారు. కలెక్టర్ గారు అక్కడ పొలిటికల్ ప్రెషర్‌తో పని చేస్తున్నారు. జాతరకు ముందు అక్కడ వర్షం వచ్చింది. అక్కడ సింగిల్ రోడ్డు కాదు, డబుల్ లేన్ రోడ్డు ఉంది. దానిని ఫోర్ లేన్ రోడ్డుగా చెయ్యాలని దానికి 12 కోట్ల రూపాయలు ఇచ్చారు. ఆ డబ్బు వేస్ట్‌గా ఉండిపోయింది. జాతర అయిన తరువాత అక్కడి పారిశుధ్యం గురించి పట్టించుకోవడం లేదు. ఆ పక్కన ఉన్న విలేజ్ వారు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథని) : అధ్యక్షా, ఈ సమ్మక్క, సారక్క జాతర తెలంగాణాలో అతి పవిత్రమైన జాతర. దానిని కూడా రాజకీయం చేస్తామంటే ఎట్లా? దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారు మూడు నెలల క్రితం ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసారు. ప్రతి భక్తునికి అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో 36 కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యడం జరిగింది. మూడు, నాలుగు రోజుల నుండి మంత్రి గారు అక్కడే ఉండి, పర్యవేక్షణ చేస్తూ భక్తులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని చూస్తున్నారు. దీనిని కూడా వారు రాజకీయం చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు ! అక్కడ ప్రస్తుతం ఉన్న సౌకర్యాలతోబాటు అదనంగా సౌకర్యాలు ఏర్పాటు చేసే అవసరం ఉందని సభ్యులు చెబుతున్నారు. అదే విధంగా జాతర ముగిసిన తరువాత ఆ ప్రాంతాన్ని కొంచెం క్లీన్ చేయిస్తే, చుట్టుపక్కలున్న గ్రామాలకు ఏ విధమైన ఇబ్బంది ఉండదని కూడా సభ్యులంటున్నారు.

ఉ.9.40

శ్రీ జె.రత్నాకరరావు : అధ్యక్షా, సమ్మక్క, సారక్క జాతర అనేది చాలా పవిత్రమైన జాతర. ట్రైబల్స్, కోయలకు సంబంధించిన వారే రావడం జరుగుతుంది. అయితే కొన్ని లక్షల మంది వస్తున్న విషయం వాస్తవం. దయాకర్‌రావు గారు మాట్లాడుతూ ఏమన్నారంటే నేను.........

మిస్టర్ స్పీకర్ : అక్కడ కుప్పలు ఉన్నాయని, అవి మీరు వేయించారని చెప్పారు, ఆ విషయం వదలి వేయండి.

శ్రీ జె.రత్నాకరరావు : అక్కడ కుప్పలు లేవు. దయాకర్‌రావు గారు, నాకు అబద్ధం ఆడవలసిన అవసరం లేదు. నిన్న సాయంత్రం నేను ఆ ప్రాంతంలో తిరిగాను, నాకు కుప్పలు కనబడలేదు. రోడ్డు రోలర్లు కూడా తిరుగుతున్నాయి, ఇంకా పని జరుగుతున్నది, అందులో ఎలాంటి ఆటంకాలు లేవు. జిల్లా కలెక్టర్ గారు రాత్రి అక్కడనే ఉన్నారు. జిల్లాయస్పీ గారు కూడా అక్కడనే ఉన్నారు. ఇందాక సభ్యులు సున్నం రాజయ్య గారు మాట్లాడుతూ మంత్రి గారు కూడా అక్కడనే ఉంటే బాగుంటుంది అన్నారు, సభలో క్వశ్చన్ అవర్ ఉందని నేను ఇక్కడకు వచ్చాను, లేకపోతే నేను ఇక్కడకు రాకపోదును. నాకేమి అక్కడ .........

(రైతుల గురించి చెప్పండి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి.కేశవ్ అన్నారు)

అక్కడ నష్టం జరిగే సమస్య ఏదీ లేదు. నేను చూసాను. బీడు పొలాలు ఎక్కడ ఉన్నాయో అక్కడనే వారు గుడారాలు వేసుకున్నారు. వారి వెంట తెచ్చుకున్న గుడారాలను వేసుకున్నారు. వారు అక్కడ ఒక రోజు, రెండు రోజులు ఉండి వెళ్లి పోతారు తప్ప సమస్య ఏదీ లేదు. అక్కడ స్నానాలు చేస్తున్నారు, మరుగు దొడ్లు ఉన్నాయి కాబట్టి అక్కడ ఆ ప్రాంతంలో దుర్వాసన లాంటివి ఏమన్నా వస్తూ ఉంటే తప్పకుండా దాన్ని గురించి చర్య తీసుకొంటాము. ట్యాంకర్ల ద్వారానే కాకుండా ఇంటీరియర్‌లో కూడా పైప్‌లైన్ తీసుకు పోయి కొన్ని ఫారెస్టులో కూడా ఇంటీరియర్‌గా పైపులు పెట్టాము. ఒక్కొక్క పైపు క్రింద ఒకసారి 20 మంది స్నానాలు చేసేటట్లు, 20 మంది నీళ్లు త్రాగేటట్లు కూడా ఏర్పాటు చేశాము.

మార్కాపూర్‌లో ఏర్పాటు చేసిన స్నానాలఘట్టంను గురించి ఈ రోజు పత్రికల్లో వచ్చింది, చూడండి సార్. (సభలో సంబంధిత పేపర్ ను చూపించారు) కాబట్టి నాలుగు లక్షల మంది దాకా స్నానాలు చేయడానికి అక్కడ ఏర్పాట్లు చేయడం జరిగింది.

(అదంతా మేము చేసింది సార్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి.కేశవ్ అన్నారు)

అధ్యక్షా, అన్నీ వారు చేసినవే, మేము చేసింది ఏమీ లేదు. చేయకుండా చేశాము అని చెప్పడంలోనే వారి గొప్పతనం ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావుచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయాకర్‌రావు గారు మీ అందరి ప్రస్తుత ఆవేదన ఏమిటంటే అక్కడకు వస్తున్న యాత్రికులకు, భక్తులకు సౌకర్యాలు ఉండాలి మరియు అదనంగా సౌకర్యాలు ఉండాలనేది, దాని పైన మంత్రిగారు స్పందించారు, సమాధానం చెప్పారు.

(అవినీతి పైన చెప్పమని శ్రీ ఇ.దయాకర్‌రావు అడిగారు)

MR.SPEAKER: Now Minister for Endowments.

శ్రీ జె.రత్నాకరరావు : మెడికల్‌కు సంబంధించి ఆ డిపార్టుమెంటు వారు అక్కడ బ్లీచింగ్ పౌడరు చల్లుతున్నారు. 15 రోజుల తరువాత అక్కడి వన్నీ క్లియర్ చేస్తాము.

(అవినీతి పైన సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి.కేశవ్ అన్నారు)

MR.SPEAKER: Enough, nothing more on this.

శ్రీ ఇ.దయాకర్‌రావు : ప్రొటెస్ట్ చేస్తాము సార్.

MR.SPEAKER: Yes, if you want, register your protest.

శ్రీ ఇ.దయాకరరావు : అధ్యక్షా, నాణ్యతలేని పనులు జరుగుతున్నాయి అని క్లియర్‌గా చెబుతున్నాము. మీకు ఫొటో కూడా పంపిస్తాను, అందులో క్లియర్‌గా కనబడుతున్నది, ఈ రోజే పేపర్‌లో వచ్చింది. పనులలో అవినీతి జరుగుతున్నది, దాదాపు రు.26 కోట్ల పనులకు గాను రు.10 కోట్లు అవినీతి జరిగింది. పోయిన సారి రు.10 కోట్ల పనులకు గాను రు.5 కోట్ల అవినీతి జరిగింది. పూర్తిగా అవినీతి మయమైంది. దీన్ని విచారణ చేయాలని నేను కోరుతున్నాను. దీని మీద హౌజ్ కమిటీ వేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

MR.SPEAKER: Now the matter is over. మీరు మీ నిరసన వ్యక్త చేశారు, now please sit down. ఇంక ఫర్దర్‌గా ఏమీ లేదు.

శ్రీ ఇ.దయాకరరావు : దీని మీద హౌజ్ కమిటీ వేయనందుకు, ఈ నాణ్యత లేని పనుల మీద విచారణ చేయనందుకు నిరసన తెలియజేస్తున్నాను.

**L.A.Q. No. 8759**

MR.SPEAKER: Question No.65(8759) is postponed at the request of the Member.

## రాష్ట్రంలో సబ్-కాంట్రాక్టర్లను ఆమోదించిన జాబితా

ప్రశ్న నెం.66(9339)

Sarvasri Nagam Janardhan Reddy, T.Devender Goud, V.Narender Reddy, S.Maruthi, P.Keshav and M.Govinda Reddy - Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

a) The authority competent to approve sub-contractors as per agreement condition in E.P.C. tender system;
b) Whether the Superintending Engineers are empowered to approve the sub-contractors as per agreement condition;
c) If so, the number of sub-contractors approved in the State, project-wise and the details thereof; and
d) Whether any action has been initiated against the contractors who had sub-let the works to ineligible sub-contractors without proper approvals?

**MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) Bid accepting authority is competent to approve sub-contractors.
b) The competent authority only is empowered to approve the sub-contractors as per agreement conditions;
c) The number of sub-contractors approved are placed on the Table of the House and
d) Does not arise. Contractors are not competent to sub-let the works.

డా. నాగం జనార్థన్ రెడ్డి (నాగర్ కర్నూల్) : సార్ దీంట్లో క్వశ్చన్ నెం.డి కి "తగిన ఆమోదాలు లేకుండా అనర్హులైన సబ్-కాంట్రాక్టర్లకు పనులను ఉప-కౌలుకు ఇచ్చినట్టి కాంట్రాక్టర్ల పై ఏదేని చర్య తీసుకోవడం జరిగిందా? " అని అడిగితే "ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు. పనులను ఉప-కౌలుకు ఇవ్వడానికి కాంట్రాక్టర్లకు ఎటువంటి అధికారం లేదు" అంటున్నారు. అధ్యక్షా, మొత్తం జరుగుతున్న పనులన్నీ కూడా కేటగిరి 1 లో తీసుకున్న కాంట్రాక్టర్లు ఒక్కరు కూడా సొంతంగా పనులు చేయడం లేదు, మొత్తం ఏ అర్హతలు లేని, ఏ అనుభవం లేని సబ్-కాంట్రాక్టర్లే చేస్తున్నారు. నేను మంత్రి గారిని అడిగేదేమంటే ప్రీ క్వాలిఫికేషన్ అనే దాన్ని నిబంధనలు పెట్టి టెండర్లు పిలవడం వాస్తవమా, కాదా? ఈ ప్రీ క్వాలిఫికేషన్ కు 9 ఫారాల్లో అప్లికేషన్లు పెట్టుకోమని చెప్పారు. ఈ 9 ఫారాల్లో జనరల్ కండిషన్ల లోపల 1(a) లో 'the bidder registered with Government of Andhra Pradesh on valid registration under sub-class 'civil' in terms of the following G.O.Ms.Nos.521, 178, 132 and 94' అని చెప్పి 94 జీఓ ను కూడా క్లియర్‌గా సూచించారు. అదే విధంగా కాంట్రాక్టర్‌కు annual turnover, 'the bidder from company on his name should have achieved at least in two financial years, a minimum annual financial turnover of all classes of civil engineering works, Rs.400 crore in a block period of preceding five financial years' అని చెప్పి ఒకటి చెప్పారు. నాలుగు వందల కోట్లు 5 సంవత్సరాల్లో రెండేళ్లు చేసి ఉండాలి, అదే విధంగా సిమిలర్ వర్క్, అన్న దాన్ని మినిమమ్‌గా వంద కోట్లకు 90 శాతం అన్నా పూర్తి చేసి ఉండాలని, అదే విధంగా సిమిలర్ వర్క్స్ అంటే టన్నెళ్లు గానీ, కెనాల్ సిస్టమ్ గానీ, డామ్స్, బ్యారేజెస్, ఇరిగేషన్ కెనాల్స్ స్కీమ్స్ గానీ, హైడ్రో ఎలక్ట్రికల్స్ అని క్లియర్‌గా చెప్పారు. 'The bidder from the company must have a net worth of rupees....'

MR.SPEAKER: You are quoting all the conditions. దానికి భిన్నంగా ఏముందో చెప్పండి.

డా.నాగం జనార్ధన్ రెడ్డి : సార్, 5 నిముషాలు నేను వివరించిన తరువాత మంత్రి గారిని సమాధానం చెప్పమంటున్నాను 'The bidder must have made a net profit for at least three years' అని 'should have ISO certificate' అని జేపీ కంపెనీకి కొన్ని నిబంధనలు పెట్టారు. అదే విధంగా 9 ఫారాల్లో జాయింట్ వెంచర్ సమ్మరీ ఇచ్చారు, దీంట్లో 'works of similar nature executed over the last five years' అని ఏమేమి ఇచ్చారో ఫారం నెం.4 లో, ఫారం 5 (a) లో 'Details of works on hand', 5(b) లో 'works for which bids already submitted', 6 లో 'List of machinery owned by the applicant', 7 లో "The qualifications and experience of manpower.' This is given. This is most important Sir. "Qualifications and experience of manpower available or on deployment should be furnished under the following.....'

MR.SPEAKER: You have read over the regulations. Please mention what is in dispute.

DR.NAGAM JANARDHAN REDDY: In this hydrological, topographical, geological and foundation investigations and design constructions, drawing constructions conditions are mentioned.
ఉ.9.50

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా వుంటే చెప్పండి, ఆ కండిషన్స్ మీద ఇప్పుడు మీరు గాని, వారు గాని డిస్ప్యూట్ చేయడం లేదు కదా.

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్, దీంట్లోనే వుంది సార్ మతలబు అంతా. ఈ లిటిగేషన్స్ ఏమైనా వున్నా కూడా ఇవ్వమన్నారు. తరువాత ఇంకేమన్నా ఇన్ఫర్మేషన్ వున్నా కూడా ఇవ్వమని చెప్పినారు. ఈ కాంట్రాక్టర్లు, ప్రీ క్వాలిఫికేషన్‌కు సంబంధించి అది కేటగిరీ 1కు గాని, II కుగాని వాళ్లకు కొన్ని నిబంధనలు పెట్టినారు. ఈ నవగ్రహాలను సెలక్ట్ చేసుకున్నపుడు కూడా కోర్టుకు పోయినప్పుడు, హైకోర్టు కూడా ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. ఎందుకంటే కొంతమందికే మీరు కండిషన్స్ రిలాక్స్ చేసినారు, అందరికీ చేసి వుంటే, అందరికీ అవకాశం ఇచ్చి వుంటే మరింత మంది వచ్చేవారని, కాంపిటీషన్ వుండేదని హైకోర్టు స్పష్టంగా తప్పుపట్టింది. అందులో నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇన్ని నిబంధనలు పక్కకు పెట్టి, ఇవాళ ఎక్స్‌పీరియన్స్ కలవారై వుండాలని ఫైనాన్షియల్‌గా గాని, టెక్నికల్‌గా గాని సరిపోయినంత మెషినరీ కలిగి వుండాలని, నాణ్యతతో ప్రాజెక్టులు పూర్తి చేయాలనే అభిప్రాయంతో ఇన్ని ప్రీ క్వాలిఫికేషన్ కండిషన్స్ పెట్టినారు. ఆ విధంగా పెట్టిన తరువాత, ఇవాళ జి. ఓ. నెంబరు 94 లో ఇన్‌కార్పోరేట్ చేసినారు. ఇందులో సబ్‌కాంట్రాక్టర్లు అన్న దానిని క్లియర్‌గా మెన్షన్ చేసినారు. ఇది మంత్రి గారు సరిగ్గా వినాలి. వాళ్లతో అగ్రిమెంట్ అయిన ప్రతి టెండరు డాక్యుమెంట్ కూడా కామన్ టెండర్ డాక్యుమెంట్. దానిని మంత్రిగారికి కూడా పంపిస్తున్నాను. వారు కూడా నేను చదువుతున్నప్పుడు చూడమనండి. జి.ఓ. నెంబరు 94 లోఇన్‌కార్పోరేట్ చేసింది కూడా నేను చదివి వినిపిస్తాను, మంత్రిగారూ అది కూడా కొద్దిగా వినాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. If the prime contractor desires to sub-let the part of the work, he should submit the same at the time of filling up the tenders itself or during the execution duly giving the names of the sub contractors along with the details of his qualification and experience. The tender accepting authority, here it is the Government should verify the experience of the sub contractor.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారు ఒక్క నిమిషం మీరు వినండి. ఇప్పుడు మీరు చదివేదంతా కూడా మీకు గాని, వారికి గాని ఇందులో రెండు అభిప్రాయాలు లేవు. ఇవన్నీ కూడా కండిషన్స్ అంటున్నారు. ఈ

కండిషన్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చారనేది మీ ఆరోపణ. అదే ఎక్కడ ఇచ్చారు అనే దాని విషయంలో మాట్లాడితే బాగుంటుంది. ఇప్పుడు ఈ కండిషన్స్ ఏదైతే చదువుతున్నారో ....

డా. నాగం జనార్ధనరెడ్డి : అదే సార్, సభకు, ప్రజలకు కూడా తెలియాలి కదా.

MR. SPEAKER: Please listen to me. Why do you want to waste your time.? ఇప్పుడు మీరు వినండి. కండిషన్స్‌లో రెండు అభిప్రాయాలు లేవు కదా. మీరు చదివిన కండిషన్స్‌కు సంబంధించి వారికి గాని, మీకు గాని -there is no difference of opinion. దీంట్లో కాంట్రడిక్టరీగా ఏమైనా జరిగితే దానిపైన అడగండి. You are just reading that what the Government has issued.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, దీంట్లో ప్రభుత్వం ఖచ్చితంగా సబ్ కాంట్రాక్టర్లను అనుభవం వున్నవారినే తీసుకోమని చెప్పింది. "The total value of the work to be sub-let shall not exceed 50% of the contract value and if the extent of sub-letting exceeds 50%, it shall be added to the experience of sub contractor and to that extent it will be deducted from the main contractor." అని స్పష్టంగా వుంది. ఈ యొక్క టెండరు డాక్యుమెంట్ కండిషన్స్‌లో స్పష్టంగా పెట్టినారు సార్. కామన్‌గా వుంది. అవార్డ్ ఆఫ్ కాంట్రాక్టులో కూడా స్పష్టంగా పేర్కొన్నారు. It is clearly mentioned at Page No. 34 under "Subletting of Contract". మంత్రిగారిని కూడా చదవమని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ అందరికీ చదివే అవసరమే లే దు. మీ అందరికీ బై హార్ట్ అయ్యా అది. ఈ హౌస్‌లో వందసార్లు చదివారు అది. ప్లీజ్ మీరడిగే ప్రశ్నలు అడగండి.

డా. నాగం జనార్ధనరెడ్డి : నాకైతే మినిమమ్ రిప్లై కావాలి సార్. ఎవరూ పట్టించుకోవడం లేదు. మంత్రిగారికి ఇవి తెలియదు. ఇక్కడ జనరల్ కండిషన్స్ ఆఫ్ కాంట్రాక్ట్ 5.1, పేజి నెం. 47లో కూడా స్పష్టంగా చెప్పింది. ఇవాళ నేను ఒక్కటే అడుగుతున్నాను, మంత్రిగారు ఇప్పుడు ఇంత లిస్ట్ ఇచ్చినారు, కానీ వీళ్లెవరూ కేటగిరీ II కు కూడా అర్హత లేనటువంటి వారు. అలాంటి వారికి ఎట్లా ఈ ప్రభుత్వం ఇచ్చింది. అంటే ప్రభుత్వం ఇచ్చిందా? లేకపోతే వీళ్లకెవరైనా క్రింది స్థాయి అధికారులు ఇచ్చారా? ఈ విషయాలు తెలియజెప్పమని నేను రిక్వెస్టు చేస్తున్నాను. దీంట్లో, చాలా కంపెనీల వాళ్లకు కేటగిరీ II లో కూడా అర్హత లేనప్పుడు నాలెడ్జ్ ఎట్లా వుంటుంది? రేప్పొద్దున ఎట్లాఈ కాంట్రాక్టులు నిలుస్తాయి?

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారు, ఏదైతే లిస్ట్ సమర్పించడం జరిగిందో, వాళ్లకు ఎలిజిబిలిటీ లేదనేది మీ ఆరోపణ. Now, that is enough.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్ ఒక్క నిమిషం సార్. అర్హత లేదనే చెబుతున్నాను సార్. అంతేకాకుండా మొత్తం రాష్ట్రంలో మొత్తం సబ్ కాంట్రాక్టర్లే కాకుండా, సబ్-సబ్ కాంట్రాక్టర్లు , వాళ్ల క్రింద పీస్ రేట్ కాంట్రాక్టర్లు వుండి, పూర్తిగా ఇవాళ ఒక వంద రూపాయల పని మొదలుపెడితే, చివరికి వచ్చేసరికి యాభై రూపాయల పని చేస్తున్నారు. ఇవాళ రు. 80 వేల కోట్ల పనులు ఈ రోజు ప్రభుత్వం లెస్ చేస్తే, కేవలం పనిచేసే కాంట్రాక్టర్లకు ఏ అర్హత లేనివాళ్లు పనిచేస్తుంటే, వాళ్లకు ఎంత ముడుతోందంటే దాదాపు 40, 50, 60 శాతం ముడుతోంది సార్. 40 శాతం అంటే దాదాపు 30 వేల కోట్ల రూపాయలు.

Mr. Speaker : Now, the Minister will reply to it. You cannot generalize the subject.

డా. పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ప్రశ్నల సమయంలో ప్రీ క్వాలిఫికేషన్ విధానం మీద, ఈ నియమ నిబంధనల మీద గౌరవ సభ్యులకే కాకుండా, రాష్ట్రమంతా ప్రభుత్వం ఏ విధివిధానాలు అవలంభిస్తున్నది, ఏ నిబంధనలు విధించినదని ఈ సందర్భంగా వారు సభ ద్వారా ప్రజలకు తెలియజేసినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ జలయజ్ఞం, ఈ కార్యక్రమం దీనిమీద ఏ రకమైన విధివిధానాలు పొందుపరచాలని, ముందుగానే ఈ విధివిధానాలు పొందుపరిచిన విషయం సభ దృష్టికి తీసుకురావడం చాలా సంతోషించదగ్గ విషయం. అయితే, ప్రీ క్వాలిఫికేషన్ విషయంలో వారు మాట్లాడారు. ఇవన్నీ డీటేల్సు కూడా చెప్పినారు. ఈ ప్రీ క్వాలిఫికేషన్ విధానాన్ని అనుసరించే, ఇప్పుడు తాను చదవిన నియమ నిబంధనలను అనుసరించే ఈ కార్యక్రమాలు, కాంట్రాక్టు అవార్డ్స్, అగ్రిమెంట్స్ జరుగుతున్నాయి అనేది చాలా స్పష్టంగా చెప్పినారు. ప్రీ క్వాలిఫికేషన్ విషయంలో చెప్పినారు గాని, చివరి దాకా చెప్పలేదు. ఈ ప్రీ క్వాలిఫికేషన్‌కు సంబంధించి హైకోర్టు ఏదో అభ్యంతరం తెలియజేసిందన్న దగ్గరే ఆగినారు, కానీ మేము పారదర్శకంగా ఈ విధానాన్ని అవలంభిస్తూ వుంటే న్యాయస్థానాలకు వెళ్లి అడ్డుకున్న సంగతి అది కూడా వాళ్లకే తెలుసు. చివరికి సుప్రీంకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ వేస్తే, దేశంలోనే అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు కూడా ఇది ప్రైవేటు లిటిగేషన్ అని చెప్పిన సంగతి మరిచిపోయినట్లున్నారు. ఇది ఈ రకంగా చేస్తున్నారు. ఇంకా ముఖ్యంగా చెప్పాలంటే ఇంత సమయం తీసుకుని వారేం ప్రశ్న అడిగారో నాకైతే పూర్తిగా అర్థం కాలేదు.

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల నుంచి అభ్యంతరాలు )

MR. SPEAKER: Minister garu you have furnished the list and made it clear that they are not eligible.

డా.పొన్నాల లక్ష్మయ్య ః అవును సార్, అదే నేను రాసుకున్నాను అధ్యక్షా. దయచేసి నన్ను చెప్పనివ్వండి. నేను చెప్పిన తరువాత మీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మాట్లాడండి. ఏం అడిగారు అధ్యక్షా. మేము ఇచ్చిన లిస్ట్‌లో అర్హత లేదనే మాట మాట్లాడారు. అసలు దాదాపు 31,32 పైన సబ్ కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ నిర్మాణ సంస్థలకు సంబందించి ప్రభుత్వానికి ఇచ్చిన లిస్ట్‌ను, ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి అప్రూవ్ చేసిందనే సంగతి సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇకపోతే, వీరేదో సబ్ కాంట్రాక్టర్ల విషయంలోను, కాంట్రాక్టర్ల విషయంలోను మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తున్నది. అది వారి మధ్యలో వుండే పేమెంట్ ఒప్పందాలకు, ప్రభుత్వంతో సంబంధం లేదు. కేవలం పని పూర్తి చేయడానికే ప్రభుత్వంతో సంబంధం వుంది. అది కాకుండా, ఈ ఆరోపణ ఏదైతే వుందో దానికి సంబంధించి ఈ ప్రశ్న చూడండి అధ్యక్షా, It is very clear. Whether any action has been initiated against the contractor, who had sublet the works to ineligible sub contractors without proper approval? అసలు first of all ఇవన్నీ రూల్స్ చదివిన గౌరవసభ్యులు ఇది అర్థం చేసుకోవాలి . The contractors are not authorized to approve the sub contractors. It is only the Government can approve the sub contractors. అసలు ప్రభుత్వం అర్హత లేని కాంట్రాక్టర్లను గాని, సబ్ కాంట్రాక్టింగ్ గాని ప్రభుత్వ అనుమతితో చేయవద్దని చెప్పిన తరువాత కాంట్రాక్టర్లు అర్హతలేనివారిని పెట్టారనే ప్రస్తావన ఎలా వస్తుంది. మరి ఈ రకమైన ప్రశ్నలు అడిగితే, ఏదో ఒకటి అయిపోతుంది అని చెప్పడానికి చేసే ప్రయత్నం తప్ప ఇంకొకటి లేదు.

MR. SPEAKER: Now, question No. …

( "సార్ ఆయనేదో చెబితే విని వెళ్లిపోతామా మేము" అని డా. నాగం జనార్ధనరెడ్డి గారు, "పొన్నాల లక్ష్మయ్య గారు ఏం చెప్పినా అర్థమయ్యేలా చెప్పరు సార్" అంటూ శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారిచే కేకలు )

That is enough. అంటే జనార్ధన రెడ్డి గారూ... ఇప్పుడు నాకు అవకాశం వచ్చింది కాబట్టి, ఏం జరగవద్దంటారా ఏమిటి మీరు? Single supplementary ఉద్దేశం అదే కదా, all the questions have to be attended. Janardhan Reddy garu, anything specific please.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడిన తీరు చూస్తే, ఆయనేదో మాటల గారడితోటి బయటపడేందుకు చూస్తున్నారు. ఇదొకటి మీకు పంపిస్తాను మీరు కూడా చూడండి సార్, ఇంకొకటి మంత్రి గారికి పంపిస్తాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఉండండి నాయనా, అన్నీ పడతాయి. కొంచెం వుండండి మీరు. సార్ ఇప్పుడు ఒకటి......

(అంతరాయం )

Mr. Speaker: Janardhana Reddy garu, anything specific please.

డా. నాగం జనార్ధనరెడ్డి : స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. I am speaking with evidence, Sir.

MR. SPEAKER: The Floor is yours but be specific.

DR. N. JANARDHAN REDDY: I am specifically speaking. అంతా స్పెసిఫిక్‌గానే మాట్లాడుతున్నాను సార్. ఇక్కడ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో 315 కోట్లు దీపికా కన్‌స్ట్రక్షన్స్ అనే వాళ్లకు లిఫ్ట్ 3 లో ఇచ్చినారు, సెపరేట్ చేసినారు.

ఉ. 10.00

(అంతరాయం)

Mr. SPEAKER: Janardhan Reddy garu, the entire Floor is yours, please go ahead and be specific. Please continue.

డా. ఎన్.జనార్దనరెడ్డి : సర్, నేను స్పెసిఫిక్‌గానే మాట్లాడుతున్నాను. ఒకటి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో, లిఫ్ట్– 3 లో రు.315 కోట్లు దీపికా కన్‌స్ట్రక్షన్స్ అనే వాళ్లకు ఇచ్చారు. కాంట్రాక్టరు గారు ఇచ్చారు, ఎస్.ఇ. గారు చేశారు. ఇప్పుడు వీళ్లిద్దరూ లిస్ట్ లో లేరు. దీపికా కన్‌స్ట్రక్షన్స్‌కు కాటగిరీ–2 క్రింద కూడా ఎలిజిబిలిటీ లేదు. రెండవది పాకేజి 30 లో శ్రీ లక్ష్మీ కన్‌స్ట్రక్షన్స్ వాళ్లకు 100 కోట్ల రూపాయల పనులు ఇచ్చారు. వాళ్లకు 100 కోట్ల రూపాయల పని చేసే అర్హత లేదు. లిఫ్ట్ 1 లో మెస్సర్స్. ఏ.ఆర్.కె.ఎస్. అనే సంస్థకు కూడా 100 కోట్ల రూపాయలు ఇచ్చారు, వాళ్లకు కూడా అర్హత లేదు. అది మంత్రిగారు ఇచ్చిన లిస్ట్‌లో కూడా లేదు. కాపీ ఒకటి మీకు పంపించాను. మంత్రిగారిని చూసుకోమని కోరుతున్నాను. తరువాత ప్యాకేజి 28 లో రు. 45.98 కోట్లు మెస్సర్స్. సింగం ప్రాజెక్ట్ లిమిటెడ్ అనే సంస్థకు ఇచ్చారు. దానికి కూడా ఎలాంటి అర్హత లేదు. సుప్రీంకోర్టు ఈ సంస్థలను ఎగ్జామిన్ చేసిందని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు, అది తప్పు సార్, ఇది మంత్రిగారు గనక ప్రూవ్ చేయకపోతే నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను. ఇది నేను మీకు చదివి వినిపిస్తాను.

In respect of General Instructions - " This being the position, based on the notification, relaxation of the essential criteria, which in other words, relaxing or waiving of essential pre-qualification or conditions in favour of only chosen one, bids were invited and submitted. This is nothing but arbitrary exercise of power amenable to judicial review. We are of the view that the action of the Respondents i.e., the Government …"

MR. SPEAKER: That is the court order. You leave it there. Minister garu! He has mentioned specific reference.

DR. N. JANARDHAN REDDY: I must go on record.

MR. SPEAKER: Do you want to quote the entire judgement?

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అయిపోతోంది సార్. మీరు మధ్యలో రాకపోతే ఈ పాటికి అయిపోయేది సార్.

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారూ, మీరు పూర్తి చెయ్యండి.

DR. N. JANARDHAN REDDY: " We are of the view that action of the Respondents in waiving the pre-qualification conditions in favour of seven bidders, qualifying them as pre-qualified tenders is arbitrary, irrational, indiscriminate and suffer from malice. Therefore, listing of pre-qualification tenders is bad in law. " సార్, మీరు ఇచ్చిన లిస్టులో గ్యామన్ ఇండియా కాంట్రాక్టర్, రవీంద్రారెడ్డికి సబ్ కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆయనకు అర్హత లేదు. అదే విధంగా గండికోట, చిత్రావతి లో కాంట్రాక్టర్, కృష్ణారెడ్డి. సార్ ఈయన మెగా కాంట్రాక్టర్. ఈయన ఇదివరకు 2004వ సంవత్సరంలో కండలేరు నుండి నెల్లూరు పోయే పైప్‌లైన్ కు మిషినరీ సప్లై చేశారట దానికి రు.10 లక్షల రూపాయల పనులు చేసి రు.40 లక్షలుకు సర్టిఫికేట్ తీసుకుంటే బ్లాక్ లిస్ట్‌లో వెయ్యమని, క్రిమినల్‌గా ప్రొసీడ్ కమ్మని క్లియర్‌గా చెబితే ఇప్పుడు గండికోట, చిత్రావతి ప్రాజెక్టులు ఈ కృష్ణారెడ్డిగారికి ఇస్తారా? అదేవిధంగా హంద్రీ నీవా ప్రాజెక్టు కూడా కృష్ణారెడ్డి గారే చేస్తున్నారు. ప్రకాశ్‌రెడ్డి, అనే ఆయన రు. 600కోట్ల రూపాయల ప్యాకేజి తీసుకున్నారు. ఇంకా కొన్ని ప్రాజెక్టులను గ్యామన్ ఇండియా నుండి దీపికా కన్‌స్ట్రక్షన్స్ వారు తీసుకున్నారు. వారు ఒకటి ఏ.ఆర్ కంపెనీకి రెండవది జి.వి.ఆర్ పంప్ హౌస్, మూడవది శివ కన్‌స్ట్రక్షన్స్‌కి ఇచ్చారు. నా స్వంత వూరిలో, నేను పుట్టిన గ్రామంలోయాక్సిడెంట్లు అయి కొంతమంది చనిపోయారు. ప్రీ క్వాలిఫికేషన్ లేకుండా ఉంటే మరియు చిన్న కాంట్రాక్టర్లు గనక చేసినట్లైతే 30 నుండి 40 శాతం మిగిలిష్లే. ఒక కోటి 30 లక్షలంటే దాదాపు 40,50 వేల రూపాయలు ప్రభుత్వానికి మిగిలి ఉండేవి కదా. దానికి సమాధానం చెప్పమనండి సార్ ముఖ్యమంత్రి గారిని.

SRI PONNALA LAKSHMAIAH: Mr. Speaker sir, the sub contractors are approved as per the eligibility for the work entrusted to, by the guidelines. Necessary Government Orders have already been issued for sub-letting contractors as per G.O.Ms.No.94.

జి.వో.94 చాలా స్పష్టంగా ఉంది అధ్యక్షా, దానిని అతిక్రమించి చెయ్యడానికి వీలులేదు, అటువంటిదేదైనా జరిగితే, సభ దృష్టికి తీసుకు వస్తే, మీరేమైనా ఇస్తే, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. ఈ

అగ్రిమెంటులో ఇంకొక విషయం ఉందనే విషయాన్ని మర్చిపోతున్నారు. లోకల్ టాలెంట్, లోకల్ స్కిల్స్, మొదలగు అంశాలు ఉంటాయి. ఈ రకంగా ప్రభుత్వం అప్రూవ్ చెయ్యని అంశాల మీద .....

(టి.డి.పి సభ్యులనుండి అంతరాయం)

ఒకవేళ వారు చెప్పే విషయాలేమైనా ఉంటే తప్పనిసరిగా పరిశీలిస్తాము. రెండవది నిర్మాణ సంస్థలదే బాధ్యత. సబ్ కాంట్రాక్టర్స్‌ని అపాయింట్ చేసినా, చెయ్యకపోయినా, పూర్తి స్థాయి పని, పేమెంట్ మెయిన్ ఏజెన్సీలకే ఇస్తున్నామని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అందుచేత ప్రభుత్వమే అప్రూవ్ చెయ్యనిఈ విషయాల మీద ఆరోపణలకు ఆస్కారం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

Mr. SPEAKER : Now, just listen to me. Why are you so agitated? మీరు ఒక్క నిముషం కూర్చోండి.

జనార్ధనరెడ్డి గారు, మీరు స్పెసిఫిక్‌గా చెప్పారు కదా, దానిమీద మినిష్టరు గారు what did he say? As per the norms, it has to be implemented. ఆ విధంగా లేకుంటే దాని మీద యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. మీరు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ మీద ఎన్‌క్వైరీ చేస్తామన్నారు. ఎన్‌క్వైరీ చేస్తామన్నాక ఇంకేమి ప్రాబ్లెమ్ ఉంది. We will leave it here.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః సార్, స్పెసిఫిక్‌గా మేము కల్వకుర్తి గురించి ఎస్.ఇ. గారు తప్పు చేశారని మేము ఇచ్చాము. వాళ్లు ఇచ్చిన లిస్ట్ లో ఇవి లేవు. ప్రీ క్వాలిఫికేషన్ పెట్టింది ఎందుకు సార్? ఈ విధంగా చేస్తే రేపు ప్రాజెక్టులు ఎలా ఉంటాయి ? దేవాదుల ప్రాజెక్ట్‌కు పట్టిన గతే మిగతా అన్ని ప్రాజెక్టులకు పడుతుంది. అధ్యక్షా, ఇప్పుడు నేను ఇచ్చిన వాటికి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ ః ఇం .. మీరు అడిగేది మీరు అడిగారు, మినిస్టరు గారు సమాధానం చెప్పారు. The Minister has said that he will inquire into the matter and take action.

(INTERRUPTIONS)

That is enough. This is question hour. You cannot go on endlessly. I have to finish the agenda. If you want to register your protest, please register your protest.

(INTERRUPTIONS FROM DR. N. JANARDHAN REDDY)

Now, the matter is closed Janardhan Reddy garu. Please listen to me. The Minister has already replied that he would inquire into the matter and take action. If you are not happy with it, please register your protest.

ఉ.10.10

డా.ఎన్.జనార్ధనరెడ్డి: నేను ఒకటే అడుగుతున్నాను 30,40 వేల కోట్ల రూపాయలు దోపిడి జరుగుతావుంటే నాణ్యత లేని పనులు జరుగుతావుంటే,దీనికి ముఖ్యమంత్రిగారి బంధువులు కాని మన ఎంఎల్ఏ కాని ఎంపిలు కాని పూర్తిగా involve అయినారు. ధైర్యం వుంటే హౌస్ కమిటి వేయమనండి, అవినీతిని నిరూపిస్తాను.

మిష్టర్ స్పీకర్: మీరు స్వీపింగ్ అలిగేషన్సు చేస్తే ఎట్లా? It is not right. If you want to make allegations you have to give a notice in advance.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఐయామ్ డిమాండింగ్ హౌస్ కమిటి, ఇన్నిటి మీద హౌస్ కమిటి వేశారు, వీళ్లకి ధైర్యం వుంటే హౌస్ కమిటి వేయమనండి. వాళ్ల అవినీతిని నిరూపిస్తాను. రోశయ్యగారు ఉన్నారు, 30, 40 వేల కోట్ల రూపాయలు దోపిడి జరుగుతా వుంది. ఫైనాన్సు మినిష్టర్‌గారికి పట్టడం లేదా?

MR. SPEAKER: The Minister says, he will enquire into the matter.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, రోశయ్యగారు ఏమి అంటారో అడగండి.

మిష్టర్ స్పీకర్: సుమారు అరగంట సేపు ఈ ప్రశ్నపై చర్చ జరిగింది. మీరు స్పెసిఫిక్‌గా చెప్పారు. మీ డిమాండ్స్ చెప్పారు. వారి వర్షన్ వాళ్లు చెప్పారు. They have not agreed for House Committee. మీ నిరసన కాని మీ అభ్యంతరాలు వ్యక్తం చేసి ఈ సబ్జెక్టు క్లోజ్ చేయండి.

(అంతరాయం)

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నేను మీకు కాపి పంపించాను, ఇంత దోపిడి, తప్పుడు విధానల్లో

MR. SPEAKER: He says he will enquire.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, హౌస్ కమిటి వేయమనండి, అందులో వాళ్ల సభ్యులు ఎక్కువ మంది ఉంటారు. 40, 50 వేల కోట్ల రూపాయలు దోపిడి జరుగుతావుంది . దయచేసి రాష్ట్రాన్ని కాపాడండి. ముఖ్యమంత్రిగారు కాని మంత్రిగారు వాళ్ల శీలాన్ని నిరూపించుకోమనండి.

మిష్టర్ స్పీకర్: ఎంక్వైరీ చేస్తామని చెప్పారు కదండీ

(అంతరాయం)

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, హౌస్ కమిటి వేయమనండి, వాళ్లకు ఎందుకు భయం ?

( వుయి వాంట్ , హౌస్ కమిటి అని టిడిపి సభ్యులు నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్:  ఇంకా రెండు ప్రశ్నలు ఉన్నాయి పూర్తి చేయాలి లేకుంటే డీమ్డ్ టు బి ఆన్సర్డు.

Question No. 9062 (67) has been postponed at the request of the Member.

Question No. 8876 (68) has been postponed at the request of the Members.

The rest of the questions are deemed to have been answered. (అనుబంధము-1)

MR. SPEAKER: The House is adjourned for ten minutes

(The House then adjourned at 10..04 AM)

**(The House re-assembled at 10.34 a.m. with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

1. "A copy of the Notification issued in G.O.Ms.No.1436, Revenue (D.M.III) Department, dated 14-11-2007, as required under Section 78(3) of the Disaster Management Act, 2005."

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

Now, Question hour is over.Now, no more. No, it is not agreed. It is not there. The matter is closed. నిన్న incomplete వుండే C.M., reply. We will complete that. ఆ తర్వాత బడ్జెటు initiation. It is not. It is over.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

You have already registered your protest. నాగం జనార్దన్ రెడ్డి గారు నేను లాస్ట్‌లో ఏమి చెప్పాను? మీరు specificగా కొన్ని ఇస్యూస్ చెప్పితే మినిష్టర్ గారు దాని పైన ఎంక్వైరీ చేస్తారు. You were not saistified. When you are not satisified, I said, please register your protest. మీరు protest చేస్తూ, again you contituned with your demand. Yes the Miniser said he will enqurie into it. The issue is closed now. ఇప్పుడు మీ ప్రొటెస్టు రిజిస్టర్ అయిన తర్వాతనే the House has been adjourned. Yes you cannot be so persistent. When I told you last time itself to please register your protest, you have registered your protest.

(INTERRUPTIONS)

మీరు **ప్రొటెస్ట్** తెలిపారు. We are taking up the reply now. You have registered your protest. The protest has been registered. Now, at every point, please don't be so insistent. మీరు చెప్పండి. దాంట్లో పూర్తి సారాంశం చూడండి. మీరు మాట్లాడారు. వాళ్లు చెప్పారు. మళ్లీ మాట్లాడారు. మళ్లీ చెప్పారు. మీరు specificగా చెప్పారు. ఎంక్వైరీ చెస్తారని అన్నారు. You were not happy. I told you to protest.

(INTERRUPTIONS)

It is not like this. You have already registered your protest. You see the record. మరల ప్రొటెస్టు డిమాండ్ చెప్పారు. Now leave it there please. నాగం జనార్దన్ రెడ్డి గారు మీరు సినియర్ మెంబర్. కొన్ని వుంటాయి. మీకు తెలియనిది ఏమి వుంది. You have taken one and half an hour for single supplementaries. ఇప్పుడు ఎట్లా?

(INTERRUPTIONS CONTINUED)

Exactly two minutes. మొత్తం ఉపాన్యాసం అంటే వుండదు. I am being very clear. Please register your protest in two minutes now.

శ్రీ నాగం జనార్దన్ రెడ్డిః గౌరవ ముఖ్య మంత్రి గారు సభలో లేరు. ఇప్పుడే వచ్చారు. వారిని కూడా వినమంటున్నాను.

MR.SPEAKER: You are only registering your protest. Please register your protest. నేను ఇప్పుడు రెండు నిమిషాలు మాట్లాడాలని అన్నాను. Not more than two minutes. Please complete now.

శ్రీ నాగం జనార్దన్ రెడ్డిః ఈ రాష్ట్రంలో ప్రి క్వాలిఫికేషన్ అని చెప్పి ఎన్నో నిబంధనలు పెట్టి, కాంట్రాక్టర్‌లకు ఆర్థికంగా గాని, వాళ్లకు నైపుణ్యత వున్నదని, వాళ్ల దగ్గర అనుభవం వుందని, వాళ్ల దగ్గర మిషినరీ వుందని, వాళ్ల దగ్గర technical know how వుందని నిర్ణయించి ఈ రోజు on the reality ground మీద ఈ రోజు ఎవరు పూర్తిగా చేస్తున్నారు. ఏ అర్హత లేని, ఏ అనుభవం లేని నాసిరకము పనులు జరుగుతు వున్నాయి. దానికి నిరసనగా, అదే విధంగా ఈ కాంట్రాక్టు ఈ నవ గ్రహాలు ఎంపిక చేసి దానిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సార్ ఇది. ఈ రోజు ఎవరు కూడా అర్హత లేని వారిని ఈ నవ గ్రహాలు ఎంపిక చేశారు. దానికి నిరసనగా లోపల వాళ్లు ఏలాంటి పోటీ లేకుండా కాంట్రాక్టర్ల పంచుకోవడానికి నిరసనగా ఈ రోజు దాదాపుగా రూ. 30, 40 వేల కోట్లు ఏ అర్హత లేని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు. ఈ నవ గ్రహాలు దోచుకుంటున్నాయి. ఈ రాష్ట్రంలో అధికారములో వున్న ముఖ్య మంత్రి, మంత్రులు వారి బంధువులు అందరు కూడా దోచుకుంటున్నారు.

MR.SPEAKER: Again what is this? I have warned you last time. మీరు ఏ సభ్యుల మీదైనా ఆరోపణలు చేసే ముందు you have to give a notice. You are only misusing the occasion.

శ్రీ నాగం జనార్దన్ రెడ్డిః ఈ రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల లోపల వాళ్లు ఇది స్వర్ణ యుగం అని అంటున్నారు. ఈ స్వర్ణ యుగం ప్రజల కోసం కాదు. ఇది ధన యజ్ఞం కాదు. ధన కైంకర్య యజ్ఞం. ఈ స్వర్ణ యుగం కేవలం కాంట్రాక్టర్లకే వుంది కనుక మా తెలుగు దేశం పార్టీ సభ్యులము వాకౌట్ చేస్తునాము.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగం జనార్దన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు చాలా వివరంగా సమాధానము చెప్పాను. ప్రభుత్వం చేస్తున్న, అవలంభిస్తున్న, విధి విధానాలను కూడా నేను చెప్పే దాని కంటే వారే వివరంగా చెప్పారు. అయినప్పటికి ఆరోపణలు చేస్తూ, మరి నిరసనలు తెలియజేస్తూ వాకౌట్లు చేశారు. ఇది మొదటి నుంచి కూడా గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులు చేస్తున్న పనే అధ్యక్షా. ఈ చట్టసభ లలో అసత్యాలు మాట్లాడడము పరిపాటి అయిపోయింది. ఆరోపణలు చేయడం ముఖ్యోద్దేశము అయిపోయింది. ఈ జల యజ్ఞాన్ని, అభివృద్ధిని ఈ సభ ద్వారా అడ్డుకోవడమే ముఖ్యోద్దేశము అయిపోయింది. ముఖ్యంగా ఈ సభ ద్వారా రాజకీయ పబ్బము గడుపుకుంటున్నారు.

ఉ.10.40

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ నాయకులు జలయజ్ఞం అభివృద్ధిని అడ్డుకొనడమే ముఖ్య ఉద్దేశ్యంగా చేసుకొని ఈ సభలో పబ్బము గడుపుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ వారు రూ. 30,40 వేల కోట్లు దోచుకుతింటున్నామని పదే పదే చెబుతున్నారు. ఇప్పటివరకు రూ.42,43 కోట్ల మేరకు పనులు ప్రారంభించాము. ఈ రకమైన ఆరోపణలు చేయడం వారికే చెల్లుతుంది. ప్రజలు ఏ రకంగా ఛీ కొడుతున్నారో తెలుగుదేశం పార్టీ నాయకులకు తెలియడం లేదు. అధ్యక్షా, ఎటువంటి వారికి అటువంటి ఆలోచనలే వస్తుంటాయి. అది నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కాంట్రాక్టర్లకు సంబంధించి టిడిపి వారు నవగ్రహాలు అంటున్నారు. ఆ విషయం శుద్ధ అబద్ధం. క్యాటగిరీ వన్ లో 19 మందిని, సెకెండ్ క్యాటగిరీలో 65 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఇవే కాకుండా ఓపెన్ కాంపిటీషన్‌లో, ఇంటర్నేషనల్ బిడ్డింగ్ కాంపిటీషన్‌లో కూడా పనులు జరుగుతున్నాయనే విషయాన్ని మరుగు పరుస్తున్నారు. అసత్యములు కూడా చెపుతున్నారు. ఈ పరిస్థితి చూస్తే తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వారి లీడర్‌నే అనుస రిస్తున్నట్లు కనపడుతున్నది. They are deliberate, intentional and strategic గా అబద్ధాలు చెప్పి వారి లీడరు చెప్పినట్లుగా సభను తప్పు దోవ పట్టించుటే వారి ఉద్దేశ్యం అని తెలుస్తున్నది. వారు తెలిపిన అంశం మీద ఎంక్వయిరీ చేయిస్తాము. ప్రభుత్వం వద్ద అటువంటి సమాచారము ఇప్పటివరకు లేదు. ప్రభుత్వం తప్పనిసరిగా సమస్యను గుర్తించి తగినటువంటి చర్యలు తీసుకుంటుంది. ఒప్పందాలకు అనుగుణంగా మాత్రమే సబ్ కాంట్రాక్ట్స్ ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: We will go to the Motion of Thanks to the Governor's Address.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నిన్న నాలుగు గంటలకు పైగా మాట్లాడారు. ఈ రోజు కూడా ఎన్ని గంటలు మాట్లాడతారో సెలవిస్తే బాగుంటుంది.

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రిగారి జవాబు, క్లారిఫికేషన్స్ (కొనసాగింపు)

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నిన్న చాలా విషయములు మాట్లాడాము. I will try to be brief. ఎకనామిక్ గ్రోత్, గత పది సంవత్సరాలలో 5.79 % పెరుగుదల రేటు ఉంటే గత నాలుగు సంవత్సరాలలో 8.73% పెరుగదలకు వచ్చింది. It has really entered into a very high economic growth rate. గత మూడు సంవత్సరాల 9.32 శాతం పెరిగింది. దేశంలో వస్తున్న పెరుగదల శాతం కంటే మన రాష్ట్రంలో వస్తున్న పెరుగుదల శాతం ఎక్కువగా కనిపిస్తున్నది. ఒక్క శాతం పెరుగుదల తేడా అంటే అది రాష్ట్రంలో చాలా ఆర్థికపరమైన మార్పును తెస్తుంది. ఈ విధంగా మంచి పెరుగుదలకు కారణం ఈ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పబ్లిక్ ఎక్స్‌పెండిచర్, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ బాగా పెంచడం, మంచి ఆర్థిక క్రమశిక్షణ పాటించడం, బ్యాంకుల నుండి అధికంగా 0.25 పైసలు వడ్డీకి రుణాలు ఇప్పించడం, రైతాంగానికి బాగా మేలు చేసే ఉచిత కరెంటు లాంటి ఏర్పాట్లుతోపాటు ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టడం. ఈ పద్ధతుల ద్వారా రాష్ట్రానికి సంబంధించి స్థూల ఉత్పత్తి పెరగడం వల్ల ఆదాయాలు పెరగడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో

ఉన్నప్పుడు 12 శాతం పెరిగితే ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క క్రొత్త పన్ను వేయకుండానే గత నాలుగు సంవత్సరాలలో 22 శాతం పెరిగింది.

రాష్ట్రంలోని ప్రజలందరికి ఆదాయం పెరగడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కూడా పెరిగింది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వము కూడా ద్రవ్యాలు ఎక్కువ రాకుండా చూసుకుంటూనే వీలున్నంత ఎక్కువగా బ్యాంకు క్రెడిట్ పెంచింది. ఆస్తులు, అప్పుల నిష్పత్తి రాష్ట్రంలో 2003–2004 సంవత్సరానికి 63:100 ఉంటే అది 2006–2007 సంవత్సరానికి 166:100 వచ్చింది. అంటే అంతకు ముందు తెలుగుదేశం పార్టీ వారు చేసిన మొత్తము పాపాల నుండి పూర్తిగా బయట పడ్డాము అని కాదు కాని ఎంతో కొంత అభివృద్ధి సాధించుకోగలిగాము. కాంగ్రెస్ ప్రభుత్వము మంచి పనులు చేస్తున్నది కాబట్టే భగవంతుడు కూడా రాష్ట్రాన్ని ఆశీర్వదిస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా కరువును అనుభవించారు? మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వర్షాలు ఎలా పడుతున్నాయి? ఒక్క క్షణం తెలుగుదేశం పార్టీ వారు ఆలోచించుకోండి.

అధ్యక్షా, నిన్న సోషల్ వెల్ఫేర్ గురించి, రైతాంగం గురించి, రైతులకు కేంద్రప్రభుత్వము ఇద్దామనుకుంటున్న మేలును గురించి, ఎమ్ఎస్పి గురించి మాట్లాడుకున్నాము. రెండు మూడు ప్రధాన విషయముల గురించి ఈ రోజు నేను మాట్లాడతాను. మొదటిది ఇండస్ట్రీస్. అంతకు మునుపు చాలా వెనుకపడి ఉన్నటువంటి పారిశ్రామిక ప్రగతి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వేగము పుంజుకున్నది. మూడు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు కేవలం రూ.4,300 కోట్ల ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్మెంట్ వస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.12,000 కోట్ల ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్మెంట్ వచ్చింది. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ నాయకులలో ఏ ఒక్కరినైనా అడగండి. వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో ఏ ఒక్క జిల్లాలో అయినా, ఏ ఒక్క పరిశ్రమ అయినా క్రొత్తగా వచ్చిందా?

ఉ.10.50

ఒక్కటి. మచ్చుకు ఒక్కటి కూడా రాలేదు. కాగా, ఉన్నవి మూతపడ్డాయి. ఏవి దొరికితే వాటిని తెగ అమ్ముకున్నారు. కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్ మొదలుకొని, స్పిన్నింగ్ మిల్స్ వరకు ఏది దొరికితే దాన్ని అమ్మడం తప్ప, వారు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క కొత్త ఫ్యాక్టరీ అయినా వచ్చిందా అని అడుగుతున్నాను. నిజాంషుగర్ ఫ్యాక్టరీతో మొదలు పెట్టి, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, స్పిన్నింగ్ మిల్స్ ఎక్కడ వీలుంటే అక్కడ దాని అమ్మడమే.

అధ్యక్షా, ఈ రోజు ఎంత పారిశ్రామిక ప్రగతి ఉందంటే, ఆ పారిశ్రామిక ప్రగతితోపాటు, ఉద్యోగావకాశాలు కూడా ఎంతగానో పెరిగాయి. మచ్చుకు నెల్లూరు జిల్లాలో బూట్లు తయారుచేసే అప్పాచీ ఫ్యాక్టరీ వచ్చింది. 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది అది. విశాఖపట్టణం దగ్గర బ్రాండిక్స్ అని మరో టెక్స్టైల్ ఎస్ఇజెడ్ స్థాపించబడింది. ఇప్పటికే 1500 మందికి ఎంప్లాయిమెంట్ వచ్చింది.

ఇంకా అనేక రంగాల్లో ఈ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించింది. ఈ రాష్ట్రం మామూలుగా కొంత సిమెంట్ పరిశ్రమకు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు, బయో టెక్నాలజీకి పేరెన్నిక గన్నది. ఈ రంగాల్లో మరింత

పెరుగుదల కనపడుతోంది. ప్రతి సిమెంట్ ఫ్యాక్టరీ యొక్క కెపాసిటీ రెట్టింపు చేస్తున్నారు. ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీలో బాగా ఎక్కువగా గ్రోత్ కనపడుతున్నది. విశాఖపట్టణంలో స్టీల్ ప్లాంటుకు సంబంధించి ఎక్స్‌ప్యాన్షన్ ప్రోగ్రామ్ మొదలయింది. హెచ్‌పిసిఎల్ రిఫైనరీ మొదలు పెట్టారు. కాకినాడలో మరో రిఫైనరీ తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. విశాఖపట్టణంలోని స్టీల్ ప్లాంట్ రావాలాంట్ ఆ రోజుల్లో దాదాపు 22 మంది అశువులు బాసారు. ఉద్యమాలు చేస్తేనే వచ్చింది. ఈవేళ ఏ విధమైన ఉద్యమం లేకుండా కడపలో బ్రాహ్మిణీ స్టీల్ కన్‌స్ట్రక్షన్ మొదలయిందనే విషయం మనవి చేస్తున్నాను......

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం)

కన్‌స్ట్రక్షన్ మొదలయింది అధ్యక్షా. ఎందుకూ కొరగాని భూమిని ఇస్తే, అదేదో మేము తప్పు చేశామన్నట్టుగా ఆ భూమి గురించి ఎంతెంత పెద్ద పెద్ద వార్తలు వచ్చాయి అధ్యక్షా? వార్తా పత్రికల నుండి అవే. నెమళ్లు నాట్యం చేస్తున్నాయంట అక్కడ . జలపాతాలు ఉన్నాయంట. సెలయేర్లు ఉన్నాయంట.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు నవ్వసాగారు)

జింకలు అయితే విపరీతంగా ఉన్నాయంట అక్కడ. నేను రాష్ట్రానికి సంబంధించి ప్రతిపక్ష నాయకులందర్నీ దయచేసి మీరు అక్కడకు వెళ్లి జింకల్ని అయినా చూసి రండి, నెమళ్లు అయినా చూసి పరవశించండి అని పంపితే, ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన నాయకులందరూ పోయారు. కాని అధ్యక్షా, పోయిన వాళ్లతో పోరాడి, నాగం జనార్దన రెడ్డిగారు ఏ విధంగా వ్యవహరించాడు అనే విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. అధ్యక్షా, ఏదో ఒక విధంగా వారికి నిజాలు బయటకు రాకూడదు. ఏదో ఒక విధంగా అసత్యాలతోనే బ్రతికిపోవాలనే ప్రయత్నం చేస్తున్నారు.....

(ఈ దశలో డా.ఎన్.. జనార్దన రెడ్డి సభలోకి ప్రవేశించారు. సభలో నవ్వులు )

డా. ఎన్. జనార్దన రెడ్డి : సార్, పాయింటాఫ్ ఆర్డర్. ముఖ్యమంత్రిగారు నా పేరు తీశారు....

(జైలు జైలు అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు అనసాగారు)

MR.SPEAKER : You please make a note of that. You will be given an opportunity. ముఖ్యమంత్రిగారి స్పీచ్ అయిన తర్వాత నేను ఇస్తాను. దయచేసి కూర్చోండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, నేను అసత్యాలు చెపుతున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నాకు వినిపించింది.

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : జనార్దనరెడ్డి, నేనూ ఏమి అనలేదు కూర్చో . అధ్యక్షా, లిస్టు అంతా చదివితే, టైమ్ సరిపోదు. ఆటోమొబైల్ రంగంలో నిజమే అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా, కొంత ప్రయత్నం చేశారు. వోక్స్ వ్యాగన్ కార్ల ఫ్యాక్టరీ తెచ్చేందుకు. ఆ ప్రయత్నాన్ని మేము కొనసాగించాము. ఆ కంపెనీకి సంబంధించి భారతదేశ ప్రతినిధి, he turned out to be a fraud. దాని వల్ల వోక్స్ వ్యాగన్ రాకపోయినా, స్థానికంగా ఓ మంచి పారిశ్రామిక వేత్త, బాగా ఎదుగుతున్న పారిశ్రామిక వేత్త ఈవేళ

ఎంఎల్ఆర్ మోటార్స్ అనే పేరుతో మెదక్ జిల్లాలో కార్లు తయారుచేసే ఫ్యాక్టరీ నిర్మాణం కూడా మొదలు పెట్టారు. అట్లాగే, అధ్యక్షా, ఆటోమొబైల్ రంగంలో మరో కంపెనీ, which is going to be a world class కంపెనీ నెల్లూరులో దీనికి సంబంధించిన ఆపరేషన్స్ మొదలు పెట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆల్‌రెడీ వారికి ల్యాండ్ కూడా అలాట్ చేయడం జరిగింది. ఎ.జి. గ్లాస్ ఫ్యాక్టరీ, పెల్‌కింటన్ అనే ఆటోమొబైల్ కంపెనీలు వచ్చాయి. అలా చాలా ఉన్నాయి. అవన్నీ చదివితే టైమ్ సరిపోదు....

శ్రీ జి. కిషన్ రెడ్డి : మాకు ఆ లిస్టు సర్క్యులేట్ చేయండి...

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రంగాలకు సంబంధించి టోటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ వరకే చదివి వినిపిస్తాను. ఆన్ గోయింగ్ కాని, లేకపోతే పైప్‌లైన్‌లో ఉన్నవి కాని చెపుతాను. వాళ్ల మాదిరిగా ఇంతకు ముందు పార్టనర్‌షిప్ సమ్మిట్లుగా కాదు మాఫి, ఆటోమొబైల్ సెక్టార్‌లో రూ. 4650 కోట్లు ఇన్‌వెస్టుమెంట్, సెమీ కండక్టింగ్ అండ్ సోలార్ ఎనర్జీ రంగంలో రూ. 450 కోట్లు, పెట్రో కెమికల్స్ రంగంలో రూ.35 వేల కోట్లు, టెక్స్‌టైల్స్ అండ్ స్పిన్నింగ్ మిల్స్ రంగంలో రూ. 10,900 కోట్లు, ఫార్మాస్యూటికల్ రంగంలో రూ. 1750 కోట్లు, బయో టెక్నాలజీ రంగంలో రూ. 675 కోట్లు, స్టీల్ రంగంలో రూ. 17,700 కోట్లు, పేపర్ రంగంలో రూ. 5200 కోట్లు, సిమెంట్ రంగంలో రూ. 8400 కోట్లు. పవర్ ప్రాజక్టుల విషయానికి వస్తే అధ్యక్షా, రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని పవర్ జనరేషన్ స్టేషన్ల ఉత్పత్తి సామర్థ్యం కలిపితే 13 వేల మె. వా. ఉంటుంది అనుకుంటా. ఈరోజు పైప్‌లైన్‌లో ఉన్నవి, అంటే 11వ పంచవర్ష ప్రణాళికలో మొదలుపెట్టినవి, పెట్టబోతున్నవి ఇవన్నీ కలిపితే అంత కంటే ఎక్కువగా ఉన్నాయి. 15 వేల మె. వా. ఉత్పత్తికి చేరుకుంటుంది. ఇందులో జెన్‌కో చాలా అగ్రభాగంలో ఉంది. అధ్యక్షా, దాదాపు 60 వేల కోట్ల రూ.ల ఇన్వెస్టుమెంట్ పవర్ సెక్టార్‌లో రాబోతున్నది. వస్తున్నది. బయో డీజల్ రంగంలో మరో వేయి కోట్ల రూ.లు, ఫుట్ వేర్‌లో మరో వేయి కోట్ల రూ.లు, జెమ్స్ అండ్ జ్యువలరీ రంగంలో రూ. 300 కోట్లు నేచరల్ గ్యాస్, కె.జి. బ్యాసిన్‌లో రూ. 32 వేల కోట్లు, ఈ విధంగా దాదాపు లక్షా, 79 వేల కోట్ల రూ.లు ఇన్వెస్టుమెంటు పెట్టడం జరుగుతోంది. అంతకు మించి ఉద్యోగావకాశాలు. మూడు లక్షల మందికి ఉద్యోగావకాశాలు వచ్చేంత ఇన్వెస్టుమెంటు కనపడుతున్నది అధ్యక్షా.

అధ్యక్షా, ఇక పరిశ్రమల విషయానికి వస్తే, కేంద్రంలో యు.పి.ఏ. అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎస్ఇజెడ్‌ల పాలసీనీ అనౌన్స్ చేసింది. ఈ పాలసీని మీరు ఒకసారి గమనించండి. అంతకు ముందు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ఉత్తరాంచల్, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలకే బాగా ఎక్కువగా సేల్స్ ట్యాక్స్ గాని, ఇన్‌కమ్ ట్యాక్స్ గాని, ఎక్సైజ్ డ్యూటీ వంటి రాయితీలు గా ఇప్పించి, అక్కడ పరిశ్రమలు పెట్టుకోవడానికి బాగా ఎక్కువ అవకాశాలు కేంద్రం కల్పించింది కాబట్టే, మన రాష్ట్రంలో పెట్టాలనుకున్న వారు కూడా అక్కడకు తరలి వెళ్లిపోయే పరిస్థితి.

ఉ.11 .00

మరీ ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్‌కు సంబంధించి బల్క్ డ్రగ్స్ అయితేనేమి ఫార్ములేషన్స్ అయితేనేమి చాలామందిఅక్కడకు వెళ్లడం జరిగింది . మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదట ఆ విధంగా కేవలం రెండు మూడు కొండప్రాంతాలకు సంబంధించి , దేశంలో ఉత్తరాంచల్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలకు ఏవిధంగా ఇన్సెంటివ్స్ ఇస్తున్నారో, మా రాష్ట్రంలో అంతకంటే

వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి . ఇంత పెద్ద రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో తెలంగాణా, రాయలసీమ, కోస్తాంధ్ర ఈ మూడుప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలు హిల్‌స్టేషన్స్‌లో ఎంత వైశాల్యంలో ఉన్నాయో, అంత వైశాల్యం కలిగిన వెనుకబడినప్రాంతాలు మాకూ ఉన్నాయి, ఇక్కడ కూడా అటువంటి ఇన్సెంటివ్స్ ఇప్పించాలి. లేకపోతే, లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్స్అయినాపెట్టి , వాళ్లకు ఇంతకుముందు గత 5 సంవత్సరాలుగా ఇస్తున్న ఇన్సెంటివ్స్ ఎక్స్‌టెండ్ చేయండి అని కూడా అడిగాము . ఒకసారి ఇచ్చిన ఇన్సెంటివ్స్ ఆపడం రాజకీయంగా కొంత కష్టమైనపని కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ ఎస్ఇజడ్‌ల పాలసీ తీసుకుని వస్తున్నాము దీనివలన ఎస్ఇజడ్‌లలో పెట్టేపరిశ్రమలకు అన్నిరకాలుగా హిల్ స్టేషన్స్‌కు ఏ రకంగా రాయితీలిస్తామో అన్నీఇచ్చి, సేల్స్‌ట్యాక్స్ , ఎక్సయిజ్, ఇన్‌కం ట్యాక్స్ బెనిఫిట్స్ ఇస్తాము, వీటిని మీరు అనుకూలంగా వాడుకోవాలని కేంద్రప్రభుత్వం అన్నారు . ఈపాలసీ కొత్తదికాదు . ఇంతకుముందు ఎండిఏ ప్రభుత్వం ఉన్నపుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడుగారు కూడా ఇది కావాలని కేంద్రానికి ఉత్తరాలు రాశారు .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి ః ఎస్ఇజడ్‌లను రియల్ ఎస్టేట్స్‌గా మేము ఇవ్వలేదు . మీరే ఇచ్చారు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః వస్తున్నాను . అధ్యక్షా, అంతకుముందేచంద్రబాబు నాయుడుగారు కూడా కేంద్రానికి ఉత్తరాలురాశారు . ఎస్ఇజడ్‌పాలసీని బాగా లిబరలైజ్డు పాలసీగా తేవాలని చేశారు . ఆరోజు ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం చేయలేదు . తరువాత అధికారంలోకి వచ్చిన యుపిఏ ప్రభుత్వం ఎస్ఇజడ్‌పాలసీ తెచ్చింది . ఫారిన్ ఎక్స్చేంజ్ రూపంలో కూడా ఇచ్చింది . ఏదన్నా మీరు ఎక్స్చేంజ్ చేసుకుంటే, ఆ మేరకు ఎక్స్‌పోర్ట్ చేసుకుంటే, ఆ మేరకు ఇబ్బంది లేనివిధంగా ఎస్ఇజడ్‌లను తీసుకునిరావడం జరిగింది . కావాలని వారూ అడిగారు, మేము అడిగాము . వచ్చినాయి . మేముచేసినవి అన్ని వున్నాయి కాబట్టి, ఇదే అధికారులు మీరు ఉన్నపుడు కూడా ఉన్నారు . కాని మీకు ఇన్ని రాలేదు ఎందుకంటే మీరు ఇవి చేయలేదు కాబట్టి .

( అంతరాయం )

అప్పుడు పంపడానికి మీ దగ్గర ఏమీ లేవు . ఎస్ఇజడ్ లలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అంటారు . ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి అవకాశమే లేదు . కారణం ఏమిటంటే ఎస్ఇజడ్ భూములు అమ్ముకోడానికి లేదు . Lands can be given only on lease. We can take the horse to the water, but we cannot make it drink.. 30 సంవత్సరాలు లీజుకు మటుకు ఇవ్వగలుగుతాము . భూమి అమ్మడానికి అవకాశం లేకపోతే, అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం అని మీరు అంటుంటే ఇది నిన్న కూడా చెప్పాను . నిద్రపోయే వాడిని లేపవచ్చు , నిద్ర నటిస్తున్న వాడిని ఏమిచేస్తాము ?

డా . ఎన్ జనార్ధన రెడ్డి ః సార్, ఆ ఫైల్స్ తెచ్చి మీ ముందు పెట్టమనండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః విషయాలు తెలిసి ప్రతిరోజూ బోగస్ ప్రచారానికి పూనుకున్నవాళ్లకు ఏమిచెప్పాలి ?

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డిగారూ, ముఖ్యమంత్రిగారు మాట్లాడే సమయంలో వెంకట రెడ్డిగారు అడిగారు . He said without any interruptions at the earliest అని చెప్పారు. Kindly facilitate that.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మనకున్న ప్రాధాన్యతలు we have got a big coast line. 970 కిలోమీటర్ల కోస్టల్ లైన్ ఉంది . ఇంత పెద్ద కోస్టల్ లైన్ ఉన్నపుడు Andhra Pradaesh can become a real good industrial hub for all exports. ఎంత ఎక్స్‌పోర్ట్ చేసుకోడానికయినా అన్నిరకాలుగాను అవకాశం ఉంది . అందుకే ఈరోజు అక్కడ ఎక్కువ ఇండస్ట్రీస్ వస్తున్నాయి . దయచేసి గమనించాలి . కాకినాడ విశాఖపట్టణం మధ్యలో అదృష్టవశాత్తు అక్కడ కెజి బేసిన్‌లో మంచి గ్యాస్ వచ్చింది . మరొక 6 మాసాలలో ఆ గ్యాస్ మొదటిసారిగా రిలయన్స్ నుండి వెలికి కూడా వస్తుంది . దీనివలన ఎంత ఎడ్వాంటేజ్ వస్తుందో దయచేసి గమనించమని కోరుతున్నాను . As on today for the past 3- 4 years, మన రాష్ట్రానికి సంబంధించి గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్టులు ఉన్నా కావలసిన పవర్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితులలో లేము . మరొక ఆరు మాసాలలో రిలయన్స్ నుండి గ్యాస్ బయటకు వస్తుంది . ఇప్పుడు ఉన్న స్టాండర్డ్ ఎసెట్సన్నీ ఫ్యాక్టరీలు,పవర్ జనరేషన్ స్టేషన్స్ కట్టి కూడా పవర్ జనరేట్ చేయకుండా ఉన్న వాటికన్నింటికీ కూడా వెనువెంటనే వీటికి సంబంధించి ఉత్పత్తి ప్రారంభం కావడానికి అవకాశం ఉంటుంది . ఈ రోజు పవర్ డెఫిసిట్ స్టేట్‌గా వున్నాము . ఈ సంవత్సరం జూలై, ఆగష్టు వరకు Andhra Pradesh is going to become power surplus state అనే విషయం మనవిచేస్తున్నాను . మరొక రెండుమూడు సంవత్సరాలలో అంతకుముందుచెప్పిన ఈ పవర్ స్టేషన్స్ పూర్తయితే, జనరేట్ అయ్యే పవర్ ఎవరూ కొనకపోతే ఏ రకంగా ఇబ్బంది పడాలా అని ఆలోచన చేయాల్సి వస్తుంది . లేకపోతే మనం అనుకున్నపరిశ్రమలు ఏ కొంచెం తక్కువ వచ్చినా కూడా పవర్ ఉండిపోతుందని ఆలోచన చేయాల్సివస్తుంది . అంత ఎక్కువగా పవర్ ఉత్పత్తి చేయగలుగుతాము . ఇవన్నీ పైప్‌లైన్లలో వున్నాయి. ప్రాజెక్టులు కనస్ట్రక్షన్ జరుగుతున్నాయి . వచ్చే సంవత్సరం కాకతీయ పవర్ ప్లాంటు ఉత్పత్తి వస్తుంది . అంటే 2008-09మార్చి లోపల వస్తుంది. ముద్దనూరులో మరొక 240 ఎంవి పవర్ స్టేషన్ వచ్చే మార్చిలోపల వస్తుంది . విజయవాడలో మరొక 500 ఎంవిపవర్ స్టేషన్ వచ్చే మార్చిలోపల వచ్చేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పైన కాన్‌సన్‌ట్రేట్ చేశాము . పరిశ్రమలకు సంబంధించి బాగా మంచి అవకాశాలు వస్తున్నాయి . విశాఖ- కాకినాడ మధ్యలో ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటుచేసి బిసిపిఆర్ ఆయిల్ సెక్టారును , రిఫైనరీకి సంబంధించి ప్రత్యేకమైన ఎకనామిక్ జోన్ వచ్చే విధంగా కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. నెల్లూరు కేంద్రంగా పెట్టుకుని అక్కడ కూడా బాగా పరిశ్రమలు వస్తున్నాయి. కారణం ఏమిటంటే, కృష్ణపట్నం పోర్ట్ ప్రొడక్షన్‌లోకి వస్తుంది. నెల్లూరుకు మరొక ఎడ్వాంటేజ్‌పక్కనే ఉన్న చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు . ఎక్కడయినా గ్రోత్ రావాలంటే పోర్టులు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఉండాలి . ఈ రెండు లేకపోతే చాలారకాలుగా పెరుగుదల ఉండదనే ఉద్దేశ్యంతో ఈ రోజు విశాఖపట్టణంలో మరొక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాము . చాలా త్వరగా మరొక 6 మాసాలలో దీనికి కావలసిన ఫార్మాలిటీస్ పూర్తిచేసుకునే ప్రయత్నంలో వున్నాము . ఈ రోజు హైదరాబాద్ ఇటర్నేషనల్ ఎయిర్‌పోర్టువచ్చేనెల 16 నుండి ఆపరేషన్స్ ప్రారంభిస్తుంది . ఒక ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వచ్చిందంటే విపరీతమైన ఎకనామిక్ గ్రోత్ వస్తుంది .బెంగుళూరు ఇటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మార్చినెలలో రాబోతున్నది .

బెంగుళూరులో వచ్చే ఇటర్నేషనల్ ఎయిర్‌పోర్టును మనం ఏ విధంగా లివరేజ్ చేసుకోవాలనేదానికి ప్రయత్నం చేస్తున్నాము .

ఉ.11.10

బెంగుళూరులో వచ్చే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మన బోర్డరుకు, మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా అనంతపురం జిల్లా, ఆ జిల్లాకు అత్యంత సమీపంలో వుంది. our border is hardly about 60 K.M. from the International Airport. మీకందరికీ చాలా మటుకు ఐడియా వుంటుందనుకుంటున్నాను. బెంగుళూరుకు అవతల హోసూరు అనే ఇండస్ట్రియల్ సిటీ వుంది. అది తమిళనాడులో వున్నా బెంగుళూరుకు దగ్గరగా వుంది కాబట్టి బాగా పెరిగింది. ఈవాళ అనంతపురం జిల్లాలో కర్నాటక బోర్డరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు బాగా దగ్గరగా వస్తోంది కాబట్టి, International Airport is coming towards on the Northern side of the city and it is very clear to us. దానిని బాగా యుటిలైజ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ ఒక సైన్స్ సిటీని తెప్పించే ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ ఇండస్ట్రియల్ సిటీస్ కాని, ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ జోన్స్ వంటివి ఏమైనా ఏర్పాటు చేయగలిగితే, అనంతపురం బాగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి, అక్కడ పెద్దగా సేద్యపు నీటి రంగంలో ఎంత చేసినా అవకాశాలు అంతంత మాత్రంగానే వుంటున్నాయి కాబట్టి, పరిశ్రమల రంగంలో అక్కడ ఇంప్రూవ్ చేయగలిగితే ఆ జిల్లాకు శాశ్వత ప్రయోజనాలు చేయగలిగిన వారం అవుతాము. కాబట్టి ఎక్కడెక్కడ ఏ విధంగా ప్రయత్నాలు చేయగలుగుతామో అక్కడ ఆ విధంగా చేస్తాము.

Hyderabad is the major growth center. Vishkapatnam is the major growth center. Nellore will be a major growth center. ఈ 3 సెంటర్లుతోపాటు ఎంతో కొంత అనంతపురం జిల్లాను కూడా ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఈనాడు మనకున్న లార్జ్ కోస్ట్ లైన్‌ను బేస్ చేసుకుని, విజయనగరం తప్ప ప్రతి కోస్తా జిల్లాలోను, ఒక సీ పోర్టు తీసుకొచ్చి, నిజాంపట్నం, ఓడరేవు, మచిలీపట్నం, నర్సాపురం – ఈ 4 చోట్లా, శ్రీకాకుళం జిల్లాలో మరొక సీ పోర్టు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఏదో ఒక విధంగా మన లాంటి మంచి ఎకానమీలో పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తిని రెట్టింపు చేసుకోగలిగితే, బాగా మంచి ఉద్యోగ అవకాశాలు కలగడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రం మరింత ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. వీటి గురించి మేము చేస్తున్న ప్రయత్నాలను సభ ముందు వుంచుతున్నాను.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యొక్క అవసరాన్ని గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. హ్యూమన్ టాలెంట్ కూడా చాలా ముఖ్యమైన వనరు. మనకు వున్న నాచురల్ రిసోర్సెస్ చాలా తక్కువ. దేశం మొత్తం మీద చూసుకుంటే, ప్రపంచ జనాభాలో 17 శాతం మన దేశ జనాభా వుంది. కాని భూ విస్తీర్ణంలో 2 శాతం మాత్రమే భారత దేశానికి వుంది. నాచురల్ రిసోర్సెస్ పైన ఆధారపడి మన ఎకానమీని లిబరలైజ్ చేసుకోవడం ఇప్పటికైనా మంచిది కాదు. మనకున్న అత్యంత గొప్ప సంపద హ్యూమన్ రిసోర్సెస్. దానిని ఎంత త్వరగా అభివృద్ధి చేసుకోగలిగితే అంత గొప్పగా ప్రయోజనాలు వుంటాయని అనుకోవడంలో తప్పు లేదు.

అందుకే ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.310 కోట్లను ప్రత్యేకంగా ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ కోసం, ఎంప్లాయ్‌మెంట్‌ను పెంపొందించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసాము. అంటే ఎక్కువ ఉద్యోగ అవకాశాలను పెంపొందింప జేసే చిన్న, పెద్ద, రకాలైన 3 నెలల, 6 నెలల ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసి, ఆ ట్రైనింగ్

పీరియడ్‌లో స్టయిపెండ్‌ను ఇప్పించే ప్రయత్నం కూడా చేస్తున్నాము. అధ్యక్షా, ఈవాళ వీలుంటే అన్ని జిల్లాలకూ ఒక ఎయిర్‌పోర్టును పెట్టించే ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రతి జిల్లాలో ఒక ఎయిర్‌పోర్టు వుండాలి, ప్రతి కోస్తా జిల్లాలో ఎయిపోర్టు వుండాలి.

శ్రీ కె.సుబ్బారాయుడు : ప్రతి గ్రామానికి ఆర్‌టిసి బస్సు కూడా వుండాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : బాగానే జోక్ వేసావయ్యా, కూర్చో. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు ఫోర్ లైన్ కనెక్టివిటీ వుండాలి, ప్రతి జిల్లాలోనూ మంచి హెల్త్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ వుండాలి. ప్రైవేటు పార్టిసిపేషన్‌తో మనం ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నాము కదా. ఆ ఆరోగ్యశ్రీ ఏర్పాటు వల్ల చాలా పెద్దగా ప్రైవేటు రంగంలో ఆసుపత్రులు రావడానికి అవకాశాలు వస్తున్నాయి. ఇప్పుడు మన దగ్గర గుండె ఆపరేషన్లు చేసే ఆసుపత్రులు ఎక్కడ వున్నాయి ? మన రాష్ట్రంలో కేవలం 4, 5 చోట్ల జరుగుతున్నాయి. అట్లా కాకుండా దాదాపు ప్రతి జిల్లాలోనూ గుండె ఆపరేషన్ చేయగలిగే ఆసుపత్రులు 1, 2 సంవత్సరాలలో రాబోతున్నాయి అనే దాంట్లో ఏ మాత్రమూ నాకు అనుమానం లేదు.

మానవ వనరులను పెంపొందింపజేయాలంటే మనకు యూనివర్సిటీలు కావాలి. బడ్జెట్‌లో మనం పెట్టుకున్న 3 యూనివర్సిటీలు – మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, కర్నూలు మాత్రమే కాకుండా కరీంనగర్‌లో కూడా చాలా డిమాండ్ వుంది, నెల్లూరు జిల్లాలో డిమాండ్ వుంది. వీలుంటే ప్రతి జిల్లాకూ ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నాము. మానవ వనరులు ఎంత త్వరగా అభివృద్ధి చేసుకోగలిగితే మన ఆర్థిక పరిస్థితి అంత పెద్దగా మెరుగుపడుతుంది. మన రాష్ట్రంలో వుండే ప్రజలకు చెందిన ఆర్థికాభివృద్ధి కూడా మెరుగుపడుతుంది.

11వ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం ఒక టార్గెట్ ఇచ్చింది. ఈరోజు ఒకటవ తరగతిలో చేరిన పిల్లలు, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో కాని, మామూలు చదువులో కాని, యూనివర్సిటీ లెవెల్‌కు వెళుతున్నది కేవలం 8 శాతం మాత్రమే. ఇతర దేశాలలో 30 శాతమే కాదు, కొన్ని చోట్ల 50, 55 శాతం యూనివర్సిటీ చదువు చదవ గలుగుతున్నారు. 11వ ప్రణాళికలో యూనివర్సిటీ చదువు చదివే లెవెల్ 15 శాతానికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది మన కేంద్ర ప్రభుత్వం. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా చాలా ఎక్కువగా దానిని అనుసరించి అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఒక్క విషయం గమనించండి. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు రావడమన్నది మన కంటే చాలా సంవత్సరాల ముందే కర్నాటకలో మొదలైంది. మనకంటే చాలా సంవత్సరాల ముందే మహారాష్ట్రలో మొదలైంది. మన కంటే చాలా సంవత్సరాల ముందే తమిళనాడులో మొదలైంది. కాబట్టే అక్కడ ఇంజనీర్లు బాగా ఎక్కువగా తయారయ్యారు. దానివల్ల ఐ.టి. రంగం లాంటి రంగమో లేకపోతే పరిశ్రమలకు సంబంధించిన రంగంలోనో అక్కడ బాగా పెరుగుదల వచ్చింది. ఐ.టి. రంగానికి సంబంధించిన ఇతర దేశాల నుంచి వచ్చి మన హైదరాబాదులోనో, విశాఖపట్నంలోనో, లేక మరొక చోటనో ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేసుకుంటాము, సెంటర్లు ఏర్పాటు చేసుకుంటామని మల్టీ నేషనల్ కంపెనీలు అంటున్నాయంటే ఆంధ్రప్రదేశ్ అంటే ప్రత్యేకమైన ప్రేమో లేకపోతే మరొకటో అని నేను అనుకోవడం లేదు.

మన దగ్గర ఉన్న మానవ వనరుల శాఖ క్రింద ముఖ్యంగా జవహర్ నాలెడ్జ్ సెంటర్స్‌లాగా ఏర్పాటు చేసి అందులో last mile connectivity అని కాలేజీలలో చెప్పే చదువులకు, ఈ కంపెనీలకు అవసరమయిన నైపుణ్యానికి డిఫరెన్స్‌కి గ్యాప్ ఫిల్లింగ్‌కిగాను వందల కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడానికి వెనుకాడడం లేదు. ఏదో ఒకటి చేసి చదువుకొన్న పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. మిగిలిన మూడు ప్రక్క రాష్ట్రాలకన్నా ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలను పెట్టుకోవడానికి కొంత ఆలస్యం మనం చేసుకున్నాము. నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టడానికి ప్రయత్నం చేశారు. ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న వారు ఇదేదో తప్పులు చేస్తున్నట్లు సరస్వతికి విచారమని అన్నట్లు రకరకాలుగా మాట్లాడి కొంత వరకయినా ఆపారు. దాని వల్ల మరింత నాలుగు సంవత్సరాలు ఆలస్యం అయింది. ఏది ఏమైనా ఈరోజు విమర్శలు చేసేవారు దయచేసి గమనించాలి. మనం చేసే విమర్శల వల్ల పురోగతి అబివృద్ధి కొంత కుంటుపడిందనే బాధ ఉంది. మొత్తం మీద the share of manufacturing sector in this economy has to be gradually increased from the present జిడిపిలో ఇప్పుడున్న 15 శాతం నుండి మాన్యుఫాక్చరింగ్ సెంటర్స్‌లో ఐటి., ఇండస్ట్రీస్ అన్ని మాన్యుఫాక్చరింగ్ సెక్టార్స్‌లో 30 శాతం పెరగగలిగితే చాలా మంచిది. ఐటి రంగానికి సంబంధించి, ఎగుమతులు ఎలా ఉన్నాయో, ఒక్కసారి గమనించాలి 2003-04లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో మొత్తం ఐటి రంగానికి సంబంధించి ఎంప్లాయిమెంట్ 85,945 మందికి వచ్చింది 2003-04 సంవత్సరానికి సంబంధించి ఎగుమతి రు.5,025 కోట్లు, తరువాత ఏ విధంగా పెరిగిందో దయచేసి గమనించాలి. తరువాత సంవత్సరం 8,270 మందికి రు.12,521 కోట్లుకాగా, గత సంవత్సరం 2006-07వ సంవత్సరంలో రు.18,582 కోట్లు, ఈ సంవత్సరం రు.25 కోట్లు ఐ.టి, ఎగుమతులు రాష్ట్రంలో జరుగుతాయి.హైదరాబాద్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి క్యాపిటల్ చేసిన ఘనత మాదిఅని అంటారు. వారు అధికారంలో ఉన్నప్పుడు భారత దేశానికి సంబంధించిన మొత్తం ఐ.టి ఎక్స్‌పోర్ట్స్‌లో ఆంధ్రప్రదేశ్ భాగం 9 శాతం మాత్రమే.

( అంతరాయం )

భారతదేశానికి సంబంధించి మొత్తం ఐ.టి.ఎక్స్‌పోర్ట్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన ఎక్స్‌పోర్ట్ 9 శాతం మాత్రమే. మన జనాభా కూడా దాదాపు అంతే కదా అధ్యక్షా. 108 కోట్ల జనాభా దేశంలో ఉంటే మన జనాభా 8.3 కోట్లు ఉంటుంది. దాదాపు 8 శాతం మన జనాభా ఉంటే, తెలుగుదేశం పార్టీ ఈఅధికారంలో ఉన్న చివరి ంసంవత్సరంలో ఐ.టి ఎక్స్‌పోర్ట్ 9 శాతం అంటే దాదాపు యావరేజ్‌గా ఉంది. ఐ.టి ఎగుమతులు ఆ రోజు 9 శాతం, ఈరోజు 14 శాతానికి పెరిగింది

( అంతరాయం )

మాకు ఎక్కువ ప్రచారం చేసుకునే అలవాటు లేదు. ఏ మంచి పని చేసినా కూడా చెప్పుకునేది మాకు చేత కాదు. శాంతిభద్రతల గురించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చాలా చెడిపోయిందని రాష్ట్రం నాశనం అవుతోందని అన్నారు. విపరీతంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీవారు చంపుతున్నారని, ఎక్కడా కూడా మాకు రక్షణ లేదని అన్నారు. రకరకాలుగా మాట్లాడారు. ఈ రాష్ట్రానికి సంబంధించి శాంతి భద్రతల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలన్నీ కూడా ఆంధ్రప్రదేశ్‌ని మార్గదర్శకంగా చేసే ప్రయత్నం చేస్తున్నాయి.

నిజంగా ఇక్కడున్న ఏ ఒక్కరిని అయినా చెప్పమనండి. ఈ నాలుగు సంవత్సరాల్లో మావోయిస్ట్‌లు, నక్సలైట్లకు సంబంధించి తీవ్రవాద సమస్య తగ్గిందా, లేదా? ఏ ఒక్కరినయినా కాదుఅని చెప్పమనండి, చంద్రబాబునాయుడుగారిని కూడా చెప్పమనండి. ఆ రోజు ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఆఖరికి ముఖ్యమంత్రిని రక్షించుకునే పరిస్థితి లేకుండా ఉందా, లేదా చెప్పమనండి. ఈ రోజు తీవ్రవాద సమస్య బాగా తగ్గింది. Andhra Pradesh is taken as a model of every other State, అని చెప్పి కేంద్ర ప్రభుత్వం అంటోంది. కేంద్ర హోమ్ మినిస్టర్, ప్రధానమంత్రి చాలాసార్లు చెప్పారు. కారణం ఏమంటే, శాంతిభద్రతల పరిరక్షణలో ఈ ప్రభుత్వ యంత్రాంగం బాగా కృషి చేయగలిగింది. ఆ కృషికి ఫలితాలు వచ్చాయి కాబట్టి అలా అన్నారు. నక్సలైట్ల సమస్య కేవలం శాంతి భద్రతల సమస్య మాత్రమేఅని వ్యవహరించలేదు. ఇది శాంతిభద్రతల సమస్య, దానితోబాటు, సాంఘిక, ఆర్ధిక సమస్యఅనే విధంగా ప్రయత్నం చేశాము. ఒకవైపు శాంతిభద్రతలకు సంబంధించిన ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటూనే మరొకవైపు ఈ తీవ్రవాదానికి అనుకూలమైన గ్రామాలన్నింటిలో భూతద్ధం పెట్టి ఎవరెవరికి ఎంప్లాయిమెంట్ లేదో ఎవరెవరెవరికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించగలమో వారి లిస్ట్‌లు తయారుచేసి వారికి సంబంధించిన ప్రత్యేక ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇప్పించి ముఖ్యంగా, మూడు నెలలకు, ఆరు నెలలకు, సంవత్సరానికి అలా ట్రైనింగ్ ఇప్పించి డ్రైవర్స్, సెక్యూరిటీ గార్డ్స్, కానిస్టేబుల్స్, హోమ్‌గార్డ్స్ ఈ విధంగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసేవారిని తీసుకున్నాము. ఆడపిల్లలకు నర్సింగ్ కోర్స్ ట్రైనింగ్ ఇప్పించి నర్సులుగా తీసుకోవడం జరిగింది. ఇందాకే చెప్పాను ఎస్.ఇ.జడ్., క్రింద బ్రాండిక్స్‌అనే ఫ్యాక్టరీలో తీసుకోవడం జరుగుతోంది. అందులో ఆడపిల్లలను ఎక్కువగా ట్రైబల్ ఏరియాలోని పిల్లలను తీసుకొని ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాము.

( శ్రీ ఇ. దయాకరరావుగారు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో రెండు లక్షల చిల్లర ఉద్యోగాలిస్తామన్నారుఅని మాట్లాడసాగారు)

2 లక్షలేమి ఖర్మ. ఇంకా ఎక్కువే ఇప్పిస్తాము. సంవత్సరానికి 5 లక్షలు కాదు, 10 లక్షల ఉద్యోగాలు ఇప్పించే రోజులు వస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు ఎక్కువఅయి, అభ్యర్థులు దొరకని పరిస్థితి వస్తుందని తమ ద్వారా దయాకర్‌రావుగారికి చెబుతున్నాను.

( అంతరాయం )

నెల్లూరు ఎం.ఎల్.ఏ., నెలవల సుబ్రహ్మణ్యం గారిని అడగమనండి. వారు సభలో ఉన్నారు.

( సభలో నవ్వులు )

నేను సీరియస్‌గానే దయాకరరావుగారికి చెబుతున్నాను. దయాకరరావుగారి నియోజక వర్గం వారికి కావాలంటే ఉద్యోగాలు ఇప్పించండి

( నేను ఇప్పిస్తానని శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యంగారు చెప్పారు )

( అంతరాయం )

ప్రభుత్వం రంగంలో, ప్రైవేట్ రంగంలో ఇప్పిస్తున్నాము. దయాకరరావుగారి నియోజకవర్గం నుండి 100 మందిని పంపించమనండి. సుబ్రహ్మణ్యంగారు ఉద్యోగాలు ఇప్పిస్తారు. మొన్ననే రూరల్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ వారు చెబుతున్నారు. 'అపాచీ' షూ కంపెనీలో ఆ ప్రాంతం వారికి ఉద్యోగాలిస్తామని అంటే ఒక్కరు కూడా

కావాలనే మనుషులు లేకుండా ఉన్నారని  అన్నారు.  ఆ పరిస్థితి అన్ని చోట్లా రాబోతోంది.  ప్రభుత్వ రంగంలో ఏ మేరకు చేయగలమో  అన్నీ చేస్తున్నాము.  ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో చేస్తున్నాము.  ఒక్క ప్రైవేట్ రంగంలోనే చేసి చేతులు దులుపుకునే తత్త్వం మాది కాదు.  అందరికీ శాట్చురేషన్ అనే కాన్సెప్ట్ మాది.  వారు ఆ పేరు వినలేదు.  ఆ స్పెలింగ్ కూడా వారికి తెలియదు.

**ఉ.11.30**

అధ్యక్షా,  చాలా మంది నిరుద్యోగులు మారుమూల గ్రామాలలో బ్రతకలేకుండా వున్నవారిని  ఐడెంటిఫై చేసి బయటికి తీసుకొచ్చి వాళ్లకు గవర్నమెంటు ఖర్చుతో స్టైపెండ్ ఇప్పించి, భోజనాలు పెట్టించి ట్రైనింగ్ ఇప్పించాం. బయటికి రాలేని వారికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఏర్పాటు చేశాం. ఆ గ్రామాల్లో కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేశాం.   దానితో పాటు ఎఫెక్టివ్‌గా లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేశాం.  ఇవ్వాళ ఆంధ్ర ప్రదేశ్‌లో  తీవ్రవాద సమస్యను, నక్సలైట్లను దాదాపు పూర్తిగా కంట్రోల్  చేశామని   మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

ఎక్కడైనా మేం వున్నామనిపించుకోవటానికి ఏదో చిన్న ప్రయత్నం చేసి పోవటం తప్ప .......   మొన్న నెల్లూరు జిల్లాలో జనార్ధన రెడ్డి గారిపై ప్రయత్నం చేసినట్లు .....

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ ఇ.దయాకర్‌రావు గారిచే అంతరాయం )

పూర్తిగా సాఫ్ట్ టార్గెట్స్‌ను ఎంచుకొని, ఎక్కడా ఎవ్వరూ ఊహించని విధంగా, ఎవ్వరూ అనుమానం పడని చోట్ల వాళ్లు అటువంటి ప్రయత్నాలు చెయ్యాలి తప్ప తీవ్రవాద సమస్య కంట్రోల్‌లో లేదని చెప్పి   తెలుగుదేశం పార్టీకి చెందిన ఏ ఒక్క శాసనసభ్యుడూ మనస్సాక్షి వున్నట్లయితే చెప్పలేడు.  ఇక క్రాస్‌బార్డర్ టెర్రరిజంకు సంబంధించి ఈ మధ్య కాలంలో హైదరాబాదులోని మక్కామసీదు, లుంబినీపార్కు మరియు గోకుల్‌ఛాట్‌భాండార్‌లలో క్రాస్‌బార్డర్ టెర్రరిజం రిలేటెడ్ బాంబ్ బ్లాస్ట్స్ జరిగి చాలామంది చచ్చిపోయారు.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీకె.అచ్చన్నాయుడు చే అంతరాయం )

అధ్యక్షా, దురదృష్టవశాత్తూ ఇవ్వాళ ఈ మతఛాందసవాదులకు సంబంధించిన క్రాస్ బార్డర్‌టెర్రరిస్ట్స్ ఆర్గనైజేషన్స్.......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీరు రెస్పాండ్‌కాకండి .....   ఊరుకోండి ...... వదిలిపెట్టండి ......   వారి పాపాన వారిని వదిలేద్దాం ...... ఈ క్రాస్ బార్డర్ టెర్రరిజంలో ఈ మధ్య కాలంలో కనీసం ఒక కొత్త ఆర్గనైజేషన్ .....  ఐ థింక్  అల్‌ఖైదా అనుకుంటాను..... ..... they have grouped America, Israel and India together ..... ఇండియాను అనవసరంగా టార్గెట్ చేసుకున్నారు కారణం లేకుండా.  వారికున్న ఆలోచనల గురించి చెప్పటానికి I am not an expert in External Affairs.....   ఇతర దేశాలకు  సంబంధించిన సంబంధ బాంధవ్యాల గురించి నాకు పెద్దగా తెలియదు కాని వాటితో పాటు ఇండియాను కూడా అటువంటి ఈ ఆర్గనైజేషన్ టార్గెట్ చేసుకున్నది. ఏదోవిధంగా  అక్కడక్కడ అరాచకాలు సృష్టించటం వారి  మోటోగా పెట్టుకున్నారు. ఫలితమే ఇక్కడ జరిగిన బాంబ్ బ్లాస్ట్స్ మరియు బాంబే ప్రాంతంలో మలేగావ్ అనేచోట, బాంబేలో మరో చోట లేదా ఆజ్మీర్‌లో మరో చోట ....      ఆ విధంగా అక్కడక్కడా జరుగుతున్నాయి.      ఇలాంటి వాటి విషయంలోఇంతకుముందు మనం వాటికి సంబంధించి preparedness అంతబాగాలేదు.  కాబట్టి దానికి

ప్రత్యేకంగా అక్టోపస్ అని ఒక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశాం . మొత్తం మన పోలీసు వ్యవస్థలో పోలీసు రిక్రూట్‌మెంట్ right from basic policing కూడా ఎక్కువ చేసుకోవలసిన అవసరముంది. అప్పుడెప్పుడో 40, 50 సంవత్సరాల క్రితం వున్న స్ట్రెంగ్త్ ఇప్పటికీ అట్లాగేవుంది. పెద్దగా పెరగలేదు. జనాభాకు సరిపడా పెరగలేదు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పోలీసుల కొరత వుందని సీరియస్‌గా అధ్యయనం చేసి ఈ రాష్ట్రంలో ఆక్టోపస్ అనేసంస్థ తోపాటు 37 వేల మంది పోలీసులను రిక్రూట్‌మెంట్ చేసుకోవాలని నిర్ణయించాం. ఈ మూడు సంవత్సరాల్లో దానికి సంబంధించిన ప్రక్రియ కూడా మొదలైంది. మొదటి సంవత్సరంలో పదివేల మంది రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరుగుతోంది. మరొక ఏడువేల మంది హొంగార్డ్స్‌నియామకం, అంతకుముందు రెండు సంవత్సరాల్లో మరొక 12 వేల మంది హొంగార్డ్స్ నియామకం జరిగింది. ఇంతపెద్దయెత్తున పోలీసు రిక్రూట్‌మెంట్ ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలోనే కాదు భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్ర చరిత్రలో కూడా లేదని మనవి చేస్తున్నాను. కనీసం బేసిక్‌పోలీసింగ్‌ను స్ట్రెంగ్తెన్ చేసుకుంటూ వస్తున్నాం. అధ్యక్షా, మనకు తెలుసు. ఎవరైనా కొత్తగా విదేశాల నుంచి కాని ఇతర రాష్ట్రాల నుంచి కాని టూరిస్టుగా రావాలన్నా లేక ఏదైనా పరిశ్రమ పెట్టాలన్నా ప్రధానంగా మంచి శాంతిభద్రతల పరిరక్షణ ఆ ప్రాంతంలొ వుందా లేదా అని చూస్తారు. శాంతిభద్రతలు లేకుంటే అక్కడికి వెళ్లటానికి భయపడతారు. శాంతిభద్రతల పరిరక్షణ లేకపోతే టూరిస్టులే రావటానికి భయపడతారు. అటువంటిది పరిశ్రమలు పెట్టటానికి ఎవరు ముందుకొస్తారు? దానిని దృష్టిలో పెట్టుకొని ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా శాంతిభద్రతల పరిరక్షణను స్ట్రెంగ్తెన్ చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఇక ఫ్యాక్షనిజం గురించి మాట్లాడవలసి వస్తే గడచిన 17 సంవత్సరాల చరిత్ర నా దగ్గరుంది. 1990 నుంచి మొదటి ఐదు సంవత్సరాలు ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. 90, 91,92,93,94 దాకా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వుంది. 1995 నుంచి 2004 వరకు అంటే మే 12,2004 దాకా తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది. 13.5.2004 నుంచి నేటి వరకు కాంగ్రెస్ అధికారంలో వుంది. అంటే ఆనాటి నుంచి 2007 చివరి వరకు మాట్లాడుతున్నాను. ఇప్పుడు 2008లో వున్నాము.ఐనా 2007 చివరి వరకు చెబుతాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నర సంవత్సరాల గురించి మాట్లాడుతున్నాను.1989 ఎండింగ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న 1990 నుంచి 1994 వరకు లెక్కేస్తే కాంగ్రెస్‌అధికారంలో వున్న ఐదు సంవత్సరాల్లో 390 పొలికల్ మర్డర్స్ జరిగితే అందులో తెలుగుదేశం వాళ్లు 132 మంది కాంగ్రెస్ వాళ్లు 192 మంది, మిగిలిన పార్టీల వాళ్లు 66 మంది చచ్చిపోయారు. ఆతరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నపది సంవత్సరాల కాలంలో మొత్తం బాధితుల సంఖ్య 965. అంటే కాంగ్రెస్ పాలనలో 390 అయితే అంతకు డబుల్ 780 అవుతుంది. పోనీ 800 లోపు అయినా ఫరవా లేదు కాని 965 మంది వున్నారు. అందులో తెలుగుదేశం వాళ్లు 421 మంది అయితే కాంగ్రెస్ వాళ్లు 443 మంది. మిగిలిన పార్టీవాళ్లు 101 మందిచచ్చిపోయారు. అధ్యక్షా, ఇక్కడ దయచేసి గమనించాలి..... అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు కాంగ్రెస్ వాళ్లే ఎక్కువగా చచ్చిపోయారు. తరువాత తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు కూడా కాంగ్రెస్ వాళ్లే ఎక్కువగా చచ్చిపోయారు.

ఉ.11.40

దాని తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది 2004 వ సంవత్సరంలో . ఈ మూడున్నర సంవత్సరాలలో 182 మంది చనిపోయారు. టోటల్‌గా సంఖ్య బాగా తగ్గింది . అంతకు ముందు పది సంవత్స రాలలో 965 మంది అంటే సంవత్సరానికి సగటున 96 మంది అయితే, ఈ మూడున్నర సంవత్సరాలలో 182 మంది చనిపోయారు అంటే సంవత్సరానికి సగటున 50 మంది చనిపోయారు. 2004 లో కాంగ్రెస్

వాళ్ల కంటే తెలుగుదేశం పార్టీ వాళ్లు కొంత ఎక్కువగా చనిపోయారు. 2004 లో తెలుగుదేశం పార్టీ వాళ్లు 36 మంది చనిపోతే కాంగ్రెస్ వాళ్లు 6 మంది చనిపోయారు.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ) ః ఒక్క అనంతపూర్ జిల్లాలోనే చనిపోయారు సార్.

డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి ః fine, I am sorry about it. ఎవరు చనిపోయినా, తెలుగుదేశం పార్టీ వాళ్లు చనిపోయినా మీకంటె తక్కువ బాధ పడం, ఆవిధంగా అస్సలు పొరపాటు పడవద్దు కేశవ్ . After all, maintenance of Law and Order is our responsibility. ఎవరు చనిపోయినా బాధ్యత మాదే. We know that, we are aware of it . తెలుగుదేశం పార్టీ వాళ్లు చనిపోతే ఎంకరేజ్ చేయడం గానీ మరొకటి గానీ కాదు.

శ్రీ పి. కేశవ్ ః చావులు తప్పవు కాబట్టి కేసులు రిజిస్టర్ అవుతున్నాయి గానీ, గృహ దహనాలు, దోపిడీలు, దొమ్మీలకు సంబంధించి కేసులు రిజిస్టర్ కావడం లేదు, అక్కడ క్రైమ్ కనబడకుండా పోతోంది సార్.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః 2005 వ సంవత్సరం వచ్చేసరికి తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు 24 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు 22 మంది చనిపోయారు. 2006 లో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు 32 మంది, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లు 23 మంది చనిపోయారు. 2007 లో తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు 13 మంది, కాంగ్రెస్ పార్టీ వాళ్లు 20 మంది చనిపోయారు. 2007 వచ్చే సరికి కాంగ్రెస్ వాళ్లే ఎక్కువగా చనిపోయారు.

శ్రీ ఇ. దయాకర్ రావు ః కాంగ్రెస్ వాళ్లు కాంగ్రెస్ వాళ్లే చంపుకున్నారా ఏంది?

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అలా అని కాదు . మొన్న మీ ప్రతిపక్షనాయకులు – మా వాళ్లను చంపుతున్నారు, మా వాళ్లను చంపుతున్నారని అన్నారు. అలా కాదయ్యా, ఏ ఒక్కరు చనిపోయినా మాకందరికీ బాధే. ఫ్యాక్షన్‌ను అణచివేయాలని ఓవరాల్‌గా ప్రయత్నం చేస్తున్నాం . కానీ beyond our means, ఎక్కడో ఒక చోట జరిగినపుడు దానికి సంబంధించి ప్రత్యేకమైన చర్యలు తీసుకుని మళ్లీ మళ్లీ అటువంటివి జరగకుండా కొంచెం గట్టి చర్యలు తీసుకుని ఫ్యాక్షన్‌ను అణచివేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పాం . ఒక విషయాన్ని గమనించమని కోరుతున్నాను అధ్యక్షా . 2004 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు ఎక్కువగా చనిపోయారు . 2005 లో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ లు రెండూ కూడా సమానంగా వున్నాయి, 2006 లో తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు 9 మంది ఎక్కువగా, 2007 లో కాంగ్రెస్ పార్టీ వాళ్లు 7 మంది ఎక్కువగా చనిపోయారు. ఆ విధంగా పార్టీల లెక్కన తీసుకున్నా కూడా మొత్తం మీద గడచిన 17 సంవత్సరాల లెక్క తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లు 708 మంది చనిపోతే, తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు 658 మంది చనిపోయారు. అంటే గడచిన 17 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ వాళ్ల కంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే 50 మంది ఎక్కువగా చనిపోయారు ఈ ఫ్యాక్షన్ మర్డర్స్‌లో . మిగిలిన వాళ్లు మరొక 171 మంది చనిపోయారు. కానీ అధ్యక్షా, ఒకటి గమనించమని కోరుతున్నాను. ఈ నాలుగు సంవత్సరాలలో టోటల్ నెంబర్ బాగా తగ్గింది. 2004 వ సంవత్సరంలో అంతకు ముందు తెలుగుదేశం పార్టీ పీరియడ్ ప్లస్ కాంగ్రెస్ పార్టీ పీరియడ్ కలిపితే మొత్తం 65 మంది, 2005 లో 46 , 2006 లో 55, 2007 లో 34

మంది చనిపోయారు, గడచిన 17 సంవత్సరాలలో lowest number of political murders were reported in the last year. ఆవిధంగా శాంతిభద్రతలకు సంబంధించి, మరీ ముఖ్యంగా ఫ్యాక్షన్‌కు సంబంధించి ....

శ్రీ ఇ. దయాకర్‌రావు : రిపోర్టులు కూడా కావాలి సార్ .

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి : మీ ప్రక్కన వున్న కేశవ్ మర్డర్ కేసులు రిజిస్టర్ అవుతున్నాయని ఒక వైపు చెబుతుంటే, మళ్లీ రిపోర్టులు కూడా కావాలంటే ఎలాగయ్యా? అధ్యక్షా, శాంతిభద్రతల పరిరక్షణ ఈ ప్రభుత్వానికి ఎంతో ప్రధానమైనది. ఇందులో ఏమాత్రం తేడా ఉండదు. Every thing and any thing.... to preserve Law & Order, మా ప్రభుత్వం అన్ని విధాలుగా , ప్రతి చోటా, ఎక్కడైనా ఒక చోట చిన్న వర్గానికి గానీ, పెద్ద వర్గానికి గానీ ఒక ప్రాంతానికి గానీ , మరొక ప్రాంతానికి గానీ ఎప్పుడు ఎటు వంటి ఇబ్బంది జరిగినా, నష్టం జరిగినా, కష్టం కలిగినా సవరించాలి, సరిజేయాలనే ఆలోచన ఏ ఒక్క రోజూ తక్కువ లేదు మాకు .

ఎప్పుడో 1985 లో రామారావుగారు 610 జీఓ ను ఇస్తే, దాన్ని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మటుకే అమలు చేస్తోందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ఎంతమంది ఎన్ని రకాలుగా మాట్లాడినా అమలు ఎప్పుడూ కాలేదు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని అమలు చేస్తోంది. ఇంతకు ముందు సభ్యులు అన్నట్లుగానో, లేకపోతే బయట మాట్లాడుకుంటున్నట్లుగానో హైదరాబాదు, రంగారెడ్డి జోనులో దాదాపు 30, 50 వేల మంది మిగతా ప్రాంతాల వారున్నారని లెక్కలు చెప్పారు, ఇది పూర్తిగా వాస్తవం కాదనే విషయం తేలిపో యింది. మొత్తం మీద మిగతా ప్రాంతాల వాళ్లు ఈ జోనులో వున్నది ఆరువేల మంది మాత్రమే. అందులో తెలంగాణా ప్రాంతానికి చెందిన వాళ్లు మూడు వేల మంది వున్నారు. నాన్ తెలంగాణాకు చెందిన వాళ్లు మరో మూడు వేలున్నారు. వాళ్లను కూడా పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం . చాలా మందికి ఆర్డర్స్ ఇష్యూ చేశారు, అమలవుతున్నాయి. మిగిలినది ఇంప్లిమెంటు చేయడానికి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అడ్మినిస్ట్రేటివ్ రీజన్స్‌ను చూసుకుని చేస్తాం . We are serious about removing any sort of pinpricks anywhere. In Presidential Order, Public Sector Undertakings have not been covered. But we have given a special Order asking all the Public Sector Undertakings should also be brought under the purview of Presidential Order. ఆవిధంగా చేయమని ఇన్‌ఫార్మల్‌గా గవర్నమెంటు ఆర్డర్ ఇచ్చాం . ఏ ప్రాంతానికైనా, ఏ ఒక్కరికైనా ఇబ్బంది పెట్టాలని మాకెందుకు ఉంటుంది అధ్యక్షా? అందరికీ కావలసిన న్యాయం జరగాలి, ఇందులో ఏమాత్రం వ్యత్యాసాలు ఉండకూడదని చాలా గట్టిగా అనుకుంటున్నాం .

ప్రాంతీయ అసమానతలు అనే అంశం ఈమధ్య కాలంలో ఒక చర్చనీయాంశంగా తయారైంది. మరీ ముఖ్యంగా ఇరిగేషన్ రంగంలో, విద్య, వైద్య, రూరల్ డెవలప్‌మెంట్ ఇటువంటి రంగాలలో వెనుకబడిన ప్రాంతా లకు సంబంధించి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టాలనే డిమాండ్లు చాలా ఎక్కువగా వున్నాయి. అందులో ప్రభుత్వానికి పూర్తిగా చిత్తశుద్ధి వుంది. అన్నిటికంటె ప్రధానంగా ఎక్కువగా ఖర్చు పెడుతున్న ఇరిగేషన్ రంగం చూస్తే, ఈ నాలుగు సంవత్సరాలలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరిగేషన్‌పై మేము పెట్టిన ఖర్చు దాదాపు రూ. 24,25వేలకోట్లు ఉంటుందేమో . అందులో దాదాపు 51 శాతం తెలంగాణా ప్రాంతంలోనే ఖర్చు పెట్టడం జరిగింది. మిగిలిన అన్ని రంగాలలో ఎక్కడ వెనుకబాటుతనం ఉంటే అక్కడ ఎక్కువ ఖర్చు

చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఇటువంటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావడానికి, రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలోనైనా వెనుకబాటు తనం ఉన్నా దాన్ని తీసేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఆ వెనుక బాటుతనం పోవడానికి ప్రత్యేకంగా కృషి చేయాలి, ప్రత్యేకంగా సొమ్ములు ఖర్చు పెట్టాలి, ప్రత్యేకంగా బడ్జెటు కేటాయింపులు చేయాలి. ఆవిధంగా కేటాయించడంలో మనం వెనక్కిపోవలసిన అవసరం, మరొక విధంగా ఆలోచన చేయడం చాలా తప్పవుతుంది. తెలంగాణా ప్రాంతంలో తక్కువ ఖర్చు జరుగుతోంది, తక్కువ ఖర్చు పెడుతున్నారు, తక్కువ అభివృద్ధి జరుగుతోందనే అనుమానం ఏ ఒక్కరికైనా వున్నా నేను ఈ సభ ముందే ప్రతిపాదిస్తున్నాను, ప్రధాన ప్రతిపక్షంతో సహా అన్ని రాజకీయ పార్టీలకు చెబుతున్నాను, ఒక Statutory Authority కావాలంటే వేయడానికి సిద్ధంగా వున్నాం , by way of Law, we can bring it to decide the backwardness of each of the districts or three different Regions of the State . జిల్లాల వారీగానైనా సరే లేదా రీజియన్ వారీగానైనా సరే, వెనుకబాటుతనానికి సంబంధించి ప్రతి సంవత్సరం లెక్కలు కట్టి, ఆ వెనకబాటుతనం పోవడానికి ప్రపోర్షనేటుగా ఎంత అధికంగా నిధులు కేటాయించాలో పరిశీలిద్దాం . రాష్ట్రానికి సంబంధించిన నిధుల kitty ఒకటి ఉంటుంది అధ్యక్షా . రాష్ట్రానికి సంబంధించి ఓవరాల్ నిధులలో , వెనుకబాటు ప్రాంతమైనా సరే, వెనుకబాటు జిల్లాలైనా సరే, ఆ వెనుకబాటు తనం పోగొట్టడానికి ప్రత్యేకంగా అదనంగా నిధులు ఆ రీజియన్‌కు కేటాయిద్దామా, లేకపోతే ఆ జిల్లాకు కేటాయిద్దా మా అన్నది డిసైడ్ చేయడానికి ........... ఆల్‌రెడీ మనకు ఫైనాన్స్ కమిషన్స్ వున్నాయి . ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ఒక ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసుకుంటుంది. వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేకమైన మేలు ఏవిధంగా చేయాలి, వెనుకబడిన రాష్ట్రాలకు సంబంధించి అదనంగా నిధులు ఏవిధంగా ఇవ్వాలి, వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసుకుని, ఆ ఫైనాన్స్ కమిషన్ ఆలోచన మేరకు చేస్తారు. ఈరోజు పదమూడవ ఫైనాన్స్ కమిషన్ పని చేస్తోంది. అలాగే పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్స్‌కు సంబంధించి సక్రమంగా నిధులు devolve అవుతున్నాయా లేదా, సరిగా చేరుతున్నాయా లేదా, ఎంత చేరుతున్నాయనే విషయాన్ని చూడడానికి ఫైనాన్స్ కమిషన్ ఒకటి ఉంటుంది రాష్ట్ర లెవల్‌లో .

ఉ. 11.50

అలాగే దీనికి సంబంధించిన స్టాచ్యుటరీ అథారిటీ టు డిసైడ్ అబౌట్ ది బ్యాక్‌వర్డ్‌నెస్ ముఖ్యంగా ప్రధానమైన రంగాలలో హ్యూమన్ రిసోర్సెస్ గురించి కాని సేద్యపు నీటి రంగం గురించి కాని , పరిశ్రమల గురించి కాని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి, బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు జరపాలనే విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి ఒక అథారిటీని ఏర్పాటు చేయడానికి మా ప్రభుత్వం తరపు నుండి ప్రతిపాదిస్తున్నాను. మిగిలిన అన్ని రాజకీయ పార్టీలకు ఒప్పుదల అయితే పూర్తిగా చేద్దామని ఉద్దేశ్యం ఉంది. దీని గురించి ప్రత్యేకంగా చెప్పమని కోరుతున్నాను.

శాంతిభద్రతలకు సంబంధించి ఆయేషా గురించి ప్రతిపక్ష నాయకులు మెన్షన్ చేశారు. అది చాలా బాధాకరం . దోషులెవరో తేల్చవలసిన అవసరం తప్పనిసరిగా ఉంది. దురదృష్టవశాత్తు దోషులు ఇంతవరకు బయట పడలేదు. దానికి సంబంధించిన కూపి లాగడంలో స్థానిక పోలీసు యంత్రాంగం విఫలం అయింది. కాబట్టి సిబిఐకి ఇచ్చే ఏర్పాటు చేశాము. దాని గురించి సిబిఐకి ఇవ్వమని అడిగామా అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు. ఈ ఆయేషా కేసును సిబిఐకి అప్పగించాలనే విషయం టిడిఎల్‌పి డిమాండ్ చేసింది. అది అవాస్తవమా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆయేషా కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేసింది.

టిడిఎల్పి కార్యదర్శి ఇ. దయాకర్‌రావు, నరేంద్రకుమార్, నరేందర్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావులు కలిసి ఆయేషా తల్లిదండ్రులతో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు జిల్లాల ప్రజలను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. ఆయేషా గురించి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని విమర్శించారు. తల్లిదండ్రులు, మీడియా, అన్ని ప్రజా సంఘాలు ఆయేషా హత్యపై ఆందోళన చేస్తున్నా, ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. మరో మూడు రోజులలో నిందితులను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తం చేస్తామని, శాసనసభను స్థంబింప చేస్తామని హెచ్చరించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిప్యూటి పోలీస్ కమీషనర్ రాజుకు టిడిఎల్పి వినతి పత్రం అందచేసింది. ఆయేషా హత్య కేసులో అందరికీ అనుమానాలున్నాయి. ఈ కేసులో మంత్రి బంధువు ఉన్నారు అనే ఆరోపణ ఉన్నందున ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆ కేసును వెంటనే సిబిఐకి అప్ప చెప్పాలి అని జనవరి 27న టిడిఎల్పి కార్యదర్శి దయాకర్‌రావు విజయవాడలో డిమాండ్, మరల పది రోజులకు సిబిఐకి అప్పగించిన తరువాత సిబిఐ విచారణలో ఏ మాత్రం నమ్మకం లేదని అన్నారు. విజయవాడ పోలీసు కమీషనర్ ఆనంద్ సమర్ధుడైన అధికారి, స్థానిక పోలీసులే దోషులను పట్టుకోవాలి. పది రోజుల తరువాత ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగు మహిళ అధ్యక్షులు రోజా డిమాండ్ – కేసును సిబిఐ విచారిస్తుందా? ఇక్కడి పోలీసులు విచారిస్తారా అనేది కాదు. వారం రోజుల తరువాత మరల రోజా విజయవాడలో కమీషనర్‌పై రాజకీయ ఒత్తిడులు ఉన్నందున దోషులను అరెస్టు చేయలేకపోతున్నారు. వారం రోజుల తరువాత మరల ........

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: ఆయేషా కేసును డీలింక్ చేయండి. ఆమె కేసు ఈ రూపంలో వద్దు.

DR.Y.S.RAJASEKHARA REDDY: I am not going into the merits of the case or any sort of it. జనరల్ లాఅండ్ ఆర్డర్ గురించి మెన్షన్ చేస్తున్నాను. ఎంత చిత్తశుద్ధితో ఉన్నామో గమనించండి. మా ఇంటెలిజెన్సు వాళ్లు చెప్పారు. వార్డెన్ ఇంటి పేరు కోనేరు అంట. మా మంత్రి కోనేరుకు బంధువు కాదు. ఆయన కులం కాదు. వారి ఇంటి పేరు కోనేరు. అందుకని కోనేరు రంగారావు మనవడికి సంబంధం ఉందని ఏవో కొన్ని వార్తాపత్రికలు, న్యూస్ ఛానల్సులో వచ్చింది. కోనేరు రంగారావుకి చిత్తశుద్ధి ఉంది కాబట్టి తన మనవడి పేరు వస్తేనే తనంత తాను పోలీసుల వారితో మాట్లాడి తన మనవడిని లై డిటెక్టర్ టెస్టుకు, డిఎన్ఎ టెస్టుకు పంపించే ఏర్పాటు చేశారు. చిత్తశుద్ధి ఉందంటారా, లేదంటారా? ఏదో ఒకటి పత్రికలలో, టివి ఛానల్సులో 24 గంటలు ఏదో ఒకటి వస్తూనే ఉంటాయి. ఇటువంటి కేసు సినీ ఆర్టిస్టు ప్రత్యూష కేసు వచ్చింది . ఆరోజు కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ప్రధాన నాయకుని కొడుకు పేరు వచ్చింది. అప్పుడు నేను ప్రతిపక్షంలో ఉన్నా ఒక్కసారైనా ఒక్క మాటైనా మాట్లాడానా? కొంత న్యాయం ఉండాలి. ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేయాలా? ఆయేషా తల్లిని ప్రతి చోటికి తీసుకువెళ్లి మీటింగు పెట్టవలసిన అవసరం ఏమి ఉంది? నిజామాబాద్‌లో, ఇంకొక చోట మీటింగు ఎందుకు? ప్రభుత్వం చేయవలసిన పని చేయలేదా? మరల ఆనంద్ ఇన్‌వెస్టిగేట్ చేయాలి. అతని మీద నమ్మకం ఉంది అంటారు. మరల సిబిఐ కావాలంటారు. సిబిఐ వేస్తే సిబిఐ వద్దంటారు. ఇంత కన్‌ఫ్యూజన్‌లో ఉంటే ఎలా? సిబిఐ అంటే క్రైయిమ్ బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ కాదు కాంగ్రెసు బ్యూరో ఆఫ్ ఇన్‌వెస్టిగేషన్ అని అంటున్నారు. సిబిఐ కంటే మంచి ఆర్గనైజేషన్ ఏదైనా ఉంటే చెప్పండి. దానితో ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: ఈ కేసు విషయం డీలింక్ చేయండి. దానిని 344 కింద ఇచ్చాము.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః మేము చిత్తశుద్ధి లేకుండా మాట్లాడుతున్నామా? మరో అంశం గురించి ప్రతిపక్ష నాయకులు చాలా మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అంతా అవినీతితో నిండి పోయింది. అవినీతిలో కూరుకుపోయింది. ఏ పని చేసినా అవినీతి కోసం, కమీషన్ను కోసం చేస్తారని అన్నారు. అవినీతి ఆరోపణలు ఎన్ని వచ్చినప్పటికీ సిబిఐ కాని జ్యుడిషియల్ ఎంక్వైరీకి కాని వెనుకంజ వేశామా? వోక్స్ వేగన్‌కు సంబంధించి సిబిఐతో ఎంక్వైరీ చేయించమంటే చేయించామా, లేదా? ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి 13 లేన్ల రోడ్డని, వెడల్పైన రోడ్డు వంకర టింకరగా ఉందని అ న్నారు. చింతకాయ తిరిగినట్టు తిరిగింది, చింతకాయలు అమ్ముకునే ఆమె కథ ఒకటి ఉంది. దాని గురించి చెబుతున్నాను. వంకర టింకర కాయలన్నదంట ఒకామె. వంకర టింకర తిరిగిందంటే సిబిఐ ఎంక్వైరీ వేశామా, లేదా?
మ 12.00

కానీ మీరేమి చేశారో దయచేసి ఆలోచించండి. ఏలేరు స్కాంకు సంబంధించిన విషయంలో అలిగేషన్స్ వస్తే, ఆ అలిగేషన్స్ పైన సోమశేఖర కమీషన్ ఏర్పాటైతే, ఆ కమీషన్‌తో ఎంక్వయిరీ కాకుండా వుండడానికి ఎంత అగచాట్లు పడ్డారు? ఎంత కష్టపడ్డారు? లేదు, లిక్కర్ స్కాంకు సంబంధించి మీ ప్రభుత్వంలో, మీ దగ్గర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనర్‌గా పని చేసిన ఆంజనేయ రెడ్డి గారు దాదాపు 700 కోట్ల రూపాయల స్కాం వుంది ఇందులో అని రిపోర్టు ఇస్తే, ఆ రిపోర్టు పైన ఏసిబి ఎంక్వయిరీ చేయించమని చెప్పిన కోర్టు, పోలీసు ఎంక్వయిరీ చేయించమని ఏసిబి ఇస్తే, దానిపైన సుప్రీం కోర్టు వరకూ పోయారు. ఇంతవరకూ that enquiry is not seeing the light of the day. ఎందుకు మీరు దాచిపెట్టుకోవలసి వస్తుంది? ఎందుకు మీరు సుప్రీంకోర్టును ఆశ్రయించవలసి వస్తుంది? ఎందుకు మీరు స్టే తీసుకొని రావలసి వస్తుంది? మీకు సంబంధించి disproportionate assets వున్నాయని ఎంక్వయిరీ ఆర్డర్ చేయించుకొని లక్ష్మీపార్వతి వస్తే దానిపైన మీరెందుకు స్టే తీసుకొని రావలసి వస్తుంది? మేము ఎప్పుడైనా ఒక్కదానిలో కూడా స్టేకు పోయామా? On the other hand, మీరు అడిగిన చోటల్లా, ఇంపార్టెంట్ అలిగేషన్స్ వచ్చిన చోటల్లా సిబిఐ ఎంక్వయిరీ గానీ, జ్యూడీషియల్ ఎంక్వయిరీ గానీ వేశామా,లేదా? ఎండోమెంట్స్‌కు సంబంధించి స్కాం ఏదో వుందంటే దానికి సంబంధించి జ్యూడీషియల్ ఎంక్వయిరీ వేశామా, లేదా? ఎప్పుడు వెనక్కు పోయామని నేను అడుగుతున్నాను. ఇరిగేషన్‌కు సంబంధించిన 41 ప్రాజెక్టుల సైట్స్‌లో బహిరంగ చర్చకు పెట్టాము. ఎక్కడైనా, ఏదైనా ఇర్రెగ్యులారిటీస్ వుంటే చెప్పండని, రుజువు చేయండని చెబితే ఒక్క చోట కూడా ఇర్రెగ్యులారిటీని రుజువు చేయలేకపోయినా ప్రతిరోజూ అరవడం మాత్రం, అరుస్తూనే వుంటారు. కేవలం గోబెల్స్ మీకు ఆరాధ్య దైవం. ఒక్క అబద్ధాన్ని పదిసార్లు, పదిరోజులు రోజూ మాట్లాడుతూ వుంటే, దానిని నిజమని నమ్ముతారని చెప్పి మీరు అనుకుంటున్నారు. ఇది ఏ మాత్రం హర్షించదగ్గది కాదండీ. మీరు అధికారంలో వున్నప్పుడు ఏ విధంగా, దేని కోసం మీరు పని చేశారో, మిగిలిన వారుకూడా అదే విధంగా పని చేస్తారని చెప్పి అనుకుంటే మేమేమి చేయాలి? అన్ని విధాలుగా రాష్ట్రం అగ్రగామిగా ప్రగతి పథంలో ముందుకు వెళుతుంది. Socio Economic Survey ప్రకారంగా 20 Point Economic Programmeలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఈ రాష్ట్రం నాలుగు సంవత్సరాల క్రితం 13వ స్థానంలో వుంది 20 Point Economic Programme క్రింద. ఈ రోజు మొత్తం భారతదేశంలో నెంబరు 1 స్థానంలో వుంది. ఎంప్లాయిమెంట్ గ్రోత్ తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా 0.4,0.6 వుంటే అది 3.7 శాతంగా వచ్చింది. 3.7% is the highest in the past twenty years. Employment elasticity బాగా పెరిగింది.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : ప్రూవ్ చేస్తారేమో అడగండి.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఒక్కటే మనవి చేయాలనుకున్నాము. ఈ నాలుగు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలన నిజంగా నేను మనవి చేసినట్లు అలనాటి, ఇంతకు ముందు భారత చరిత్రలో, నేను చిన్నప్పుడు చదువుకున్న చరిత్రలో గుప్తుల స్వర్ణ యుగం, గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం అని అంటున్నాను నేను. నిజంగా అటువంటి స్వర్ణయుగం అధ్యక్షా ఇది. అది రావడానికి కారణం, ఈ విధంగా మంచి జరగడానికి కారణం నిన్ననే నేను మనవి చేసినట్లు మూడు ప్రధానమైన కారణాలు వున్నాయి. ఒకటి భగవంతుడి దయ, రెండు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి చర్యలు, సంక్షేమ చర్యలు, మూడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాలైన సహకారం, వారి మానిటరీ పాలసీ. ఒక్క పైసా పన్ను అదనంగా వేయకుండా, ఇంకా కరెంటు ఛార్జీలు తగ్గించి, మునిసిపాలిటీలకు సంబంధించిన ట్యాక్స్‌లు పెంచకుండా అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకుపోతున్నాము. Saturation అనే concept ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా, ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న 9 సంవత్సరాలలో ఒక్కసారి అయినా పొరపాటున అయినా మీరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారికి ఇళ్లు ఇచ్చారా? పెన్షన్‌లు ఇచ్చారా? ఆఖరుకు సియం రిలీఫ్ కూడా ఇవ్వలేదు మీరు. ఇవ్వాళ ఈ రాష్ట్రానికి సంబంధించి 8 కోట్ల మంది ఈ రాష్ట్ర ప్రజలు, ఈ రాష్ట్రానికి సంబంధించిన వాళ్ల మా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నంత మాత్రాన మాకు ఓట్లు వేయలేదని ఏ ఒక్కరిని అయినా పక్కన పెట్టడం ప్రజాస్వామ్యంలో భావ్యం కాదని, చేయకూడదనే ఉద్దేశ్యంతో ఈ saturation conceptను తీసుకువచ్చి అందరికీ ఇళ్లు కట్టించి, ఇళ్లు లేని ప్రతి వారికీ ఇళ్లు కట్టించడం, అర్హత వున్న ప్రతి వారికీ పెన్షన్‌లు ఇవ్వడం, 80 లక్షల మందికి ఇళ్లు ఏమిటి, 65 లక్షల మందికి పెన్షన్‌లు ఏమిటి, కోటీ ఎనభై రెండు లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు ఏమిటి, 7వేల కోట్ల రూపాయలు ఇందిరా క్రాంతి పథంలో అప్పులు ఏమిటి, గడచిన నాలుగు సంవత్సరాలలో ఆరు లక్షల ఎకరాల భూముల పంపకం ఏమిటి, ప్రతి ఒక్కటీ అధ్యక్షా. ఇవ్వాళ గిరిజనులకు సంబంధించి ప్రత్యేకమైన భూములు పంచే ప్రయత్నం, దీనికి సంబంధించిన చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే నాకు తెలిసినంతవరకూ భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రం కూడా దీనికి సంబంధించి భూములు గిరిజనులకు చేర్చాలనే ప్రక్రియ మొదలుపెట్టిన ప్రభుత్వం మరొకటి వుందని నేను అనుకోవడం లేదు. మేము ప్రక్రియ మొదలుపెట్టడం కాదు, జూన్, జూలై మాసాల కల్లా ఏ మేరకు అయితే గిరిజనులకు భూములు అందించే ఏర్పాటు చేయాలని దానిని పూర్తి చేయాలనుకున్నాం. దానికి 20 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించే ఏర్పాటు చేశాము. ఈ బడ్జెట్‌లో షెడ్యూల్డు కులాలకు సంబంధించి బడ్జెట్‌లో 17 కోట్ల రూపాయలు అదనంగా ఏర్పాటు చేశాము. షెడ్యూల్డు తెగలకు సంబంధించి 7 శాతం బడ్జెట్ ఏర్పాటు చేశాము. నోడల్ ఏజెన్సీలు కావాలని అడిగితే ఏ మాత్రం ఆలోచన లేకుండా నోడల్ ఏజెన్సీలు ఇచ్చాము. అన్ని రకాలుగానూ బీద, బలహీన, బడుగు వర్గాలకు అన్ని రకాలైన మేలు చేశాము. Saturation అనే conceptతో హాస్టళ్లలో మెస్ ఛార్జీలలో, స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లలో, హాస్టళ్లకు సంబంధించి ప్రత్యేకమైన వసతులు కల్పించే విషయంలో ఎక్కడ ఏ విధంగానూ, ఏ ఒక్క లోపం లేకుండా నిజంగా అభివృద్ధి బాటలో వున్న ప్రభుత్వం ఇది. ఇది నిజంగా సంక్షేమ బాటలో వున్న ప్రభుత్వం ఇది. ఎవరు ఎన్ని రకాలుగా ఇబ్బందులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా ఏ ఇబ్బందులూ మా దగ్గరకు కూడా రావు, అంటుకోను కూడా అంటుకోవు. అన్ని రకాలుగానూ ఈ రాష్ట్రాన్ని ముందుకు అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నాము. అన్ని రకాలుగా మేము మొదలుపెట్టిన పనులు పూర్తి చేసేంతవరకూ మేము సంపూర్ణంగా ప్రజల యొక్క పూర్తి స్థాయి విశ్వాసాన్ని చూరగొంటాము. ఈ ఎలక్షన్ కాదు, వచ్చే ఎలక్షన్ కాదు,

మళ్లీ మళ్లీ ఎలక్షన్‌లలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఖచ్చితంగా వుంటాయని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మోషన్ ఆఫ్ థ్యాంక్స్ పైన 8 గంటలు సభ్యుల చర్చ అయినది. సుమారు ఐదున్నర గంటలు ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇచ్చారు. So, I have to put the motion to vote. So, I put the motion to vote. గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే 8 గంటల చర్చ జరిగింది. సుమారు ఐదున్నర గంటల రిప్లయ్ అయినది.

మ. 12.10

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆరు గంటలసేపు మాట్లాడారు. మాకు క్లారిఫికేషన్స్‌కి కనీసం రెండు గంటల టైం ఇస్తే బాగుంటుంది.

MR. SPEAKER: We are only on clarifications ........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

గవర్నర్ ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన జరిగిన చర్చకు సంబంధించి గౌరవసభ్యులు దాదాపు ఎనిమిది గంటల సేపు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు రిప్లై ఇచ్చారు. దానిపైన క్లారిఫికేషన్స్ అడగండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మీ anxiety ఏమిటో నాకు అర్థం కావడం లేదు. What is your problem? గౌరవసభ్యులు దాదాపు ఎనిమిది గంటల సేపు మాట్లాడారని నేను చెప్పాను. ముఖ్యమంత్రి గారు అయిదున్నర గంటల సేపు రిప్లై ఇచ్చారు. I am just saying that I will allow you for seeking clarifications. మనకున్న పద్ధతి ఏమిటి? చర్చ అయిన తరువాత ఓటింగ్ ఉంటుంది. అంతకంటే ముందు, క్లారిఫికేషన్స్ ఏమైనా ఉంటే అడగమని చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం లాగ ఉంది అని ఏదో అన్నారు. కాంట్రాక్టర్లకు, అవినీతిదారులకు, దళారులకు, యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌కు మాత్రమే ఇది స్వర్ణయుగం, సామాన్య ప్రజలకు ఇది చీకటి యుగం అని తెలియజేస్తున్నాను. సామాన్య ప్రజానీకం నాలుగు సంవత్సరాల పాటు చీకటి యుగాన్ని చూసారు. నాలుగు సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించామని ఘనంగా చెప్పుకుంటున్నారు. మూడు సంవత్సరాల ఆల్ ఇండియా గ్రోత్ రేట్ కంటే మీ గ్రోత్ రేట్ తక్కువగా ఉంది. ఈ సంవత్సరం మాత్రం ఎక్కువ అయ్యింది, అది చేసాము, ఇది చేసామని ముఖ్యమంత్రి గారు చెప్పుకుంటున్నారు. ఇది ఎందుకు తగ్గిందని ముఖ్యమంత్రి గారిని, రోశయ్య గారిని అడుగుతున్నాను. 2004-05 సంవత్సరంలో ఆల్ ఇండియా గ్రోత్ రేట్ 7.45% అయితే మనది 6.96%, 2005-06 సంవత్సరంలో ఆల్ ఇండియా గ్రోత్ రేట్ 9.46% అయితే, మనది 8.73% , 2006-07 సంవత్సరంలో ఆల్ ఇండియా గ్రోత్ రేట్ 9.62% అయితే, మనది 8.87% ఈ సంవత్సరం ఆల్ ఇండియా గ్రోత్ రేట్ 8.73% అయితే మనది 10.37%. అది కూడా ఫైనల్ ఫిగర్ కాదు. బడ్జెట్ ఎస్టిమేట్స్ మాత్రమే.

అసలు ఫిగర్స్ వచ్చినప్పుడు ఏమీ మాట్లాడలేకపోయారు. దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

రెండవది, మేము పన్నుల భారం వెయ్యలేదు, ఈ రాష్ట్రానికి ఆటోమ్యాటిక్‌గా డబ్బులు వచ్చాయి అని ముఖ్యమంత్రి గారు చెప్పుకుంటున్నారు. 2003-04 సంవత్సరంలో మన స్టేట్‌కి పన్నుల భారం 7.2%, 2004-05 సంవత్సరంలో 7.7 %, 2005-06 సంవత్సరంలో 8.3%, 2006-07 సంవత్సరంలో 10.13 %, 2007-08 సంవత్సరంలో 10.1 % ఉంది. ఎక్కడ చూసినా పన్నుల భారం. ఒక పక్కన ధరలు విపరీతంగా పెరిగాయి, రెండవ పక్క పన్నులు వేసి బాధ పెట్టారు. దీనికి సమాధానం చెప్పాలి.

అధ్యక్షా, ఇంకొకటి. ఆరోజు ఎక్సైజ్ ఆదాయం ఎంత ఉంది? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, చిన్న పిల్లలకు ఉగ్గుపాలతో కలిపి మద్యం తాగిస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఏ విధంగా తొమ్మిది వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది? కేంద్రంలో పన్నుల వాటా పెరగలేదు. ఆదాయం పెరిగితే అది కూడా పెరగాలి. జి.ఎస్.డి.పిలో పన్నుల వాటా పెంచారు. 2005-06 సంవత్సరంలో 7.39%, 2006-07 సంవత్సరంలో 7.22%, 2007-08 సంవత్సరంలో 6.75%. మీ ఆదాయాలు పెరిగితే, కేంద్రంలో కూడా ఆదాయం పెరగాలి. కాని, కేంద్రంలో ఆదాయం పెరగలేదు. రాష్ట్రంలో పన్నులు పెరిగాయి. పేద వాడి బ్రతుకు చితికిపోయే విధంగా పన్నులు వేసి, వారిని దోపిడీ చేస్తున్నారని దీనిని బట్టి చూస్తే అర్థం అవుతుంది. వాళ్లందరూ పన్నులు కట్టకుండా భయపడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు! ఒక్క నిమిషం వినండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

I am only trying to tell the Members.....

(INTERRUPTIONS)

నేను చెప్పదలచుకుంది ఏమిటంటే, we are only on clarifications. చంద్రబాబు నాయుడు గారు! మీరు మూడు గంటల సేపు మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. క్లారిఫికేషన్స్‌లో కూడా మీరు ఒక గంట , వారు ఒక గంట మాట్లాడతామంటే it is not permissible. You have to be very specific while seeking clarifications.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను.

MR. SPEAKER: I have to set the records straight. చంద్రబాబు నాయుడు గారు! మీరు మూడు గంటల సేపు మాట్లాడారు, మిగతా పార్టీల సభ్యులు ఒకొక్క గంట సేపు మాట్లాడారు. ఈ విధంగా మొత్తం 8 గంటలపాటూ చర్చ జరిగింది. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు అయిదున్నర గంటలసేపు రిప్లై ఇచ్చారు. ఇప్పుడు క్లారిఫికేషన్స్. ఎప్పుడైనా, ఎక్కడైనా మనకు ఇదే సాంప్రదాయం. క్లారిఫికేషన్స్‌లో, డిబేట్‌గా కన్వర్ట్ చెయ్యడానికి స్కోప్ ఉండదు. తరువాత బడ్జెట్‌పైన చర్చ ఉంటుంది. అప్పుడు మాట్లాడండి. My request is that kindly be specific while seeking clarifications. ఈరోజు మళ్లీ బడ్జెట్ పైన చర్చ స్టార్ట్ చెయ్యాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఆరు గంటల సేపు మాట్లాడారు. నేను క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. నేను డీవియేట్ కావడం లేదు.

అధ్యక్షా, అప్పుల గురించి వారు మాట్లాడారు. 2001లో 29.8% అప్పు ఉండేది, 2002 సంవత్సరంలో 32.1%, 2003 సంవత్సరంలో 34.3 శాతం, 2004 సంవత్సరంలో 40.9 శాతం, 2005 సంవత్సరంలో 44.6 శాతం, 2005 సంవత్సరంలో 44.6, 2006 సంవత్సరంలో 44.4 శాతం, 2007 సంవత్సరంలో 42.1 శాతం ఈ విధంగా జి.ఎస్.డి.పి నుండి అప్పు తీసుకొచ్చారు. ఒక పక్క టాక్స్ పెంచారు. ఇంకొక పక్క అప్పులు తీసుకొచ్చారు. మరో పక్క హైదరాబాద్‌లో ఉండే ప్రభుత్వ భూములను అమ్మి, సిగ్గుపడకుండా వేల కోట్ల రూపాయలు వసూలు చేశారు. ఎక్కడా అభివృద్ధి మాత్రం జరగలేదు. దానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

(ఈ సందర్భంగా శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తమకు అవకాశం ఇవ్వమని కోరారు)

MR. SPEAKER: He will complete it in the next 4-5 minutes. అంతకంటే ఎక్కువ సేపు ఎవరికీ పర్మిషన్ ఉండదు. మినిస్టర్ గారు! మీకు కూడా ఉండదు. చంద్రబాబు నాయుడు గారు పూర్తిచెయ్యగానే I will allow come back to you. కన్నాలక్ష్మీనారాయణ గారు! మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇర్రిలవెంట్ క్లారిఫికేషన్స్ ఏవి అడిగినా మీరు ఒప్పుకోవద్దు. నేను రిలవెంట్ క్లారిఫికేషన్స్ మాత్రమే అడుగుతున్నాను. పన్నులు వేసి, సామాన్య ప్రజానీకాన్ని అప్పుల ఊబిలో పడేసారు. ప్రభుత్వ ఆస్తులు అమ్మేసారు. రాబోయే రోజులలో ఈ రాష్ట్రాన్ని ఏ దిశగా తీసుకెళ్తారో తెలియడం లేదు. హైదరాబాద్‌లో ఏ ప్రదేశంలో కూడా యాభై గజాల స్థలం లేని వారు కొన్ని లక్షల మంది ఉన్నారు. మీరు చేసిన అగ్రికల్చర్ ఎంత గొప్పగా ఉందో చెబుతాను. రోశయ్య గారి అనుమతితో ఈ బుక్ ప్రింట్ చేశారు. అది '' సోషియో ఎకనామిక్ సర్వే 2007-08". దీంట్లో చూస్తే, 2006-07 లో వరికి హెక్టార్‌కి 2984 కేజీల ప్రొడక్టివిటీ ఉంది, 2003-04 సంవత్సరానికి 3011 కేజీల ప్రొడక్టివిటీ. అంటే ఎంత తక్కువ? అదే విధంగా జావర్ ప్రొడక్టివిటీ 2003-04 సంవత్సరంలో హెక్టార్‌కి 1145 కేజీలు, ఇప్పుడు 965 కేజీలు, రాగి ప్రొడక్టివిటీ 2003-04 సంవత్సరంలో హెక్టార్‌కి 3437 కేజీలు, ఇప్పుడు 3391 కేజీలు.

మ.12-20

ఇంకొకపక్క, ఇతర తృణధాన్యాలకు గతంలో 1290 రూపాయలుంటే ప్రస్తుతం 1095 మాత్రమే ఉంది. ఇక పప్పు ధాన్యాల విషయానికొస్తే................

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడుగారూ, మీరు జనరలైజ్ చేసి చెప్పకండి. మీరు స్పెసిఫిక్‌గా రిఫరెన్స్ చేసి చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. కూర్చుంటాను. ఇక్కడ కాకుంటే బయటికి వెళ్లి ప్రజలకు చెప్పుకుంటాను.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్‌: వారు అయిదు గంటలు మాట్లాడారని, మీరు ఆరు గంటలు మాట్లాడతారా? It cannot be allowed.

SRI N. CHANDRABABU NAIDU: I will do it.

MR.SPEAKER: It cannot be allowed. You have to understand. I will not allow six hours for seeking clarifications. కన్వెన్షన్స్, సంప్రదాయాలలో లేదు. మీరు మూడు గంటలు మాట్లాడారు. మిగతా పార్టీల వారు గంట, గంట మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి. Kindly listen to me. What is this? You are the Leader of the Opposition.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి ముందుకు వచ్చారు)

మీకు సంప్రదాయాలు తెలుసు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ వారు అయిదున్నర గంటలు మాట్లాడారు కాబట్టి నేనూ అయిదు గంటలు మాట్లాడతాను అంటే what is this? ఇదేమైనా గంటల లెక్కన పోటీనా? ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగంపైన చెప్పాల్సి ఉంది. దానిపైన మీ డిమాండ్స్ మీకు ఉన్నాయి, వారి డిమాండ్స్ వారికున్నాయి. తరువాత మీకు అవకాశం ఉంది. గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ పూర్తి అయిన తరువాత మరలా మీకు మాట్లాడే అవకాశం బడ్జెట్‌పైన వస్తుంది. బడ్జెట్‌పై చర్చలో ముందు మీరే మాట్లాడతారు. వైండింగ్ అప్ కూడా మీరే చేస్తారు. అటువంటి సమయంలో ఇవన్నీ మాట్లాడడానికి అవకాశం ఉంది.

(అంతరాయం)

(శ్రీ డి.నరేంద్ర కుమార్ సభా హక్కులను కాపాడండి అంటూ గౌ. స్పీకర్ గారిని కోరసాగారు)

జనరల్ పాలసీపైన ఉంది కాబట్టి జనరల్ క్లారిఫికేషన్స్ అడగండి. అయిదు లేక పది నిమిషాలు క్లారిఫికేషన్ మీద అడగండి. మీరు ఆరు గంటల క్లారిఫికేషన్ అంటే మాకు మరలా ఎనిమిది గంటలు జవాబు ఇవ్వడానికి కావాలని సభా నాయకుడు అడుగుతారు. ఇది పద్ధతేనా? The very purpose of the debate is lost. గంటల లెక్కన డిబేట్ ఎటు పోవాలి? వారి అభిప్రాయం కూడా చెప్పాలి. The Government has reacted on that. You have to seek clarifications. మీరు అడిగే దానిలో వారు చెప్పిన సమాధానంపైన స్పెసిఫిక్‌గా అడగాలి గానీ నేను రెండు, మూడు గంటలు అడుగుతాను అంటే ఎలా? If you want to continue the debate then it will go endlessly.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్రకుమార్‌: అధ్యక్షా, చివర్లో అడగమని మీరే చెప్పారు. నోట్ చేసుకుని చివరన అడగమని మీరే చెప్పారు.

మిస్టర్ స్పీకర్‌: మీరు పది నిమిషాలు, పదిహేను నిమిషాలు లేదా అర గంట మాట్లాడండి. అంతేగానీ నేను ఆరు గంటలు మాట్లాడతాను అంటే that is not called clarification. దానికి మీకు సమాధానం కావాలా, వద్దా చెప్పండి. All of you please sit down.

శ్రీ డి.నరేంద్రకుమార్‌: అధ్యక్షా, మా గొంతు నొక్కవద్దు.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

MR.SPEAKER: There are amendments, which needs to be voted. మీరు ఇచ్చిన సవరణలు కూడా ఉన్నాయి. వాటిమీద ఓటింగ్ కావాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు గానీ, ముఖ్యమంత్రిగారు గానీ మేం లేచినపుడు రాసుకోమన్నారు. మేం చాలా ఓపికగా రాసుకున్నాం. నేను ముఖ్యమంత్రిగారి మాదిరిగా అసత్యాలను, తప్పుడు సమాచారాన్ని చెప్పడంలేదు. నేను అడిగే ప్రశ్నలన్నీ ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం పబ్లిసైజ్ చేసిన సోషియో ఎకానమిక్ రికార్డులోని ఫిగర్స్ మాత్రమే నేను చెప్పాను. ముఖ్యమంత్రిగారిని, రోశయ్యగారిని ఒక్కో కాపీ పెట్టుకుని చూసుకోమనండి. దానిలో చెప్పిన ఫిగర్స్ మీద సమాధానం చెప్పమని నేను డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చదివి వినిపించారు. నేను ఏదో వ్యవసాయం గురించి మాట్లాడినపుడు వ్యవసాయం శుద్ధ దండగ అన్నానని వారు అన్నారు. నేను ఏదో మీటింగ్‌లో చెప్పినట్లు ఎవరో పేపర్లో రాస్తే, ఆ వార్తను ఆధారంగా చేసుకొని ఆయన చదివి చెబుతున్నారు. అది కూడా ఊహించుకుని రాసిందే. ముఖ్యమంత్రిగారి హుందాతనానికి ఇది తగునా? ఇలా ప్రచారం చేస్తుంటే తప్పుడు ప్రచారం అనక ఇంక ఏమి అంటారు? ఇలాంటి తప్పుడు ప్రచారం చేసి పబ్బం గడుపుకుంటారా? ఇది మీకు మంచిది కాదు. ఇందుకు మీరు బేషరతుగా క్షమాపణలు చెప్పుకోవాల్సిన అవసరముంది.

(తెలుగు దేశం సభ్యులు బల్లలు చరిచారు)

క్షమాపణలు చెప్పకుండా మీరు మాట్లాడితే అది మంచిది కాదు. ఈ విషయం నేను ఇంతకు ముందు చాలా సార్లు చెప్పాను. కానీ వారి నుంచి సమాధానం చెప్పలేదు.

మీరు చేసిన స్టేట్‌మెంట్లు కూడా ఉన్నాయి. దానికి మీరేమ అంటారు. మీరు చెప్పినది కూడా చాలా స్పష్టంగా ఉంది. మీరు చెప్పినది కాదంటారా, వాస్తవం అంటారా మీరే చెప్పాలి. మీ మంత్రిగారు ఏమన్నారంటే ' ఏం మీరు ఆత్మహత్యలు చేసుకుంటారా? చేసుకోండి పొండి, అందరూ బెదిరించేవారే ', ' మద్యం ఖర్చు తగ్గిస్తే కెపాసిటర్లు పెట్టుకోవచ్చు ' అని ఇంకొక మంత్రి అన్నారు. రైతులు మొత్తం తాగుబోతులు, మీరు మాత్రం పవిత్రులా? సాయంత్రమైతే తాగడంలేదా? రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం మానసిక రోగమే, వరి వేస్తే తల్లి రక్తం తాగినట్లే అని ఇంకొకమంత్రిగారు మాట్లాడతారు. ఇంకొకపక్క కరెంటు సరఫరా గురించి అడిగితే రైతుల బట్టలువిప్పి నగ్నంగా జైల్లో పెట్టిస్తారు. సాగునీరు అడిగితే బేడీలు వేసి హాస్పిటల్‌లో పెడతారు. ఇవన్నీ ఉంటే మీరు రైతులకు ఏవిధంగా సహాయం చేశారు.

(పాలకపక్షంనుంచి అంతరాయం)

మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా కొన్ని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌లో వ్యవసాయం లాభం లేదు, పరిశ్రమలకు వెళ్లమని, గ్రామీణ ప్రాంతాల్లో లాభం లేదని, పట్టణాలకు వెళ్లమని, వ్యవసాయంలో ఉండే రైతు పిల్లలందరినీ కూడా వ్యవసాయం చేయవద్దని ఇలాంటి చాలా మాటలు మాట్లాడారు? అదే విధంగా పంటలకు సాగునీరు ఇవ్వవద్దని మాట్లాడారు. ఇన్ని మాట్లాడిన మీరు ఇవన్నీ చెబుతున్నారు. రైతులు మద్ధతు ధర రాక ఇరవై వేల కోట్ల రూపాయలు నష్టపోతే అందుకు పండుగ చేసుకుంటారా? ఇంకొక పక్కన అయిదు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకు పండుగ

చేసుకుంటారా, మీరు చెప్పాలి. రైతులను అంత దారుణంగా బేడీలు వేసి హాస్పిటల్‌లో పెట్టారు. ఇవి కాక బట్టలు విప్పి సెల్‌లో వేశారు. ఈ కాపీలు స్పీకర్‌గారికి పంపిస్తున్నాను.

(కాపీలు స్పీకర్‌గారికి పంపించారు)

వారు అందుకే పండుగ చేసుకుంటున్నారు. వ్యవసాయదారులకు ఉచితంగా తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామన్నారు, కానీ ఏడు గంటలే ఇచ్చారు.

(పాలకపక్షంనుంచి అంతరాయం)

మూడు సంవత్సరాలలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కోసం బడ్జెట్‌లో కేటాయించిన దానిని చూస్తే, 2004-05లో 743 కోట్లు కేటాయించి 708 కోట్లు, 2005-06లో 679 కోట్లు కేటాయించి 477 కోట్లు, 2006-07లో 594 కోట్ల కేటాయించి 515 కోట్లు ఖర్చు పెట్టారు. మూడు సంవత్సరాలలో కలిపి సుమారు 307 కోట్ల రూపాయలు పొదుపు చేసుకున్నారు. రైతులకు వ్యవసాయానికి విద్యుత్‌కోసం ఖర్చుపెట్టకుండా ప్రభుత్వానికి ఆదా చేసుకున్నారు. వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ అని, ఆ తరువాత ఏడు గంటలు, కానీ తరువాత నాలుగైదు గంటలు మాత్రమే ఇచ్చారు. రైతులు పండుగ చేసుకుంటున్నారంటే మీరు సరిగా కరెంటు ఇవ్వనందుకు పండుగ చేసుకుంటున్నారా అని అడుగుతున్నాను.

(సభ్యులు శ్రీ వై.కిష్టారెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః కిష్టారెడ్డిగారూ, మీరు కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక పక్క రైతులు కష్టాలలో ఉంటే ముఖ్యమంత్రిగారు వారిని వారి కర్మకు వదలిపెడతాం, మా ఇష్టం వచ్చినట్లు చేస్తే ఎవరూ అడిగేవారు లేరని అనుకుంటున్నారు. మేం వారిని వారి కర్మకు వదలిపెట్టం. వారి తరపున తెలుగు దేశం పార్టీనుంచి పోరాడతాం, వారికి న్యాయం జరుగుతుంది. వ్యవసాయదారులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలి. సహకార బ్యాంకులతోబాటు, వాణిజ్య బ్యాంకులలో తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలి. రైతుల ఆత్మ హత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం వారి రుణ భారం. కాదని మీరు అంటారా? చెప్పండి. మీరు ఢిల్లీకి వెళ్లినపుడు రుణభారం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, రుణ భారం మాఫీ చేయాలని మీరే మాట్లాడారు. ఎందుకు ఈరోజు మాట మార్చారు? మీరు చాలా స్పష్టంగా రుణాలు మాఫీ చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిన అవసరముంది.

మ.12.30

వరికి రు.645/- ఇచ్చారు. మేము పోరాడితే వంద ఇచ్చారు. వీరేదో అధికారంలో ఉన్నట్లు వీళ్లిచ్చారట అని మీరు చెబుతున్నారు, ముఖ్యమంత్రి గారు మీరు మరచి పోవద్దు, మీరు ప్రధాన ప్రతి పక్షంలో ఉన్నప్పుడు గ్రామ, గ్రామానికి కాలి నడకన తిరుగుతూ ఆనాడు మీరు కూడా ఇదే పని చేశారు. అప్పుడే మీకు ప్రజల సమస్యలు గుర్తు వచ్చినట్లు ప్రతి ఒక్కరిని పరామర్శించారు. దాని కంటే అధ్వాన్న పరిస్థితిలో ఈనాడు రైతాంగం ఉంది. తప్పకుండా ఆల్ ఇండియా లెవల్‌లో పోరాడుతున్నాం, పోరాడి సాధిస్తాం. మీరు చేయలేని వెయ్యి రూపాయలు, వరికి మద్దతు ధర మేము తెప్పిస్తాం తప్ప, వదిలి పెట్టే పరిస్థితి లేదు. వరికి వెయ్యి రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని నేను అడుగుతున్నాను. అదే మాదిరి అన్నీ పంటలకు హక్ గారు ఏమి రికమెండ్ చేసారో దాన్ని పూర్తిగా ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు చెప్పారు, " ప్రధాన మంత్రి గారు కూడా

ఒప్పుకొన్నారు, ఆయనే చెప్పారు అది రైతుల హక్కు అని" ఇది ప్రపంచంలోనే ఒక వింతైన జోకు ఇది. ప్రధానమంత్రి గారు ఆనాడే చెప్పి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు, పోయిన సారే గిట్టుబాటు ధర వచ్చేది. ఆనాడు రాలేదు, ఇప్పుడు కూడా అదే మాదిరి చేస్తున్నారు. మీ ప్రభుత్వమే స్వామినాథం కమిటీ కమిషన్‌ను నియమించింది. కమిటీ రిపోర్టు ఇచ్చింది. నేను ముఖ్యమంత్రిగారిని అడిగేదేమంటే ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరం అయింది, ఎందుకు కాలయాపన చేస్తున్నారు? మీకు ఈ సభ ద్వారా తప్పకుండా స్వామినాథం కమిటీ రికమెండేషన్‌ను అమలు చేయమని డిమాండ్ చేసే ధైర్యం ఉందా? డిమాండ్ చేస్తారా? అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, సాగునీరు గురించి చెప్పారు. మీ ధైర్యానికి జోహార్లు, చాలా బ్రహ్మాండంగా చెప్పారు, మేము జల యజ్ఞం కాదు, ధనయజ్ఞమే చేస్తున్నామని మీరు ఒప్పుకోవడం జరిగింది, దానికి మీకు ధన్యవాదాలు, ధన కైంకర్య యజ్ఞం, ధన యజ్ఞం కాదు. దానికి ముఖ్యమంత్రిగారు ఒక ఉదాహరణ ఈపీసీ గురించి చెప్పారు, అది కూడా మేమే పెట్టాము అని చెప్పారు. మాప్రభుత్వం ఉన్నప్పుడు పెట్టిన ఈపీసీకి ఇప్పటి ప్రభుత్వం పెట్టిన ఈపీసీకి చాలా తేడా ఉంది. ఆరోజు దేవాదుల ప్రాజెక్టు కోసం "వ్యాబ్‌కాబ్" ద్వారా మొత్తం ఎస్టిమేట్లు తయారు చేశాం. సీఈసీడీఓకి డిజైన్ డాక్యుమెంటరీ అంతా టెండర్ నిబంధనలన్నీ పరిశీలించమని వారికి ఇచ్చాం. దాన్ని కమీషనరేట్‌కు పంపించాం. కమీషనరేట్ వాళ్లు అన్నీ ఫైనలైజ్ చేసిన తరువాత మళ్లీ టెండర్లకు పిలిచాం. మీ ఈపీసీ దొంగల చేతికి తాళం ఇచ్చినట్లుగా మొత్తం పనులన్నీ వారికే ఇచ్చారు. ఈపీసీ నిండా ఆరోపణలే. ప్రపంచంలో ఎక్కడా జరుగదు, భూమిలో ఏముందో తెలియకుండా ఈపీసీ ఇచ్చారు. ఈ విధంగా మీరు టెండర్లు ఇష్టమొచ్చినట్లుగా ఇచ్చారు. వాటి గురించి నేను రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఫ్లడ్ ఫ్లో కెనాల్, SRSP దీన్ని క్యాటగిరీ 2 లో ఏడు ప్యాకేజీలు చేసి టెండర్లు పిలిచారు. రు.521 కోట్లకు టెండర్లకు పిలిస్తే రు.349 కోట్లకు కోట్ చేశారు. అంటే సుమారుగా మైనస్ (-)35 శాతం. అదే టెండర్లను మరలా మీరు రద్దు చేసి క్యాటగిరి 1 క్రింద మూడు బిడ్స్‌గా తయారు చేశారు, రు.631 కోట్లకు టెండర్లు పిలిచారు. అదే పని, అదే క్వాలిటీ కానీ టెండర్లు మాత్రం రు.47.10 శాతం ఎక్సెస్‌గా పిలిచారు. అంటే రు. 349 కోట్లకు కావలసిన పని రు.282 కోట్లు కలిపి మొత్తం రు.631 కోట్లకు పోయింది. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, ఇవి మీరు చూపించిన లెక్కలే మీకు ధైర్యం ఉంటే గౌరవ సభాపతి దగ్గర ఫైల్స్ పెట్టండి. మీరు డీల్ చేసినవే, లెస్ కోట్ చేసిన వారే ఇప్పుడు పని చేస్తున్నారు. కాబట్టి నేను అడిగేది ఫైల్స్ పెట్టండి, రోశయ్య గారు ఇక్కడనే ఉన్నారు, ఆయన రు.330 కోట్ల రూపాయలకు రికమెండ్ చేశారు, వీవర్సమ్ చేనేత కార్మికులు బాధల్లో ఉన్నారని ఒక కమిటీ వేసి, మొత్తం 35 రికమెండేషన్లు చేసి రు.330 కోట్ల రూపాయలు రికమెండ్ చేశారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటున్నారు, ఈ రికమెండేషన్లు నెరవేర్చే ధైర్యం మీకు ఉందా? అని రోశయ్యగారిని అడుగుతున్నాను.

తరువాత, ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయానికొస్తే 17 రోజులు ఇదే సభలో పోరాడాము, మమ్మల్ని సస్పెండ్ చేశారు, ఈరోజు కూడా ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు, "మీరు కావాలని తప్పుడు సమాచారం చెప్పారని" టెక్నికల్‌గా మాట్లాడే పరిస్థితి వస్తున్నది. ముఖ్యమంత్రిగారూ, "దీని పైన సీఏజీ రిపోర్టు ఇచ్చారు, వారు ఇచ్చింది చాలా స్పష్టంగా 'A review of the estimate discloses that even the revived estimate has been inflated by Rs. 349.85 crores extending unintended benefit to the contractor as detailed below. Had the revised estimate been properly prepared, the contractor would not have

been qualified, ........' ఈ రిపోర్టు గత బడ్జెట్ సెషన్‌లో చివరి రోజు పెట్టారు. ఒక సంవత్సరం అయింది, ఎందుకు ఈ రిపోర్టు పైన చర్య తీసుకోలేదని నేను అడుగుతున్నాను. దీనిపైన లోకాయుక్తకు రిపోర్టు ఇస్తే మీ అడ్వయిజర్, మీ ప్రభుత్వం లోని సీతాపతి రావు ను అడ్వయిజర్‌గా పెట్టారు. ప్రాజెక్టులను చెక్ చేశారని మీరు చెప్పిన వ్యక్తే ఇప్పుడు మీ అడ్వయిజర్. ఆయన పైన లోకాయుక్త స్ట్రిక్చర్ పాస్ చేశారు, చాలా స్పష్టంగా చెప్పారు, కోర్టుకు వెళ్లి స్టే తీసుకు వచ్చారు, మరలా కోర్టులో స్టే వెకేట్ చేశారు. వారు చెప్పింది, 'Since the Report of the Hon'ble Upa Lokayukta is ready and kept in a sealed covered which is in accordance with Section 12 (1) of the Act 11/1983, it should be forwarded to the competent authority forthwith." వెంటనే పంపించమన్నారు.

MR.SPEAKER : Chandrababu Naidu garu, please come to the next issue. మనం క్లారిఫికేషన్లు గురించి మాత్రమే మాట్లాడుతున్నాము.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : లోకాయుక్త మీకు పంపించడం లేదు. మరలా అదే అడ్వయిజర్ అక్కడకు వెళ్లి, మరలా హియరింగ్ వినమని, రికార్డులు మార్చమని కోరుతున్నారు. ముఖ్యమంత్రి గారూ, ఇది చాలా సీరియస్ విషయం, మీకూ, మీ పేషీకి సంబంధం లేకపోతే ఎందుకు ఆ రిపోర్టును ప్రక్కదోవ పట్టించారో చెప్పాలి, సంక్షేమ కార్యక్రమాలకు మీ దగ్గర డబ్బులు లేవు, అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు లేవు కానీ దీనికి మాత్రం విపరీతంగా డబ్బులు వచ్చే పరిస్థితి ఉంది. ఇదే కాదు ఇంకొక ఉదాహరణ ........

MR.SPEAKER : Please conclude now.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కల్వకుర్తి ప్రాజెక్టు విషయాని కొస్తే మీ ఈపీసీ ఎంత బాగా పని చేస్తుంది అంటే....

MR.SPEAKER : Chandrababu Naidu garu, one minute EPC మీద మీరు అడిగారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇంకా చాలా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : ఇంకా చాలా ఉన్నాయంటే ఎలాగ? మీరే చెప్పండి, క్లారిఫికేషన్లు అంటే దాని అర్థం ఏమిటి? How do you treat that clarification? What do you want? Do you want to continue the debate? అంతకు ముందు రోజు మీరు మూడు గంటలు మాట్లాడారు, మిగతా వారంతా మాట్లాడారు, గవర్నమెంటు నుంచి రిప్లై వచ్చింది. మీరు స్పెసిఫిక్‌గా 5, 10 నిముషాలు ఏదన్నా క్లారిఫికేషన్లు ఉంటే చెప్పండి. ఈపీసీ అని లోతుగా మీరు వెళితే సమయం ఉండదు, ఎందుకంటే ఇంకా చాలా సబ్జెక్టులు ఉన్నాయి. ప్లీజ్ కంప్లీట్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మేజర్ విషయాల గురించే నేను మాట్లాడతాను. ముఖ్యమంత్రిగారు ఇప్పటికైనా లోకాయుక్త రిపోర్టు తెప్పిస్తారా? తెప్పించి కాంట్రాక్టర్ల దగ్గర ఆ డబ్బులు రికవరీ చేస్తారా? ఆ కాంట్రాక్టర్లు ఎవరు తప్పు చేశారో వారిని మీ అధికారులను ప్రాసిక్యూట్ చేస్తారా అని స్పష్టంగా అడుగుతున్నాను, దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి. కల్వకుర్తి, ఈపీసీ లో 60 శాతం రాయి అని 40 శాతం మామూలు మట్టి అని చెప్పారు.

MR.SPEAKER : This cannot be taken up in Irrigation. You will be losing your opportunity. చంద్రబాబు నాయుడు గారు మీరు దయచేసి వినండి, ఇది బడ్జెట్ డిమాండ్లు కాదు, please understand, you go with a spirit of it, ఓవరాల్ పాలసీ మీద మీరు ఏమన్నా క్లారిఫికేషన్ అడిగితే వస్తుంది గానీ.........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి గారు 5 గంటల సేపు మాట్లాడారు అన్నారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సమాధానం చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వకపోతే గౌరవ ప్రతి పక్ష నాయకులు ఏదో అయిపోయిందని , మేము ఏదో చేశాము అని వారు చెబుతారు. దయచేసి సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : లక్ష్మయ్య గారూ, చంద్రబాబు నాయుడుగారు అడిగిన ప్రశ్నలకు మీరు సమాధానం అంటున్నారు, నాకు గంట సమయం కావాలని మీరు అంటున్నారు, మీరు మాట్లాడిన తరువాత వారు మరలా రెండు గంటలని చెప్పి వారు అడుగుతారు. ఈ విధంగా వారికి గానీ, మీకు గానీ ఎవరికీ ఎటువంటి సమయం దొరకదు. Only clarifications, they will have to close now. మీరు అర్థం చేసుకోవాలి, చర్చ అయిపోయింది, చర్చలో అందరూ పాల్గొన్నారు, it is only on clarifications - only on clarifications. I will be closing at 1'0 clock మళ్లా బడ్జెట్ పై దేవేంద్రగౌడ్ గారు ప్రసంగం మొదలు పెడతారు.

ఉ. 12.40

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇప్పుడు ఉదాహరణకి అధ్యక్షా, స్టేజ్ III లో సర్జ్‌పూల్ నిర్మాణంలో నేను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పనులే చెబుతున్నాను. స్టేజ్ III లో లిఫ్ట్ ఇరిగేషన్‌లో లిఫ్ట్ సర్జ్‌పూల్ నిర్మాణంలో పది లక్షల క్యూబిక్ మీటర్లు వర్కు చూపించారు. అందులో 280 నుంచి 550 రూపాయలు చూపించి, మొత్తం రు. 73 కోట్లతో పని అవుతుందని చెప్పారు. పది లక్షలకు బదులు అధ్యక్షా, రు.3 లక్షల పనులే చేసారు. ఆ విధంగా రు.3 లక్షల పనులు మాత్రమే చేసి, మొత్తం రు. 73 కోట్లు డ్రా చేసుకున్నారు. ఇది వాస్తవం అవునా? కాదా? ఒకవేళ వాస్తవమైతే యాక్షన్ ఏం తీసుకున్నారు, ఏం యాక్షన్ తీసుకుంటారో చెప్పవలసిన అవసరమున్నది. తరువాత ఇరిగేషన్‌కు సంబంధించి 4 వ ప్రశ్న అధ్యక్షా. గామన్ ఇండియా వారు రాష్ట్రంలో వున్న 9 నవగ్రహాలలో వీరూ ఒకరు. వారికి హైదరాబాదులో పంజాగుట్ట కాలనీలో ఫ్లైఓవరు కూడా ఇచ్చారు. ఫ్లైఓవరు కూలిపోయి, మనుషులు కూడా చనిపోయారు. ఆ విధంగా చనిపోయిన తరువాత ఎంక్వైరీ చేసి రిపోర్టు ఇవ్వమని కూడా చెప్పారు. తరువాత ఎంక్వైరీ చేసి రిపోర్టు కూడా ఇచ్చారు. నేను అడుగుతున్నాను అధ్యక్షా, ఆ కాంట్రాక్టరుపైన మీరు యాక్షన్ తీసుకున్నారా? లేదా? తీసుకోకపోతే అదే కాంట్రాక్టరు మీ సిమెంటు ఫ్యాక్టరీ ఏవిధంగా కడతారు? అక్కడ కూడా నాసిరకం పనులు చేసి, అక్కడా మనిషి చనిపోయాడు. ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం ఏమంటారు? మీకు, గామన్ ఇండియాకు సంబంధం వుందా? లేదా? వుంటే ఎలాంటి సంబంధం వుంది, ఏవిధంగా సహకరిస్తున్నారో మీరే చెప్పాల్సిన అవసరం వుంది. ఇంకొక పక్క అధ్యక్షా, భూముల విషయం. ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెప్పాలి, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో చాలా భూములు ఇచ్చేసారు. మేమందరం కూడా ఆందోళన చేసాము. అదేవిధంగా బెంగుళూరుకు చెందిన మిలీనియం ప్రాపర్టీస్ కంపెనీ వారు రు. 22 కోట్లతో మొత్తం 15 ఎకరాలు తీసుకున్నారు. వాళ్లు కూడా రియల్ ఎస్టేట్‌కే తీసుకున్నారు. ఆ మొత్తం 15 ఎకరాలకు రు. 252 కోట్లు మీకు వచ్చింది . అదేవిధంగా మీరు

ఎం.బి.ఎస్. అనే సంస్థకు 16 ఎకరాలు ఇచ్చారు, ర్యాంకింగ్ సంస్థకు 19 ఎకరాలు, హిందూ సంస్థకు 65 ఎకరాలు ఇచ్చారు. ఈ మూడూ కలుపుకుంటే రు. 2,266 కోట్లు అయ్యింది. మొత్తం కలుపుకుని వాళ్లిచ్చింది మాత్రం చాలా నామినల్‌గా రు. 50 కోట్లు మాత్రమే. రు. 50 కోట్లు వాళ్లు మీకు ఇచ్చారు, మీరు రు. 2,266 కోట్ల విలువ చేసే ఆస్తుల్ని మీరు వారికి అప్పజెప్పారు. నేను ముఖ్యమంత్రిగారిని అడిగేదేమంటే, అదే స్థలంలో మీరు ఆక్షన్ వేసారు. మీకేం బాధ లేదు. మీరందరూ కూడా చాలా మంది భాగస్వాములున్నారు. కొంతమంది పెద్దమనుషలు కూడా భాగస్వాములుగా వున్నారు. నేను కాదనను. చాలా మంది భాగస్వాములు వున్నారు కాబట్టి, వీటన్నింటిలో డెఫినెట్‌గా మీకు సంఘీభావం బాగా వుంటుంది. దాంట్లో ఏమాత్రం అనుమానం లేదు. నేను అడిగేది ముఖ్యంగా ఇది వాస్తవం అవునా? కాదా? దానికి సంబంధించిన రికార్డ్సు స్పీకరు గారి దగ్గర పెడతారా? పెట్టి ఆవిధంగా మీరు రు. 2,200 కోట్లు రికవరీ చేస్తారా? అని అడుగుతున్నాను. ఈ మధ్యకాలంలో దళారీగా ఏపిఐఐసి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో, మహబత్‌నగర్‌లో, తుమ్మలూర్, ముంజాల్ గ్రామాల్లో 690 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్‌కు పెట్టారు. పెట్టిన తరువాత ఇన్‌ఫ్లుయెన్స్ చేసి 470 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ తీసేసారు. ఎందుకు తీసేసారో కనీసం అద్దైనా చెప్పగలుగుతారా?

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు ఇంత మాట్లాడితే, మళ్లా దానికి రిప్లై కూడా రాదు. Please be specific and kindly conclude it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. నేను ఊరి పేరు చెప్పాను. ఏపిఐఐసి ఎందుకు విత్‌డ్రా చేసారని అడుగుతున్నాను. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పని చెబుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం వారు వేల ఎకరాలు ఇచ్చారు, లక్షల ఎకరాలు ఇచ్చారు. దాదాపు ఒక లక్ష ఎకరాలు ఇచ్చామంటున్నారు. అదేవిధంగా ఎస్.ఈ.జడ్.లు ఇచ్చామంటున్నారు. ప్రపంచంలో ఎవరూ పెట్టివుండరు, హైదరాబాదులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కూడా ఎస్.ఈ.జడ్.లు ఇచ్చే పరిస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది. ఎకరాకు రు. 25 లక్షలు మీరు ముడుపులు తీసుకొని మొత్తం ధారదత్తం చేసే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను, ఇంతకుముందు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోసం సైబరాబాదు క్రియేట్ చేసాము. ఎవరెవరికి ఎంతెంత ల్యాండ్ ఇచ్చామో మీరు ఒకసారి వెరిఫై చేయండి. మేము ఏఏ కంపెనీకి ఎంత ల్యాండ్ ఇచ్చాము, ఎవరెవరు ఎంతెంత ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసారు, మీరు వచ్చిన తరువాత ఎన్ని భూములు ఇచ్చారు, ఎంత ఎంప్లాయ్‌మెంట్ వచ్చిందో చెప్పండి. మీరు ఎస్.ఈ.జడ్. ల పేరుతో పేద రైతుల పొట్టగొట్టి, మీ ఇష్టప్రకారం లూటీ చేయలేరు. ఈ కాంగ్రెసు పార్టీ వారు ఢిల్లీలో ఒకమాట మాట్లాడారు. ఎక్కడా వ్యవసాయానికి అనువైన భూములు ఎస్.ఈ.జడ్.లకు తీసుకోలేదని చెప్పారు. నీటిపారుదల వుంటే తీసుకోలేదని చెప్పారు. మీరు తీసుకున్న 71 ఎస్.ఈ.జడ్.లలో కూడా అన్నింటికీ నీటిపారుదల వుండే భూములు, రెండు పంటలు పండే భూములే తీసుకున్నారు. ఇది న్యాయమా? ఇప్పటికైనా సరే మీరు ఆ భూములకు మార్కెట్ రేటు కట్టిస్తారా అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదేమాదిరిగా అధ్యక్షా, ఈ రోజు.....

మిస్టర్ ఛైర్మన్ : ప్లీజ్, చంద్రబాబు నాయుడు గారు మీరు కంప్లీట్ చేయండి. Then Narasimhaiah garu, and then two to three other Floor Leaders.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇరిగేషన్‌లో మీరు ఇన్ని పనులు చేసామన్నారు. జలయజ్ఞం చేసాము దానివల్ల ఆయకట్టు పెరిగిపోయిందన్నారు, కానీ నేనొక పక్క ఉత్పాదక శక్తి తగ్గిపోయిందని చెప్పాను. రెండవది ఇరిగేషన్ కెనాల్స్‌కు సంబంధించి మీరిచ్చిన ఫిగరే ఇది. పేజి నెం. 219, అనెక్జర్ 5.8 లో దీన్ని

మీరిచ్చారు. Gross Area Irrigated 1998-1999లో 22.86 లక్షల హెక్టార్లు, 1999-2000లో 22.08 లక్షల హెక్టార్లు, ఇప్పుడు లేటెస్ట్‌గా చూస్తే 2005-2006 లో 22.31 లక్షల హెక్టార్లు. మీరు జలయజ్ఞం చేస్తే, ఆ నీళ్లు ఎక్కడికి పోయాయని అడుగుతున్నాను. మీరు జలయజ్ఞం చేస్తే అడిషనల్ ఆయకట్టు వచ్చిందా అని అడుగుతున్నాను. అడిషనల్ ఆయకట్టు రాని జలయజ్ఞం వల్ల ప్రజలకు మాత్రం అప్పులు, మీ కాంట్రాక్టరుకు మీకు మాత్రం డబ్బులు ధనయజ్ఞం. ఆ విధంగా రాష్ట్రం మొత్తం మీద చూస్తే ఆయకట్టు పెరగలేదు. కానీ ఇది నేను చెప్పింది కాదు, ఇవన్నీ కూడా మీ ఫిగర్స్. మీ ఫిగర్స్ ఈ విధంగా వున్నప్పుడు సమాధానం ఏం చెబుతారో మీరే చెప్పాల్సిన అవసరం వుంది. అదే విధంగా, విద్య విషయం మాట్లాడారు. విద్య విషయంలో అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. క్వాలిటీ బాగా తగ్గిపోయింది. వారు కాన్సెప్ట్ స్కూళ్లు పెడతామంటున్నారు.

MR. SPEAKER: Chandrababu Naidu garu, please complete in the next one to two minutes. మళ్లా బడ్జెట్‌పై దేవేందర్ గౌడ్ గారు ఇనిషియేట్ చెయ్యాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇప్పుడు మీరు చూస్తే అధ్యక్షా, 2003-2004లో ఎస్ఎస్‌సి 80.57 శాతం ఫలితాలు వచ్చాయి. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 2006-2007కు 71.65 శాతానికి తగ్గిపోయింది. మీ మూడు సంవత్సరాలు కూడా రిజల్ట్స్ పూర్తిగా తగ్గిపోయాయి. దానికేం చెబుతారో మీరే చెప్పాలి.

(మా ప్రభుత్వంలో కాపీలు కొట్టలేదు, కాబట్టి ఫలితాలు ఆ విధంగా వున్నాయంటూ కొంతమంది అధికార పక్ష సభ్యులు అనసాగారు)

టీచర్లనే ఇవ్వలేదు. ఇంక కాపీలు కొట్టేది తరువాత విషయం. దాదాపు 90 వేల టీచర్ల పోస్టులు ఎలిమెంటరీ స్కూళ్లలో ఖాళీలు వున్నాయి. స్కూల్సు మూసివేశారు. అది కూడా అవమానం. అందుకు మీరు సిగ్గుపడాలి. ఈ రోజు ఏదో క్షమించమని చెప్పి, మీరు తప్పించుకోవాలని చూస్తున్నారు అది మంచిది కాదు. అదే మాదిరిగా అధ్యక్షా, హౌసెస్ కట్టామని అన్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పారు సాట్యురేషన్ పాయింట్ అని. మొత్తం లక్షలు లెక్క చెబుతున్నారు, కానీ వీళ్లిచ్చిన లెక్కలు చూస్తే మొత్తం ఇరవై లక్షలు దాటలేదు. 2004-2005 లో చూస్తే 5,22,000, 2005-2006 లో 6,83,000, 2006-2007 లో 5,73,000, ప్రస్తుత సంవత్సరంలో 5,71,000 అన్నీ లెక్కేసుకున్నా కూడా ఇరవై లక్షలు దాటలేదు. ఇంకొక పక్క డూప్లికేషన్ జరిగింది. అంతకుమునుపు కట్టనటువంటివి వున్నాయి, అవన్నీ క్యాన్సిల్ చేసుకుంటూ మీరు ఇచ్చివున్నారు. ఏ లెక్క చూసినా, అందులో కూడా మీరిచ్చిన లెక్కలు చూస్తే మాత్రం చాలా ఇళ్లు నలగురు పేరుతో ఒక ఇల్లు కట్టుకున్నారు. ఆవిధంగా మీరు చూస్తే అధ్యక్షా, పేదవాళ్లెవరూ ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. మీరిచ్చే రు. 50,000 తో ఎక్కడా ఇల్లు రాదు. సిమెంటు ధరలు, స్టీలు ధరలు పెరిగాయి, మీరిచ్చేదానికి అదనంగా రు. 25 వేలు ఖర్చయ్యే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ముఖ్యమంత్రిని అడుగుతున్నాను ఎంతమంది ఇళ్లు పూర్తి చేసుకున్నారు? కనీసం ఇప్పటికైనా మీ దగ్గర లెక్కలు వున్నాయా? ఎంతమందికి వాలంటరీ డిస్క్లోజర్ ఇచ్చారు? ఎంతమందికి దీంట్లో దుర్వినియోగానికి సంబంధించి పనిష్మెంట్లు ఇచ్చారో చెప్పాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాము. ఇవన్నీ క్వశ్చన్స్ అధ్యక్షా, నేను నోట్ చేసుకోమని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు, ఇది ముఖ్యమంత్రి గారి రిప్లైకి క్లారిఫికేషన్. లేకుంటే రిప్లైకి, రిప్లై అంటే మాత్రం కుదరదు. You cannot go on like this. Please you just seek clarification. Chandrababu Nayudu garu, please conclude. Please complete.

("చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఎన్ని ఇళ్లు కట్టారో ఇప్పుడు లెక్క చెప్పమనండి చూద్దాము, స్పెషల్ డిస్కషన్ తీసుకున్నారు వారు" అంటూ అధికార పక్ష శాసన సభ్యులు శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి నుంచి తీవ్ర అభ్యంతరం )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఎంత దారుణమంటే.....

(అంతరాయం )

అధ్యక్షా, ఒక్క విషయం చూడండి మీరు. ఎంతగా వాళ్లకు లెక్కల మీద ధ్యాసంటే, అదేమాదిరిగా ఇక్కడ వుండేటువంటి మంత్రులందరూ ఎంత దారుణంగా రిప్లైలు ఇచ్చారంటే, ఇదే అసెంబ్లీలో 05.02.2008 మొన్నే రిప్లై ఇస్తూ మొత్తం 2006-2007లో పూర్తి చేసిన ఇళ్లు 11,86,031 అని చెప్పారు. మళ్లా రిపీట్ చేస్తున్నాను అధ్యక్షా, మీరు కూడా అర్థం చేసుకొని మా రెస్క్యూకి రావాలి.
మ. 12.50

మళ్లా రిపీట్ చేస్తున్నాను రు.11,86,031, 2006-07వ సంవత్సరంలో పూర్తయినది. కానీ వీళ్లు ఇచ్చిన లెక్క 5,73, 746 ఇళ్లు. ఈ లెక్కలు అన్నీ ఎకనమిక్ సర్వేలో ఉన్నాయి.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం )

MR.SPEAKER: Yes, Chandrababu Naidu garu, please complete.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : 12 లక్షల ఇళ్లు అని చెప్పి ఇక్కడ 5,73,000 ఇళ్లు అని లెక్కలు చూపిస్తున్నారు. రాత్రికి రాత్రే ఆరు లక్షలు పెరిగిపోయాయా? ఇప్పుడు మీరు చెప్పే లెక్కలన్నీ తప్పుడు లెక్కలు కాదని చెప్పడానికి గ్యారంటీ ఏమిటి? పవిత్రమైన అసెంబ్లీలో ఈ విధమైన తప్పుడు సమాచారం చెప్పి, ప్రజలను మభ్యపెడుతున్నారు. నిజంగా చెప్పాలంటే హుందాగా ఉండవలసిన ముఖ్యమంత్రిగారికి పేషీ వారు సరైన సమాచారం అందించేలా ఉండాలి. మీ అధికారులు సరైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి. ఎవరు ఆ విధంగా చెయ్యలేదో వారిపై చర్యలు తీసుకోవాలి. గవర్నమెంటు వారిపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. మీరు కావాలని ఈ హౌస్‌ని తప్పుదోవ పట్టిస్తున్నారు తప్ప ఇంకోటి కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అనసాగారు.)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇప్పుడే ఎంప్లాయిమెంట్ గురించి నేను అది చేశాను, ఇది చేశాను అని చెప్పారు. ఇప్పుడు నే ను చెప్పేవన్నీ కూడా వారి ఫిగర్సే. మార్చి 2003 వ సంవత్సరానికి గాను రాష్ట్రంలో ఉన్న ఎంప్లాయిమెంట్ 21,00,789. ఇందులో కూడా గవర్నమెంటులో 14,75,454, ప్రైవేటు రంగంలో 6,25,355. ఈ విధంగా ఎంప్లాయిమెంటు 21 లక్షలనుండి 20 లక్షలకు తగ్గిపోయింది .

MR.SPEAKER: What I will do is, we will have one round from other Members. Let the Government reply now. Otherwise, you won't even get an answer. Even there are other Members to speak. It is almost 50 minutes. దానికి మళ్లా సమాధానం రావాలి కదా.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఆరు గంటలు మాట్లాడితే మీరు ఒక్క నిముషం కూడా ఆయనకు అడ్డు చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు, మీరు మూడు గంటలు మాట్లాడారు. ఎందుకలా మాట్లాడతారు? ఇది రిప్లైకి రిప్లై కాదు కదా. ఇది రిప్లై పైన క్లారిఫికేషన్స్. జనరల్ ఇష్యూస్‌ని టచ్ చెయ్యండి. Please conclude now.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. మార్చి 2003వ సంవత్సరంలో 21,00,789 ఉద్యోగాలు ఇస్తే అదే మార్చి 2007వ సంవత్సరంలో 20,38,499 ఇచ్చారు. మీరు ఇచ్చిన లెక్క ప్రకారం దాదాపు లక్ష ఉద్యోగాలు తగ్గిపోయాయి. దీనికి మీరే బాధ్యులు. మీరు డబ్బులు ఖర్చు పెట్టామని చెబుతున్నారు కానీ, ఈ ప్రభుత్వానికి దోపిడీ చెయ్యడంలో ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో ఉపాధి కల్పించడంలోను, నిరుద్యోగులను ఆదుకోవడంలోను లేదనడానికి ఇదొక ఉదాహరణ.

MR. SPEAKER: Yes, please conclude now. Nomula Narasimhaiah garu would be the next speaker. Please complete.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : ఇకపోతే సంక్షేమం గురించి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రిగారు వెనుకబడిన వర్గాలవారికి మంత్రిపదవులిచ్చామని మాట్లాడుతున్నారు. మంత్రిపదవులలోనే కాదు అన్ని పదవులలోకూడా వెనుకబడిన వర్గాలవారికి సముచితమైన న్యాయం జరగాలి. బడ్జెట్‌లో కూడా న్యాయం జరగాలి. మా పార్టీలో ఇచ్చామా? లేదా? అనేది మీ పార్టీలో ఉండే వెనకబడిన వర్గాలవారినడగండి. అందుకే వారందరూ ఏమీ మాట్లాడడం లేదు. వారికి కూడా తెలుసు అందరినీ మీరు అణగదొక్కారని.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

MR. SPEAKER: Please complete.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. మంత్రిపదవులు కూడా చాలా తక్కువ ఇచ్చారు. రాజ్యాంగ పరంగా వచ్చే పదవులలో ఎమ్.ఎల్.ఏలలో మీరు ఎంత మందిని ఇచ్చారు. ఈ రోజు చూస్తే, ముఖ్యమంత్రిగానీ, గవర్నమెంట్ నామినేట్ చేసే స్పీకర్ పదవిగానీ, ఛీఫ్ విప్ గానీ, లోకాయుక్తగానీ, హ్యూమన్ రైట్స్ కమీషన్‌గానీ, పబ్లిక్ సర్వీస్ కమీషన్ గానీ, పంచాయితీ రాజ్ ఎలక్షన్ కమీషన్ గానీ, ఏ.జి గానీ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ గానీ, టెంపుల్ బోర్డ్స్ గానీ, వెనుకబడిన వర్గాల వారికి మొత్తం ఎన్ని పదవులిచ్చారో చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎంత మందికి పదవులిచ్చిందో? ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఏ విధంగా చేస్తున్నారో? ఏ విధంగా అణగదొక్కుతున్నారో చర్చించడానికి మేము మేము సిద్ధం . దీనిపై మాట్లాడడానికి ప్రభుత్వాన్ని ముందుకు రమ్మని మేము డిమాండ్ చేస్తున్నాము.

MR..SPEAKER: That's enough. Now, Nomula Narsimhayya garu please .......

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : నేను రెండు గంటల సమయం అడిగాను అధ్యక్షా.

MR.SPEAKER: How can you ask? ఇప్పుడు మీరు 2 గంటలు మాట్లాడడానికి సమయం కావాలని అడుగుతున్నారు, వారు 6 గంటలు మాట్లాడారని మీరు 6 గంటలు మాట్లాడడానికి ఎలా కుదురుతుంది? This is not the way. You have to conclude now.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా: సుపరిపాలన గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. జి.వో.ఎమ్.ఎస్.నం .930 అనేది నా నోటీసుకు రాలేదు, నేను సంతకం పెట్టలేదు, నేను యాక్షన్ తీసుకుంటాను అని చెప్పారు. సి.ఎస్. తో ఒక కమిటీ వేశారు. అదే బయటకు వెళ్లి మీడియా మీద వాచ్ పెడితే తప్పేమిటి? జి.వో 930 తీసుకువస్తే తప్పేమిటి అన్నారు. ఇది కంటెప్ట్ కాదా అధ్యక్షా. హౌస్‌ని మిస్ లీడ్ చెయ్యడం కాదా? ముఖ్యమంత్రిగారిని ఇదేనా మీ సుపరిపాలన అని అడుగుతున్నాను. సి.బి.ఐ ఎన్క్వైరీ వేసిన తరువాత కూడా మంత్రులుగా ఉండడానికి అర్హులా? ఇంకొక పక్క సమాల్ రిపోర్ట్ ఇచ్చిన తరువాత ఆ రిపోర్ట్‌మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ముఖ్యమంత్రిగారి సెక్యూరిటీ ఆఫీసర్ డి.పి.ఇ.పి లో మొత్తం ఇన్వాల్వ్ అయ్యారని చాలా స్పష్టంగా రిపోర్ట్స్ వచ్చాయి. ఇదీ మీ సుపరిపాలన. అదే విధంగా చూస్తే సర్వశిక్ష అభియాన్ లో .......

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత మీరు మాట్లాడండి. Please be seated. That is enough.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అయిపోయింది ఇంకొక 5 నిముషాలు అధ్యక్షా.

MR.SPEAKER: You have taken almost 55 minutes. Now please be brief.Narasimhaiah garu.

(INTERRUPTIONS CONTINUED FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

You know very well. What is this? మీరు ఇంత సేపు మాట్లాడితే ఎలా? మిగతా ఫ్లోర్ లీడర్స్ ఎప్పుడు మాట్లాడతారు ? నర్సింహయ్యగారు మీరు బ్రీఫ్‌గా 5 నిముషాలలో పూర్తి చెయ్యండి. నేను 20 నిముషాల నుండి కంప్లీట్ చెయ్యమని చెబుతున్నాను. ఇది డిబేట్ కాదు. ఇది పోటీలు పడే కార్యక్రమం కాదు. This is only clarification. .ఇటు సవాల్ అటు సవాల్ అనేది ఉండదు కదా. మీరు అడిగిన దానికి వారు సమాధానం చెప్పారు. If you do not agree, తీర్మానం వచ్చినప్పుడు దానికి ఓటు వేయకండి. That is the way it should go. Now, almost one hour, Chandrababu Naidu garu please complete in two minutes.
మ.1.00

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: తెలుగు దేశం పార్టీ రాష్ట్రం కోసం ఆర్థిక సంస్కరణలు ఆ రోజు అమలు చేస్తే కొన్ని ఫలితాలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఎవరైనా మామిడితోట పెడితే 5 సంవత్సరాలు దానిని పెంచాలి. నీరు పోయాలి, ఎరువు వేయాలి అన్ని చేసిన తరువాత ఫలితాలు వస్తాయి. 5,6 సంవత్సరాల తరువాత దాని ఫలితాలు వస్తావుంటే ఇది మా గొప్ప అనే పరిస్థితికి వస్తున్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజిలు ఎవరు ప్రవేశపెట్టారు? సైబరాబాదు ఎవరు క్రియేట్ చేశారు అండీ? ఐఎస్‌పి ఎవరు తెచ్చారు అండీ? ట్రిపుల్ ఐటి ఎవరు పెట్టారండీ? నల్సార్ ఎవరు తీసుకొచ్చారు? మైక్రోసాఫ్ట్, ప్రపంచంలో ఉండే కంపెనీలు ఎవరి ద్వారా వచ్చాయి? ఈ ముఖ్యమంత్రిగారు మామూలు రోడ్డునపోయే ఏ చిన్న పిల్లవాడిని అడిగినా అతను కూడా

తెలుగు దేశం పార్టీ వారు  తెచ్చారని చెబుతారు తప్ప మీరు తెచ్చారని ఎవరు చెప్పరు.  అలాంటిది ఈ రోజు గొప్పకుపోతూ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి వెనుకాలబడ్డ మీరు, అసలు విషయాలు మర్చిపోయారు. ప్రతి మండలానికి ఫైవ్ స్టార్ హోటలు, ఎయిర్ కనిక్టివిటి, ఎయిర్‌పోర్టులు, 4 లైన్ల రోడ్లు అని  మాటలు చెప్పే పరిస్థితికి వస్తున్నారు. నీళ్ల గురించి మాట్లాడడం లేదు, ఊర్లో ఉండే సమస్యలు గురించి  మాట్లాడే పరిస్థితి లేదు.   ఇవి అన్ని మాట్లాడే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఈ రిపోర్టు 2006  National Crime Records Bureau published by the Government of India. దీంట్లో చూస్తే అన్నింటా మనమే నెంబరు వన్ మీకు అనుమానం వద్దు.  లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉత్తరప్రదేశ్, బీహార్‌లో లేదు. ఆంధ్రప్రదేశ్ అధమ స్థానంలో నెంబరు వన్‌గా భారతదేశంలో ఉండడం సిగ్గుచేటు.   ఆ  విషయం తప్పించి లా అండ్ ఆర్డర్  బాగుందని మీరు చెప్పుకుంటున్నారు.   ఎక్కడ లా అండ్ ఆర్డర్  బాగుందండీ? ఈ రోజు మీ కడప నుంచి మొత్తం మీ మనషులు వచ్చి రాష్ట్రం అంతా దోపిడి చేస్తే బాగుందా? పులివెందుల నుంచి మీ ఫాలోయర్సు వచ్చి చేస్తున్న కడప దౌర్జన్యాలు స్పృతిమించిపోతున్నాయి. సీమ ముఠాలు బీభత్సం  కడప గడప తొక్కేరో జాగ్రత్త , అన్నదాతపై పిస్తోలు, బాంబులు  తీయండ్రా వేసేద్దాము. మీ పులివెందుల నుంచి మీ మనుషులు వచ్చి రాయలసీమకు, రాష్ట్రానికి చెడ్డపేరు తెస్తూ అప్రతిష్టపాలుచేసే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవం అని చెప్పి మీకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Now, it is over. No more on this.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, 2006 సంవత్సరంలో మొత్తం భారత దేశంలో రాజకీయంగా 159 మందిని చంపివేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే  తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు 83 మంది చంపివేయబడ్డారు. 53 శాతం పొలిటికల్ మర్డర్సు జరిగాయి.  ముఖ్యమంత్రిగారు దీనికి తప్పకుండా సమాధానం చెప్పాలి ఎందుకంటే  ఒక బాధ్యత వుంది. ముఖ్యమంత్రిగారు 31-3-2004 లో మీరు ఇచ్చిన  ఆస్థులు వివరాలు, మీ ప్రాపర్టీ 54 లక్షల 50 వేలు రూపాయలు,  మీ సతీమణి పేరుతో ఉండేది .07 లక్షల రూపాయలు,  అదే మాదిరిగా మార్కెటు వ్యాల్యు భూములను గురించి,  మీ కుమారుడు పేరుతో వుండే ఆస్థుల  గురించి ఇచ్చారు. మీ ఇన్‌కమ్ ఏమి ఇచ్చారు అంటే 2003-04లో మీరు ఇచ్చింది 10 లక్షల రూపాయలు, మీ భార్య పేరుతో 5 లక్షల 50 వేల రూపాయలు,  మీ అబ్బాయి పేరుతో 11 లక్షల రూపాయలు, ఇది మీరు ఇచ్చిన ఇన్‌కమ్.  ఇది మీరు ముఖ్యమంత్రి కాకమునపు ఇచ్చింది. పంజగుట్ట కాలనీలో  ఇల్లు అమ్మివేశామని అన్నారు. జూబిలి హిల్సులో ఇల్లు కట్టుకోడానికి డబ్బులు లేవు కాబట్టి  ఇంటి జాగా అమ్ముకుంటామని చెప్పారు.   ఈ రోజు అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నారు నాకు ఏమి అభ్యంతరం లేదు.  మా అబ్బాయికి బినామీ ఆస్థులు లేవు 40 కోట్ల రూపాయలు ఆదాయం సంవత్సరానికి వుందని మీరే ఒప్పుకున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ పే చేస్తున్నారా లేదా ఎంక్వైరీ  జరగవలసిన అవసరం వున్నది.  2003-04లో లక్షల్లో ఉన్న ఆదాయం, రెండు సంవత్సరాలలో 40 కోట్ల రూపాయలకు వచ్చింది, ఎక్కడ నుంచి వచ్చిందో చెప్పాలి.   సిమెంటు ఫ్యాక్టరీలు పెట్టారు, స్టీల్ ఫ్యాక్టరీలు పెట్టారు, మీకు ఆదాయం బాగా వస్తుంది, ప్రజలకు ఆదాయం వచ్చే పరిస్థితి లేదు.

MR.SPEAKER: Chandrababu Naidu Garu, it is only a repetition. నర్సింహయ్యగారు నెక్సు, మీరే వుంటారు, ప్లీజ్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా,  వారు అన్నారు,  మీరు వూహించలేదని మమ్ములను అడిగారు. మేము ఊహించలేదు. దానికి కారణం ఏమంటే  4 సంవత్సరాలలో 5 వేల మంది రైతులు

ఆత్మహత్యలు చేసుకుంటారని మేము ఊహించలేదు. ముఖ్యమంత్రిగారి కార్యాలయమే దోపిడికి కేంద్రంగా తయారు అవుతుందని మేము వూహించలేదు. పేద ప్రజలకు వైద్యం దొరకదని ప్రభుత్వ ఆసుపత్రులు బాధ పడతాయని మేము వూహించలేదు.

MR.SPEAKER: What is that you are trying to say? Yes, Nomula Narasimhaiah Garu, you are a person with lot of experience. ఇవి అన్నీ రిపిటీషన్, చంద్రబాబునాయుడుగారు ఏమి అడుగుతున్నారు, ఏమిటి ఇది? Is this the way?

శ్రీ నారా చంద్రబాబునాయుడు:అధ్యక్షా, జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం జరుగుతుందని మేము వూహించలేదు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కట్టని ఇళ్లకి బిల్లు తీసుకుంటారని మేము ఎప్పుడు కూడా వూహించలేదు. ఆదర్శ రైతుల పేరుతో కాంగ్రేస్ కార్యకర్తలను అర్హతలేని వారిని ఆదర్శరైతులుగా వేస్తారని వూహించలేదు. ఇంటి జాగా అడిగితే పేద వాళ్లను తుపాకి గుళ్లతో బలి తీసుకుంటారని మేము అనుకోలేదు. పురుషులకు కూడా వితంతువుల పేరుతో పెన్షన్సు ఇస్తారని మేము వూహించలేదు. మసీదులలో, మందిరాలలో బాంబు పేలుళ్లు జరుగుతాయని మేము వూహించలేదు. రాష్ట్రంలో మేము కాపాడిన భూములను ఆక్రమించుకోవడమే కాకుండా విపరీతంగా అమ్మివేస్తారని మేము వూహించలేదు. రాష్ట్రంలో అవినీతి డబ్బులతో పెద్దఎత్తున ఇండస్ట్రీస్ పెడతారని మేము వూవించలేదు. మహిళల తాళిబొట్లు కూడా తీసి జైల్లో పెడతారని ఎప్పుడు కూడా మేము వూహించలేదు. రైతులను తీసుకెళ్లి జైల్లో పెడతారని మేము వూహించలేదు. ఆయేషా లాంటి అమ్మాయిల హత్య జరిగితే పట్టుకోలేని అసమర్ధతో ఈ ప్రభుత్వం ఇట్లా వుంటుందని మేము వూహించ లేదు. ఇవి కప్పిపుచ్చుకోవడానికి ప్రచారానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని మేము ఎప్పుడు కూడా వూహించలేదు.

మిష్టర్ స్పీకర్: ఇవి అన్ని క్లారిఫికేషన్స్ అంటే, what is this? This is not proper. ఇదా పద్ధతి అండీ, ఎవరికి ఇష్టం ఉన్నట్లు వారు మాట్లాడుతాము, వెళ్లిపోతాము అంటే, already you have taken one hour time. ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు మీరు చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నిన్న అంత సేపు మాట్లాడితే ఈ రోజు మాట్లాడితే ఒక్క నిమిషం మీరు అడగలేదు. ఇదే హౌస్‌లో నేను, అందరం అడిగాము. ఈ రోజు కంప్లీట్ చేద్దామని, నిన్న పోతూ పోతూ, మమ్ములను అడగకుండా హౌస్‌లో మీరు తీసుకొనే సర్వాధికారాలు మీకు ఉన్నాయి, కాని మీరు మమ్ములను అడిగినట్టు అడిగి మేము చెప్పినా వాయిదా వేసుకొని వెళ్లారు.

MR.SPEAKER: At what time did the House adjourn yesterday? నిన్న ఎన్ని గంటలకు అడ్జర్న్ అయింది అండీ ? What is this?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రిగారు ఎన్ని గంటలు మాట్లాడినారు, సర్?

MR.SPEAKER: It is not proper. What is this?

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారికి కూడా చెప్పండి మీరు,

MR.SPEAKER: As you are the Leader of the Opposition, whatever you have said, I have been allowing you.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు మాట్లాడినా ఏమి చేశారు?

మిస్టర్ స్పీకర్: ప్రత్యేకమైన సమస్య వచ్చింది, క్లారిఫికేషన్సు అని వన్ అవర్ మాట్లాడినారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఓ.కె. మైక్ కట్ చేయండి.

మిస్టర్ స్పీకర్: నేను మొదలే చెబుతూవస్తున్నాను. What is this? ఫైనల్‌గా స్పీకర్‌పైనే ఆరోపణలా? మీరు already 3 గంటలు మాట్లాడినారు, వన్ అవర్, వన్ అవర్ వారు మాట్లాడినారు, ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చింది. క్లారిఫికేషన్సు ఈ విధంగా వుంటాయా, ఇప్పుడు చేప్పే దానికి సమాధానం రావాలి కదా? మళ్లీ 4 గంటలు అంటారు, మళ్లీ రెండు గంటలు. As you are the Leader of the Opposition, I have been allowing you. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రెండు నిముషాలు తీసుకొని వైండ్ అప్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్: రెండు నిముషాలు అని ఎంత సేపు నుంచి అంటున్నారు. ఎప్పటి నుంచి చెబుతూ వచ్చారు. Do not compel me to cut the mike.
మ.1.10

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఒక ముఖ్య మంత్రిగా వుండి ఫైల్ చూడకుండా, చదువకుండా సంతకాలు పెడతారని, అదే మాదిరిగా సంతకాలు పెట్టి జి.ఓ.,లు ఇచ్చిన తర్వాత నేను చూడ లేదని చెబుతారని, తర్వాత జి.ఓ.,లు కూడా cancel చేస్తారని, అది కూడా ఉత్తిత్తి జి.ఓ.,లు అని అంటారని, మేము ఊహించ లేదు. అదే మాదిరిగా పరిపాలన విషయంలో ఏమి అడిగినా, ఎంత ముఖ్యమైన సమస్య మాట్లాడినా, ఎప్పుడు నవ్వుతు ఆ సమస్యను దాచుతారని, మేము ఊహించ లేదు. కేంద్రము నుంచి ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతారని, మేము ఎప్పుడు ఊహించ లేదు. అదే మాదిరిగా యువతకు ఇంత అన్యాయం జరుగుతుందని, వెనుకబడిన వర్గాలను ఇంత అణుగతొక్కుతారని, ఈ రాష్ట్రంలో మనో వేగానికి మించి అవినీతి జరుగుతుందని, మేము ఎప్పుడు ఊహించ లేదు. ఇలాంటివి అన్ని ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. అందుకనే అధ్యక్షా, ఏదైతే గవర్నర్ గారు ప్రవేశపెట్టిన గవర్నర్స్ అడ్రస్, ఈ రాష్ట్రంలో వాస్తవాలను ప్రతిబింబించే విధంగా లేదు. ఈ రాష్ట్రంలో పూర్తిగా దోపిడి జరుగుతూ వుంది. ముఖ్య మంత్రి గారు అట్టహాసంగా చేశారు. నాకు ఒకటి గుర్తుకు వస్తుంది. దుర్యోధనుడు మయసభలో ఇదే మాదిరిగా వికట్టహాసం చేశారు. చాలా భయంకరముగా నవ్వుతూ, అవహేళన చేశారు. రావణాసురుడు పది తలకాయలు వున్నాయని, నన్ను ఎవరు ఏమి చేయలేరని, ప్రపంచములో ఏ శక్తి కూడా ఏమి చేయలేదని, రా వణాసురుడు కూడా ఇదే మాదిరి విర్రవీగి పోయాడు. అధ్యక్షా, నిన్నే చూశారు. ముషారఫ్ గారు ఏదో ఊగిపోయారని, ప్రజా స్వామ్యములో ప్రజలే సాక్షి. మనము చేసే పనులన్నింటికి వాళ్లే సాక్షి. ఆ ప్రజలే తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. అది గుర్తు పెట్టుకోండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఈ రోజు బడ్జెటు మీద చర్చ మూడవ రోజు కావాలి. ఇంత వరకు చర్చ ప్రారంభము కాలేదు. బడ్జెట్ మీద చర్చించినా , చర్చించ లేకపోయినా , డిమాండ్సు పైన చర్చించినా , నాకు ఏమి ఇబ్బంది లేదు. కాని, టైమ్ ఏదైతే వుందో, ఆ టైమ్ మార్చి ఆఖరు లోపల కాకుండా beyond మార్చి కాకుండా, ఏప్రిల్‌లో పెట్టుకుందామంటే, ఈ రాష్ట్రంలో Constitutional crisis వస్తుంది. ఈ విషయం తమరికి మనవి చేస్తున్నా అధ్యక్షా.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను రోశయ్య గారి Constitutional crisisకి సంబంధించి నిన్ననే వారికి గుర్తు చేశాను. వారికి గుర్తు వున్నవో? లేవో, నేను చాలా బ్రీఫ్‌గా తమరి ద్వారా ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్‌లు అడుగుతున్నాను. తెలియజేస్తానని, దయచేసి నన్ను disturb చేయవద్దు.

1. 23 సవరణలు గవర్నర్ గారి ప్రసంగానికి సి.పి.యం., పక్షాన గవర్నర్‌గారి ప్రసంగములో ఏవి అయితే రాజ్యాంగ హక్కులు నిరాకరించ బడుతున్నటువంటి వర్గాలు ఏవి అయితే వున్నాయో, యస్సీ., యస్టీ., బి.సి., మైనారిటీ వర్గాలు మరియు ఇతర పేద వాళ్లకు సంబంధించినవి లేవని చబుతూ, వ్రాత పూర్వకంగా తమరి ద్వారా అప్ప చెప్పడం జరిగింది. నేను అనుకున్నదేమిటి అంటే గవర్నర్ గారి ప్రసంగం అంటే పాలసీ డ్యాకుమెంట్ మనము వ్రాత పూర్వకంగా ఎక్కడ వున్న ప్రభుత్వము ఏమి అన్నదో పునరాలోచించుకుంటుందేమో, కేటాయింపులలో ఏమైనా మార్పు వస్తుందోనని అనుకున్నాము. అదనపు కేటాయింపులు లేనే లేవు. ఇది అత్యంత బాధకరమైనదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ముఖ్య మంత్రి గారు చెప్పిన దానిలో కొన్ని నగ్న సత్యాలను, అసలు ఆ నగ్న సత్యాలను గుర్తించకుండానే మాట్లాడడం ఇది అత్యంత బాధకరమైన విషయం. వారు అభివృద్ధి అంటున్నారు. స్వర్ణ యుగమని అంటున్నారు. గుప్తుల కాలం స్వర్ణ యుగము హై స్కూల్ కన్న ముందు చదివినారు. వారు డాక్టర్ కాబట్టి దాని తర్వాత చదువ లేకపోయినారేమో, గాని గుప్తుల కాలం స్వర్ణ యుగానికి సంబంధించినటువంటి మాట ఏమంటే సర్, స్వర్ణ యుగము అని ఎందుకు అన్నారు. కారణాలు ఏమంటే నేను ఒకటి, రెండు చెబుతాను. రోడ్డు ప్రక్కన చెట్లు నాటడం, పన్నుల భారము తగ్గించడము, వారికి సకల సంపదలు కలిగి వుండడము. మీరు అదే స్వర్ణ యుగము అని అనుకున్నారు. కాని, మీరు ఆ రకమైన స్వర్ణ యుగమే ఇప్పుడు మీ చుట్టు వున్నటువంటి కొంత మంది పెద్దలకు ఆ రకమైనటువంటి సౌకర్యాలు వస్తున్నాయని అనుకుంటున్నారా? మేము అడిగేది ఏమంటే, అయ్యా, ఆ రోజు పంచములు స్వర్ణ యుగములో ప్రక్కన వుండే వారు. శూద్రులు ప్రక్కన వుండే వారు. కనీసం దళితులు నడుస్తే వాని కాలు గీతలు చెడిపేందుకు కమ్మ కట్టే వారు. ఆ కమ్మ కట్టుకొని పోవాలి. ఉమ్మి వస్తే దానిలో ఉమ్మాలి. ఆ రకమైనటువంటి స్వర్ణ యుగాన్ని మీరు ఈ స్వర్ణ యుగముగా మాట్లాడుకుంటే ఇది అత్యంత బాధాకరము. ఆక్షేపణీయకమని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. మీరు అనుకున్న స్థూల ఉత్పత్తి గాని, జాతీయ ఉత్పత్తి గాని, సగటు ఆదాయం గాని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము abnormalగా పెరిగిపోయింది. వ్యవసాయానికి ఇప్పుడే మనం ఎకనామిక్ సర్వే ద్వారా చూస్తే, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గినాయి. ఈ ఉత్పత్తి ఎక్కడ నుంచి వచ్చింది? పారిశ్రామిక ఉత్పత్తి 0.50 శాతం, 1.00 శాతం వాళ్ల ఉత్పత్తిని మొత్తము ఏడున్నర కోట్లలో కలిపితే 80 శాతం మొత్తం పేదలు కదండీ. వీరి అందరికి పెరిగిందని అనుకుంటే ఇంకా గుప్తుల స్వర్ణ యుగం కాకుంటే, ఏ స్వర్ణ యుగం

అనుకుంటామండీ. అందుకని మీ సగటు లెక్క చేసిన విధానాములోనే ఈ గణంకాలలోనే పెద్ద మోసము పేద వాడికి వుందనేది మీరు గమనించవలసిన అవసరము వుందని ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. మీకు స్వర్ణ యుగమే కావాలంటే, 73, 74 రాజ్యాంగ సవరణ, స్థానిక సంస్థలకు అధికారాలు, స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చినారండీ. ఇందిరమ్మ అంటే Integrated Novel Development in Rural Areas and Model Municipal Areas ఇందిరమ్మ అంటే పరిపాలన చేసిన ఇందిరమ్మ కాదు. మీ లెక్క ప్రకారంగా కాని, 73, 74 రాజ్యాంగ సవరణ స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ తెచ్చిపెట్టింది. ఏమి డబ్బులు ఎక్కువ అయినాయండీ, మీరు అధికారములోకి రాక ముందు శ్రీ జె.సి., దివాకర్ రెడ్డి గారు ఇక్కడ వుండి ఎంత ఎగిరెగిరి పడినాడండీ, మీరు ఏమి అని అడిగారండీ, అభివృద్ధి అంటే అమర్త్యసేన్ చెప్పిన దాని ప్రకారముగా నిధులు స్థానిక సంస్థల నుంచి కేటాయిస్తే, కావలిసిన వర్గాలకు వస్తుంది. రిజర్వుడ్ వర్గాలకు వస్తుంది. అది అభివృద్ధి అని చెప్పారు. అసలు ఈ అంశాలు అని మీరు మాట్లాడిన ఆరు గంటల ప్రసంగంలో వచ్చిందా? అత్యంత బాధకరమని. ఈ అంశాలు ఇప్పటికైన తమరి ద్వారా తెలియజేస్తునాను. అధ్యక్షా, ముఖ్య మంత్రి మాట్లాడిన ప్రసంగమును నేను చాలా శ్రద్ధగా విన్నాను. రేషన్ ఇచ్చినా, ఇళ్లు ఇచ్చినా , పెన్షన్‌లు ఇచ్చినా ఇతర సౌకర్యాలు ఇచ్చినా ఈ మొత్తం యస్సీ.,లకు, యస్టీ.,లకు, బి.సి.,లకు మరియు మైనారిటీలకే పోతున్నట్లుగా చెప్పారు. ఇది అత్యంత ఆక్షేపణీయం. మీరు ఇళ్లు ఇచ్చినారు. ఇళ్లు వచ్చిన పేదలకు లక్ష రూపాయల అప్పు మెడకు పడింది. ఏ నాడు ఆ అప్పు తీర్చుకుంటాడు? ఇళ్లు ఎలా కట్టుకుంటాడు. చాలా ఇళ్లు పెడింగులో వున్నాయి. దీనికి సంబంధించిన ఆలోచన పేద వాడు కట్టుకో లేదు. యస్సీ., యస్టీ., లు అయితే దాదాపుగా పునాది లెవల్‌గా వుంది. వాస్తవిక క్షేత్ర సత్యాలు ఇవి. క్షేత్ర స్థాయి సత్యాలను మరిచి పోయి మాట్లాడితే అత్యంత బాధాకరము. దీనికి సంబంధించినటువంటి ఆలోచన మీకు లేకపోవడం అత్యంత అభ్యంతరకరమని చెప్పుతున్నాను. అధ్యక్షా, మీరు చెప్పుతున్నారు. శాస్త్రీయతపై వారికి తెలివి రాదు. పాపం వారు ఆ పనిలో లేరు. అంటే మీరు బి.సి.,లకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చారు. ఈ సంవత్సరము కూడా ఇచ్చారు. నేను ఒప్పుకుంటున్నాను. కాని, చదువు కుంటున్నటువంటి వారు ఎంత మంది. యస్సీ.,లకు, యస్టీ.,లకు, బి.సి.,లకు మరియు మైనారిటీలు అంత రాష్ట్రంలోనే 61 శాతం అయితే, చదువుకున్నటువంటి వారు 15 శాతం వుంటారు. 15 శాతం పిల్లల్లో కూడా మీరనే స్కాలర్‌షిప్స్ పొందే వారు కాదు. 5 శాతం, 10 శాతం పిల్లలే స్కాలర్‌షిప్స్ పొందేది. మిగిలిన 90 శాతం పిల్లలకు ఏమి వస్తుందండీ? మీరు వాళ్లతో పోల్చుకుంటే మీరు మరల వారి దిక్కుకే పోవలసిన పరిస్థితి వస్తుంది. మీరు వాళ్లతో పోల్చుకో వద్దు. కర్ణాటక రాష్ట్రం కేటాయింపులు రూ. 2,000 కోట్లు. మహా రాష్ట్రంలో నోడల్ ఏజన్సీ వుంది. మన చుట్టు ప్రక్కల దక్షిణాది రాష్ట్రాలు కేటాయింపులు ఎక్కువగా కేటాయిస్తున్నాయని చెప్పుతుంటే మీరు కనీసం ఒప్పుకొని పద్ధతిలో లేరు. మైనారిటీ కార్పొరేషన్ గాని, యస్సీ., యస్‌టి. కార్పొరేషన్, బి.సి., కార్పొరేషన్‌లలో అప్పుల సంఖ్య ఒకసారి దయచేసి ఓపికగా జిల్లాల వారిగా తెప్పించుకొని నాలుగు సంవత్సరాల పూర్వము ఎంత మంది లబ్దిదారులకు వచ్చిందీచూడండి. దీని తర్వాత మీ స్వర్ణ యుగంలో ఎంత పెరిగిందో, చూడండి. మీరు జీతాలు తప్ప ఈ కార్పోరేషన్‌లో ఏమి లేవు. ఫెడరేషన్‌లు పెట్టారు కదా. ఒకరొకరికి ఒక ఫెడరేషన్ పెట్టారు. గొర్రెలు కాసుకొనే వారికి ఒక ఫెడరేషన్ పెట్టారు. గీత కార్మికునికి ఫెడరేషన్ అక్కడ పండుకొనే వుండే, ఎంత డబ్బు ఖర్చు పెట్టారో, ఒకసారి ఆ లెక్కలు అయిన ఇస్తారని అనుకున్నాము. ఆ లెక్కలు రానే రాలేదు. నోడల్ ఏజెన్సీలకు సంబంధించి రూ. 5,000 కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టుతారు, సబ్ ప్లాన్ ప్రకారంగా అని మేము ఊహించినాము. నోడల్ ఏజెన్సీ అని మీరు ఒప్పుకున్నందుకు, మీరు పెట్టింది ఎంత రూ. 1, 400 కోట్లకు మించి పెట్ట లేదు. మీ లెక్కలే అవి. మన ఎకనామిక్ సర్వే చూడండి. బడ్జెటు కేటాయింపు లెక్కలు చాలా వున్నాయి. ఖర్చు చేసింది దానిలో సగమే

వున్నాయి. ఉదాహరణకు మూడు సంవత్సరాలుగా మా నాగార్జున సాగర్‌కు నల్లగొండకు రూ. 544 కోట్లు ఖర్చు పెట్టి కేటాయించిన రూ. 84 కోట్లు ఖర్చు పెట్టారు.

ము.1.20

రోశయ్య గారి ఖజానా కదలకుండా పదిలంగా ఉందని ఎవరు అనుకుంటారు? ఈ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వము వారు నిధులను కేటాయిస్తున్నారు తప్ప, ఖర్చు పెట్టడం లేదు. దీని నిమిత్తమై ఎస్‌టి, ఎస్‌సి, బిసి మైనారిటీ వర్గాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. మార్చి, 19న ఈ ప్రభుత్వమునకు సంబంధించి తమ బాధలు చెప్పుకోవడం కోసం, కేటాయింపులలో తమకి కూడా వాటా వస్తుందని, తాము నూటికి 82 మందిమని తమకు రాష్ట్రప్రభుత్వం కేటాయించిన రూ. 1,00,000 కోట్లలో డైరెక్ట్‌గా ఉపయోగపడేది, కార్పొరేషన్ల ద్వారా ఉపయోగపడేది కనీసం 2,3 వేల కోట్లు ఉంటుదని ఆశించారు. కాని వచ్చే సంవత్సరానికి రెండు వేల కోట్లు మాత్రమే వారికి కేటాయించడం జరిగింది. ఇది చాలా అన్యాయమని, అత్యంత బాధాకరమైన విషయమని అధికారులకు తెలియచేస్తున్నాను.

ఆరోగ్యం విషయంలో 108 అంబులెన్స్ సర్వీస్ గురించి, సిఎమ్‌ఆర్‌ఎఫ్ గురించి అందరి కంటే నేనే ముందుగా తెలిపాను. కాని టీచింగ్ హాస్పిటల్స్ అన్ని తాళాలు వేసే పరిస్థితి వచ్చింది. జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ అన్ని నామమాత్రముగా పనిచేస్తున్నాయి. పేదలు మాత్రమే ఈ హాస్పిటల్స్‌కు వెళుతుంటారు . పెద్దలు మాత్రం చాలా తక్కువ మంది ఈ హాస్పిటల్స్‌కు వెళ్తారు. ప్రభుత్వ టీచింగ్ హస్పిటల్స్ ఉన్నాయి, వారికి అన్ని రకాల శక్తి ఉంది, వారికి అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి కావున వాటిని అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేయకుండా, కార్పొరేట్ హాస్పిటల్స్‌ను దొంగ చేతికి తాళం ఇచ్చినట్లుగా వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఈ ఆరోగ్యశ్రీ విషయంలో అత్యంత అభ్యంతరకరంగా ఉంది. సామాన్యులకు, పేదలకు వచ్చే 95 శాతం రోగాలను వీరు పట్టించుకోకపోవడం దయనీయంగా ఉంది.

చేతివృత్తుల క్రింద పనిచేసే గీతకార్మకులు అల్లాడుతున్నటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. మొత్తం ఈ రాష్ట్రంలో 1,50,000 ల బెల్టు షాపులు ఉన్నాయి. ఈ బెల్టు షాపులన్నీ గీతకార్మికులను అన్ని విధాలుగా మోసం చేస్తున్నాయి. కాని మీ ప్రభుత్వము గీతకార్మికులకు సంబంధించి ఒక జివో పెట్టి ప్రతి 50 కి.మీ. వరకు చెట్లు గీయెద్దు అంటే వారు అల్లాడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకున్నట్లే కల్లు ఉత్పత్తులను అమ్ముకోవడానికి కార్మికులకు హక్కు ఉందని ప్రభుత్వ అధికారులకు చెప్పండి. ఈ రాష్ట్రప్రభుత్వంలోని అధికారులు కల్లులో కాదు కల్తీ, తాము అమ్మే ప్రతి వస్తువులో కల్తీ ఉంది అని చెపితే వినిపించుకోనటు వంటి పరిస్థితిలో ఉన్నారు.

వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రం రైతు రాజ్యం అంటున్నారు. కాని బడ్జెట్ కేటాయింపు 2007-2008 సంవత్సరానికి సంబంధించి 3.39 శాతం ఖర్చుల నిమిత్తము కేటాయించి, 2.06 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లు ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి. ఎకానమిక్ సర్వేలు పంటల ఉత్పత్తులు తగ్గినట్లుగా తెలుపుతుంటే ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటోంది? అధికారులు మార్కెట్ దోపిడీ గురించి మాట్లాడతారేమో అనుకుంటే కనీసము ఒక్క మాట కూడ మాట్లాడలేదు. ఒక్క ప్రత్తి విషయంలోనే రూ.1000 కోట్లు మధ్యదళారులు దోచుకున్నారు. రైతు పైన రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నాయి? ఈ విషయాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం చాలా

బాధాకరమైన విషయము. నిన్న కాక మొన్న ప్రకాశం జిల్లాలో వరదలు వచ్చి పంటలు కొట్టుకుపోయాయి. వాటి విషయమై ముఖ్యమంత్రిగారు మాట్లాడి, ఏమైనా రాయితీలు ప్రకటిస్తారేమో అని వ్యవసాయదారులు ఎదురుచూస్తుంటే కనీసం ఆ ప్రస్తావనే తీసుకురాకపోవడం అత్యంత బాధాకరమైన విషయము.

ప్రధానమైనటువంటి భూపోరాటం చేస్తుంటే ఏడు మాసాలుగా తలలు పగలుకొట్టారు, కాల్చి చంపారు. అన్ని రకములయిన ఇబ్బందులకు గురిచేశారు. కేసు లేని నాయకులు లేనటువంటి పరిస్థితి ఈనాడు ఈ రాష్ట్రంలో నెలకొని ఉంది. కోనేరు రంగారావు గారు చెప్పినటువంటి ఆరు లక్షల ఎకరాల భూమి ప్రభుత్వ అధికారులు ఎన్ని సార్లు పంచారు. మిగతా భూమి ఎక్కడ ఉంది? ఎలా దానిని పంచుతారు? అసలు మీ ప్లాన్ ఏమిటి? భూస్వాహాయజ్ఞం అంటే మీకు కోపం వస్తుంది అసలు భూమి ఏ జిల్లాలో ఎన్ని ఎకరాల భూమి ఉంది? దానిపై మీ ప్రణాళిక ఏమిటి అంటే చెప్పరేంటి? భూమి పోరాటం చేసేవారిని అవహేళన చేయటం, భూస్వాహా చేసేవారికి మద్దతు ఇవ్వడం తప్ప మరొక ఉద్దేశ్యం కాదని అధికారుల ప్రవర్తన తెలయచేస్తోంది.

వ్యవసాయానికి సంబంధించి విద్యుత్, పల్లెల్లో ఏడు గంటలు వస్తుంది కాని ఉదయం పూట విద్యుత్ వుండదు. జలయజ్ఞానికి సంబంధించి ముఖ్యమంత్రి గారిని మేము పదే పదే కొన్ని వివరాలు అడిగాము. మనకున్న మిషనరీ ఎంత? మనము ఖర్చు పెట్టవలసిన డబ్బు శక్తి ఎంత? ప్రాధాన్యతా గణంలో పెట్టండి అని చెప్పాము. అయినా వినలేదు. ఈరోజు వున్నటువంటి పరిస్థితులలో పోలవరం కడుతున్నారు . పుష్కరం నిన్న మొదలైంది అన్నారు . టిడిపి వారు మొదలు పెట్టి పోయారు దానికి ఒక్కటే లైను అది పగుల్తుంది మళ్లీ బాగవుతుంది. మిగతా మూడు లైన్లు, ఐదు లైన్లు ఎప్పుడు అవుతాయి? ఈ తెలంగాణాకు మీరు ఇచ్చేది నీళ్లా, కన్నీళ్లా? ఇచ్చంపల్లి గురించి వంద సంవత్సరాల క్రితం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కోస్తాలో ఉన్నట్లుగా తెలంగాణాలో అయ్యే ప్రాజెక్టుకు రాయి వేశారు. కాని దానిని పూర్తి చేయుట లేదు. మీ అధికారులకు చిత్తశుద్ధి అనేది లేదా? కాంతాలపల్లి పురిటిలోనే మిగిలిపోయింది. 610 జివో అయిపోయిందా? అది ఎలా సాధ్యము? అన్ని విధాలుగా వెనుకబడి ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా, మెదక్ జిల్లాలకు ఒక్క చుక్క కూడా నీరు లేక అలమటిస్తున్నారు. సింగూరు జలాలు హైదరాబాదుకు తెచ్చుకుంటారు, నిజామాబాద్‌కు ఇస్తారు. కాని మెదక్‌కు మాత్రం పంపరు . ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆ ప్రాంతాలు ఏమన్నా సవితి తల్లి పిల్లలా? అక్కడి ప్రజలకు సంబంధించి ప్రభుత్వ అధికారులకు ఏమీ ఆలోచన ఉండదా? గోదావరి జలాలను తెలంగాణా ప్రాంతాలకు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా వివక్షత, పక్షపాత బుద్ధితో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. నల్గొండ ఎస్ఎల్‌బిసి సొరంగానికి రూ.1200 కోట్లు కేటాయించి, 100 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి పేదలకు వాపు, పెద్దలకు బలుపు. కాని పేదలు 80 శాతమునకు పైబడి ఉన్నారు. పెద్దలు 20 శాతమునకు లోబడి ఉన్నారు. మీకు లాభం జరుగుతుంది. నష్టమే జరుగదు, పన్నులే వేయలేదన్నారు. అంటే 50,000 కోట్ల నుండి 80,000 కోట్లకు రెవెన్యూ ఎలా పెరుగుతుంది? ఐదు పైసలు కూడా ఖర్చు పెట్టకుండానే పెరుగుతుందా? ఈ అంశాన్ని ప్రభుత్వ అధికారులు ఆలోచించవలసి ఉన్నది. హాస్టల్స్ 100 రెట్లు పెరిగాయి. ఈ రోజు గిరిజన ఎస్‌టి, ఎస్‌సి, బిసి విద్యార్థులు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. మా రాజయ్యగారికి ఈ విషయం గురించి తప్పక చెప్పాలి. భద్రాచలం నియోజక వర్గములో గల హాస్టల్‌లో కనీస మందులు లేక ఇద్దరు అమ్మాయిలు చనిపోయారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారులేమో వారి పాలన స్వర్ణ యుగము అంటున్నారు. అల్లాడుతున్నటువంటి చేతి వృత్తులు, అణాగారుతున్నటువంటి గిరిజనులు, ధళితులు, నోడల్ ఏజన్సీ పెట్టి వారిని ఎక్కిరీయడం, ఇదా

స్వర్ణయుగం? పెద్దల ఆస్తులు పెరగడమా? కాబట్టి ఏ రకంగా ఇది స్వర్ణయుగం అనడానికి వీలు లేదు. ఇది ఎన్నికల వరాలకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు తప్ప వేరే ఏమి కాదు.

రాష్ట్రంలో ఎటువైపు చూసినా అశాంతి ఉంది. త్వరలోనే ఎస్‌సి, ఎస్‌టి బిసి సంఘాలన్నీ కలసి పెద్ద ఎత్తున వ్యతిరేకతను చూపబోతున్నారు. పేదలు పువ్వెత్తున లేస్తున్నారు. ప్రాంతీయ వాదాలు కాదు మాకు కావలసింది. మా సంగతి ఏమిటి? మా బ్రతుకు ఏంటి? లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపులో మాకు బాధ్యత లేదా? డా.అంబేద్కర్ కలలు కన్నటువంటి రాసినటువంటి రాజ్యాంగములో మా భాగము ఇదేనా? ఎప్పుడూ కూడా పెద్దలకే వరాలిస్తారా? పెద్దలనే మేపుతారా? మీరు బలి ఇచ్చేది మేకలనా? పులులను కాదా? ఈ ప్రభుత్వ పాలనలో తెలంగాణా కి ఏ రకంగా లాభము లేదు. కోట్ల రూపాయలను కొంత మందికి ఇస్తున్నారు.
మ.1.30

ఈ రోజు సంపద సృష్టించేది ఎస్సీ, ఎస్టీలు, బి.సి.లు, పేదలు. చక్రం తిప్పినా, కార్మిక వర్గం అయినా అన్ని రకాలుగా కష్ట జీవులుగా ఉన్నవారు. వీరికి ఇచ్చింది మాత్రం --అందరికీ ఇచ్చింది మీరు తీసుకోండి అని అంటే మాత్రం, ముఖ్యమంత్రిగారూ మీకు చేతులు జోడించి చెపుతున్నాము మీరు అన్నిటిలోకి కలిపి ఇచ్చేది మాకొద్దు. నోడల్ ఏజెన్సీ పెట్టి, సబ్ ప్లాన్ ప్రకారం రావలసిన 16 శాతం నిధుల్ని ఖర్చు పెట్టండి. ఎస్సీ, ఎస్టీ, బి.సి.లకు సంబంధించి వాళ్ల వాళ్ల కార్పొరేషన్ల ద్వారా నిధులు ఖర్చు చేయండి. బి.సి. కార్పొరేషన్ అధికారులు గోళ్లు గిల్లుకుంటూ కూర్చొన్నారు. వాళ్ల ద్వారా ఇవ్వండి. మీ పావలా వడ్డీతో లక్షాధికారులయింది సెంటు వాసనలు వచ్చే తల్లులే తప్ప, చెమట వాసనొచ్చే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. వీటిని కనుక మీరు గమనించకపోతే, ఖచ్చితంగా మీరు చరిత్రలో మిగిలిపోతారు. చాలా మంది పోయారమ్మా చరిత్రలో. మనం కూడా చరిత్రలో మిగిలిపోతామనుకుంటే, మన అహం తప్ప వాస్తవాలు కావు. ఈ అంశాల్ని ప్రభుత్వం విస్మరించింది. ముఖ్యమంత్రి అన్ని గంటలు మాట్లాడినా ఈ అంశాల గురించి మాట్లాడనందుకు, 23 సవరణలు ఇచ్చినా, అధికారులు ముఖ్యమంత్రి చెవులదగ్గరకే తీసుకొని పోలేదు. వాటిని ముఖ్యమంత్రి దృష్టికే తీసుకుని పోలేదు. ఇది అత్యంత బాధాకరంగా నేను భావిస్తూ, ఆ 23 సవరణలను కనీసం ఆలోచించనందుకు, పేదల బాధలు, గాధలు ఇందులో రానందుకు గాను మేము గవర్నర్ ప్రసంగానికి ఏ రకంగానూ అభినందనలు తెలిపే పరిస్థితిలో లేమని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంగా ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో ప్రజలకు సంబంధించిన అంశాలపై ప్రస్తావించకపోవడం చాలా విచారకరంగా ఉంది. సరే, వారు ప్రధానంగా మన రాష్ట్రం ఎంతో బ్రహ్మాండంగా ఉందని, స్వర్ణాంధ్ర ప్రదేశ్ అని, వ్యవసాయం దండుగగా లేదు పండుగగా ఉందని బాగానే అభివర్ణించి చెప్పారు. నేను చెప్పడం కాదు, దేశ వ్యాప్తంగా సర్వే జరిగింది. వారు అన్నట్లుగానే ఇక్కడ సంపద బాగా పెరిగింది. అయితే ఆ సంపద అన్నది ఈనాటి నేషనల్ శాంపుల్ సర్వే వారు జరిపిన సర్వే ప్రకారం చూస్తే, 78 శాతం ప్రజలకు ఆదాయం అన్నది కేవలం సగటున రోజుకు రూ. 20 మాత్రమే వస్తోంది. మరి సంపద అంతా మిగిలిన 22 శాతం మంది ప్రజల చేతుల్లోనే ఉందనే విషయం నిజం కాదా అని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఈనాడు పేదలు ఆకలితో అల్లాడుతున్నారు, అలమటిస్తున్నారు. పెరిగిన ధరల వల్ల వాళ్ల కొనుగోలు శక్తి పడిపోయే పరిస్థితి ఉంది. దాని గురించి కూడా వారి నుండి సమాధానం రాలేదు.

అట్లాగే మేడమ్, ఈ రోజు మన రాష్ట్రానికి సంబంధించి చాలా బ్రహ్మాండంగా పెన్షన్లు ఇస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులకు ఇస్తున్న ఫించన్లు చాలా మంచిది అని చెప్పాము. అందరికీ పెన్షన్లు, అందరికీ ఇళ్లు అని చెప్పాము. ఇళ్లకు సంబంధించి నేను చాలా స్పష్టంగా చెప్పాను. కాని ఎస్సీ, ఎస్టీ, బి.సి.ల్లో ఈనాడు 30, 40 శాతం ఇళ్లు కూడా కట్టుకోలేకుండా ఉన్నారు. రూ.20 వేలు ఉన్న యూనిట్ కాస్ట్‌ను రూ. 40 వేలకు పెంచవలసిన అవసరం ఉందని చెప్పాను. దాని గురించి కూడా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు. మన రాష్ట్రానికి సంబంధించి రూ. 200 చొప్పున పెన్షన్లు ఇస్తున్నాము, కేంద్రం రూ. 400 ఇస్తున్నది. కాబట్టి ఆ ప్రకారం ఇవ్వండి అని అంటే, దానిపైన కూడా వారి నుండి ఎలాంటి ఆన్సర్ రాలేదు. వీటన్నింటిపైన మళ్లీ ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అలాగే ఈనాడు 80 శాతం మంది ప్రజలకి తెల్లరంగు రేషన్ కార్డులు ఇచ్చారు. వీరంతా అర్హులు కారా, తీసేయమంటారా అని అడిగారు. 80 శాతం తెల్లరంగు రేషన్ కార్డులున్నప్పటికీ, అందులో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. , అణగారిన వర్గాలకు చాలా మందికి వైట్ బదులు పింక్ కార్డులు వచ్చాయి మేడమ్. కొన్ని మండలాల్లో మండల రెవిన్యూ అధికారులు, లేకపోతే ప్రయివేట్ టి. వి. కెమోరామెన్ వాళ్లు అవినీతికి సంబంధించి పేద వాళ్లకు అన్యాయం చేశారు. 500,1000 రూ.లు తీసుకుని పింక్ కార్డు ఇవ్వవలసిన వాళ్లకు వైట్ కార్డులిచ్చారు, మరి పేద వాళ్లు డబ్బులు ఇవ్వనందున పేద వాళ్లకు వైట్ కార్డు బదులు పింక్ కార్డులు ఇచ్చారు. కాబట్టి పింక్ నుండి వైట్ కార్డులుగా మార్చే ప్రతిపాదనలు పెండింగులో ఉన్నాయి. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇందిరమ్మ ప్రభుత్వమని చెప్పుకుంటున్నప్పుడు, పింకు కార్డులు పొందిన అసలైన పేద వాళ్ల దగ్గర నుండి వాటిని తీసుకుని వైట్ కార్డులుగా మారుస్తారా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అలాగే జలయజ్ఞానికి సంబంధించి మీ నీటిపారుదల ప్రాజక్టుల నిర్మాణపు కాన్సెప్టును సిపిఐ(ఎం) పార్టీగా బలపరుస్తున్నాము. అనేకసార్లు చెపుతూ వచ్చాము. అంతరాష్ట్ర వివాదంతో నిలిచిపోయిన ఇచ్ఛంపల్లి ప్రాజక్టు నిర్మాణాన్ని కాంతాలపల్లి దగ్గర చేపట్టాలని ఇంజనీర్లు అంతా కూడా ముఖ్యమంత్రి దృష్టికి, మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దాన్ని టేకప్ చేస్తామని ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో చెప్పలేదు. గోదావరి జలాలన్నీ కిందకు పోతున్నాయి. పోతిరెడ్డిపాడు గాని ఇతర విషయాల్లో గాని మేము వ్యతిరేకంగా లేము. ఒక్క చుక్క నీరు కూడా సముద్రంలోకి పోకూడదన్నదే మా అభిప్రాయం. కాబట్టి గోదావరి నీరు మన రాష్ట్రానికి ఉపయోగపడితే మంచిది అనే భావంతో ఉన్నాము. పోలవరం ప్రాజక్టుకు సంబంధించి అవసరమైతే ఎత్తు తగ్గించి కట్టమని ఇటువంటి విషయాలన్నింటిలో మా పార్టీ చాలా స్పష్టంగా చెప్పింది కాబట్టి కాంతాలపల్లి వంటి స్కీమ్‌లు చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా లేదా అని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

రైతుల అప్పుల మాఫీ విషయానికి వస్తే, పి. ఎం. ప్యాకేజ్ కు సంబంధించి గాని, కోఆపరేటివ్ బ్యాంకుల నుండి తీసుకున్న అప్పుల రద్దుకు సంబంధించి గాని వారు చెప్పారు. ఏటా 5 వేల రూ.ల సబ్సిడీ ఇవ్వడం ద్వారా రూ. 15 వేలు ఇచ్చే దానికి ప్రతిపాదన పెట్టారు. ఇప్పటికీ మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల పరంపర ఆగడం లేదు. అందువల్ల దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు గత ప్రభుత్వ కాలంలో కరవు వచ్చింది, మా ప్రభుత్వం వచ్చాక వర్షాలు బాగా పడుతున్నాయని. ఆ కరవు ఉన్న కాలంలో సహకార

బ్యాంకుల నుండి తీసుకున్న అప్పుల్ని రీ షెడ్యూల్ చేశారు. ఆ విధంగా రీ షెడ్యూల్ అయిన అప్పులకు వడ్డీ వర్తించదని కేంద్ర నిబంధనలు చెపుతున్నాయి. అందువల్ల ఉన్న పళంగా సహకార బ్యాంకుల నుండి ఋణాలు తీసుకుని, ఏవయితే రీ షెడ్యూల్ చేయబడ్డాయో, వాటన్నింటిని రద్దు చేయించడానికి ప్రభుత్వం కేంద్రానికి లేఖ వ్రాసినప్పటికీ ఇంకా అమలు కాలేదు. కింది స్థాయిలో నోటీసులు ఇచ్చి, రైతుల్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఇప్పటికీ జప్తు నోటీసులు ఇచ్చే పరిస్థితి ఉంది. రీషెడ్యూల్ అయిన కోఆపరేటివ్ బ్యాంకుల పాత ఋణాలన్నింటిని మాఫీ చేస్తారా లేదా అని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

అలాగే విద్యకు సంబంధించి అన్ని జిల్లాల్లో యూనివర్సిటీలు పెడతామని చెప్పారు. ఈ సందర్భంగా మేము కోరేదేమిటంటే, మండలానికి ఒక జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులు పదవ తరగతితోనే మానివేసే పరిస్థితి ఉంది. దీని విషయంలో కూడా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదు.

ఐ.టి. రంగానికి సంబంధించి మాట్లాడుతూ చాలా బ్రహ్మాండంగా ఉద్యోగాలు వస్తున్నాయని చెపుతున్నారు. ఉద్యోగాలు వస్తే మంచిదే. సంతోషమే. అయితే ఈ రోజున ఉద్యోగాలకు ఎలాంటి గ్యారంటీ లేని పరిస్థితి ఏర్పడబోతున్నది. ప్రభుత్వ శాఖల్లో, సంస్థల్లో కంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులు, లెక్చరర్లు అపాయింట్ అవుతున్నారు. అవుట్ సోర్సింగ్ ద్వారా చాలా నియామకాలు జరుగుతున్నాయి. ఈ విషయం గురించి పదే పదే చర్చకు వస్తున్నది. గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈవేళ ఉద్యోగ భద్రత లేక నిరుద్యోగ యువత నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నది. దాని గురించి ఈ ప్రభుత్వాన్ని మేము పదే పదే అడిగినపుడు, మేము ఇప్పుడు జలయజ్ఞం కార్యక్రమంలో ఉన్నాము, తర్వాత ఆలోచిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎప్పుడు ఆలోచిస్తారు? కంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేసే ఆలోచన ఉందా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యపైన, ఇతర సమస్యలపైన మేము ప్రస్తావించినపుడు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఈవేళ చూస్తే, హోమ్‌గార్డులకు నెలకు రూ. 3 వేలు కూడా దొరకడం లేదు. ఆవేదనతో ఉన్నారు. కాబట్టి వీరికి కనీస వేతనాల చట్టం అమలు చేయాలి. డిసిప్లేన్డ్ డిపార్టుమెంట్ అయిన పోలీసు శాఖలో కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకపోవడం చాలా విచిత్రంగానూ, విడ్డూరంగాను ఉంది. దానికి సంబంధించి అమలు చేస్తారా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మ . 1 . 40

అలాగే ప్రాంతీయ అసమానతలకు సంబంధించి మేము అనేకచర్యలు చేపట్టాము . మేము వాటన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు . ఇంతే కాకుండా 610 జివో అమలుకు సంబంధించి అమలు కొంత జరిగినట్లు కనిపించినా ఈ రోజు చూస్తే, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో రీ ప్యాట్రియేషన్ లో అన్యాయాలు, అక్రమాలు , సీనియారిటీ ఫిక్సేషన్ చేయడంలేదు . అందులో గందరగోళం జరుగుతుంది . కావాలని మళ్లీ ఇబ్బందులు పెట్టే పరిస్థితి జరుగుతోంది . 610 జివో సంపూర్ణంగా అన్ని పద్ధతులలోను అమలుకావడంలేదు . చాలా స్పష్టంగా అడిగినప్పటికీ ప్రభుత్వం తరపునుండి సరైన జవాబు రావాలని తమరిద్వారా అడుగుతున్నాను . గిరిజన

ప్రాంతాలలో ఉన్న ఏజెన్సీ ఏరియాలలో, ఐటిడిఏలకు సంబంధించి గత 4 సంవత్సరాల నుండి డబ్బులు లేవు. కనీస సౌకర్యాలు లేవు. అసెంబ్లీలో మొన్న ప్రశ్న వచ్చినపుడు కూడా గౌరవ శాసనసభ్యులందరూ పాల్గొన్నారు. మంచినీటి సరఫరా లేదు, రోడ్లు లేవు. వీటి విషయంలో నిధులు కేటాయిస్తారా లేదా? నిధులు రిలీవ్ చేసే పరిస్థితి లేదని తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. భూయజ్ఞానికి సంబంధించి కమ్యూనిస్ట్‌పార్టీ దాదాపు సంవత్సరం నుండి భూపోరాటం చేస్తున్నది. దీనికిగాను కమీషన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరితే కమీషనర్‌ను నియమించారు. ఆయన ఇంతవరకు ఏ జిల్లాకు వెళ్లలేదు. ఎక్కడ భూమి పంపకానికి ఉందో దానిని పరిశీలించే పరిస్థితి లేదు. కనీసం ఈ కమీషనర్ ఉన్నట్లా లేనట్లా ? ఈ భూ యజ్ఞానికి సంబంధించి ఎక్కడా గవర్నరుగారి ప్రసంగంలో లేకపోవడం చాలా బాధకరంగా ఉంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ముఖ్యమంత్రిగారు కమీషనర్ నియామకం విషయంలో స్పందించాలని కోరుకుంటూ, అనేక విషయాలలో క్లారిఫికేషన్ కావాలని , పాయింట్‌వారీగా జవాబు చెప్పి పరిష్కారం చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరుతూ, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానం విషయంలో సరైన సమాధానం లేకుండా, పేదప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా , భూపోరాటానికి , ఉద్యమాలకు సంబంధించి లేదా నిరుద్యోగ సమస్యపైన, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి పరిష్కారం చూపించకుండా, ధన్యవాదాలు తెలిపే విషయంలో మేము విచారం వ్యక్తం చేయడం తప్ప, ధన్యవాదాలు చెప్పే పరిస్థితి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI :- Madam, Deputy Speaker, in the 5 ½ hours Hon'ble Leader of the House the Hon'ble Chief Minister had spoken on the Governor's Address. In that not even for one minute was given for minorities. So many issues were addressed. As far as the injustice which is being caused in different walks of minorities. Madam, nothing has been spoken in that regard. I do not know whom I have to thank. About minorities whether I should thank Mr.N.Chandrababu Naidu or Mr.Y.S.Rajasekhara Reddy, for it are speaking about Ms. Ayesha Meeran, This is the only thing which was spoken about minorities. We start with Ms.Ayesha Meeran, Madam I would like to bring to the kind notice of the Hon'ble Chief Minister having referring to you Madam. We welcome the move taken that the Government as far as the investigation is concerned the handing over the case to C.B.I. But, at the same time, Madam, I would like to bring this important note the Hon'ble Chief Minister when the incident happened the Police reached the spot after three hours. Before the Police Officials could reach there the Press and the Media was there. Madam, not only with that the handing over of the case to C.B.I. the Government should suspend those Police Officers who failed to reach the spot in spite of 2 ½ or 3 hours passed by. The Commissioner should be suspended. The D.C.P. should be suspended. The Circle Inspector should be suspended then only I think that the Girl would get justice. Second thing that the Speaker, the Hon'ble Chief Minister as it is a very unfortunate that the Hon'ble Chief Minister has not made any reference to the implementation of Fifteen point programme for minorities. This is the same 15 point programme which is being declared by the Hon'ble Prime Minister of India Sri Manmohan Singh, and the U.P.A. Government under the Chair Person of Smt. Sonia Gandhi, has declared the 15 point programme. The Hon'ble Chief Minister has not spoken a word about it and also Madam what about the implementation of Sachar Committee recommendation. Nothing has been spoken about that also and the measures for implementation of Urdu as second Official Language in 15 districts out of 23 in the State. I would like the Hon'ble Chief Minister to react on the demand for constituting the second Official language commission to over see the implementation of Urdu as second Official language. The Government should commission an independent agency to undertake survey of all Urdu medium Schools, Junior Colleges, Degree Colleges in the State to

ascertain facilities available, the problems faced by them. The pass percentage of the students enrolled in the institutions. Madam I would also like to request the Hon'ble Minister to please expedite the implementation of the special package of 2000 crores to old city of Hyderaad announced in the month of October, 2006. Will the Government take up the scheme for augmentation for drinking water supply to the twin cities under Krishna Water supply scheme phase III or from the Godavari River water under Pranahita link scheme. We would request the Hon'ble Chief Minister to spell out the time framed for extending the delay of water to the Municipal Corporation of Hyderabad and as the two rupees K.G. rice scheme is revived. I would like to know from the Hon'ble Chief Minister to spell out whether it is going to be a sun set scheme with a specific time fram or whether it would be a permanent scheme like free power scheme to small and marginal farmers. I would like to know the Hon'ble Chief Minister to tell us about the number of houses taken up in Greater Hyderabad Municipal Corporation area under the third phase of Indiramma programme and a number of representations are is from Muslim minorities is being covered. Madam, under the R.T.I. Act had scheme some information which I would like to bring to your kind notice also. Madam, in Indiramma Programme Phase I and II District wise break up for old aged pension and Widow pension schemes. The information which has been given under RTI. Madam same as total number of old aged pensions are 12,67,954. The Widow pensions are 6,78, 346. This is in Phase I and II. In that share of minorities if for the old aged pension Phase I and II is 68,195. Widow pensions are 24,066. Madam, if we have to see the percentage of share of minorities in this it is in old aged pension 4.8% and Widow Pensions it comes to 3.6% and in Indiramma Housing if we see the share of Muslims is 3.9%. Madam, I would like to ask the Hon'ble Chief Minister please see that we get our share in this in Hyderabad district old aged pension and Widow pensions new sanctions are Zero and in the Ranga Reddy District Muslims only 379 in Phase I and II.

మ.1.50

Sir, you these figures. This shows that the Administration is really not acting upon the instructions given by the Government to give proper share to the minorities and Muslim. I have requested and welcomed the move taken by the Government for setting up three Tribunals for Endowments on the same lines. Madam, we request the Government and demand the Government to please have atleast two more Wakf Tribunals. One in Andhra, one in Rayalaseema and one is alrady existing and the existing Wakf Tribunal do not have typist also. There is not even peon also. In the entire Wakf Tribunal, there are only two people are working. Only two people are working. How can two people look upon that.

I am concluding Madam. The Last and the most important thing Madam, the Hon'ble Chief Minister has been misguided on so many issues. The most important issue which I want to bring across them is about the affidavit, which has been submitted by the Advocate General in the case relating to Manikonda Jagir wakf land. I would just read that one para, and I am sure, the Hon'ble Chief Minister would be in shock when I read this Paragraph. How bad name is coming to you Sir? In the affidavit filed by the Advocate General, it was stated "In Ismail Farooq Vs Union of India – reported in AIR 1995 SC Page 605 paragraphs 69 to 86 – Ayodhya Babri Maszid Land Acquisition case, the Hon'ble Supreme Court held that even the Mosques can be subject to land acquisition. So, there is no immunity to either Darga or Wakf land being acquired by the State. So, the concept Aof once a Wakf is always a Wakf has no legal basis."

I would like to know Sir, what was the necessity for giving reference of Babri Maszid and Ram Janam Bhoomi dispute case in this? The Supreme Court clearly says that once the land is declared as Wakf, wakf is wakf till doom steep. What is this affidavit. Sir, you are again been mislead by the administration, which says that under the Congress regime, only Ac. 100-00 of land was given. No Sir, that is wrong. You

again call for papers. The affidavit given by none other than M/s Emaar which says, APIIC on 29.11.2005 handed over the lands to ESTPL and BBL. BBL has been in possession and later on those lands were given to Emaar.

Sir, in your regime, almost Ac. 600.00 were given. They gave Ac.700.00 and the para which I read, in that the Advocate General says once the wakf land that does not it is not wakf land. Indirectly that shows that the Advocate General is also accepting that Gachibowli is wakf land, if not why did he give that reference? One more important thing about International Airport. What does Sec. 6 of the Land Revenue Act, 1995 Wakf Act and 1956 wakf act says - If any land whichis declared as Wakf, the Government and Wakf Board can alienate the land. Yes, they have the right. I would like to bring to your Notice, the Gazette which was published on Thursday the 9th February 1989 Serial No. 2911 – Mamadipally Darga Hazrath Bagh Shareefuddin, Survey No. 99/1, extent of land 2131.38 guntas. Nature of Land – WAKF for the services Darga." This is a Gazette. It is a State Government Gazette. I would like to know, has the Government amended the Gazette, have they cancelled this Gazette before allocating Ac. 991 of land to M/s GMR for construction of Internatinal Airport. If not, then that International Airport is on Wakf Land. It is here, the records are here, which clearly shows. Why it is all the Wakf Lands are going? The Wakf Tribunal, the State is horrible. At Visakhapatnam, again the same thing happened. The land was given to Hindujas. They never took possession. Now, they want to take possession on old rates. How can they take it? Same thing is happening. What is happening to the Wakf Land? why the Government is not serious?

Lastly, in yesterday's Newspapers, it came that the MLAs, MPs and the MLCs will be allotted land. Where again? Manikonda. Again on Muslims land. Whatsoever, it is, whether the Government accepts it or not, it has come on record. I want to come on record. The MIM will never allow this to happen. We are going to start agitation for protection of Wakf Lands. I have been shouting for four years in this House and my term is coming to an end and because of screams, cry and hue, all the political parties are taking Wakf Lands. When I spoke this, the other parties meeting could have been called. The Chief Minister told me about sanctity of this House? What is the sanctity of the House, what are the assurances and the fate of assurances given by the Government on this floor in this House. The Chief Minister told me, we will call for a meeting. The Revenue Ministers told me, "Akbar, we will call for meeting". I am coming on records. 20 times, I have made phone calls. I do not want to go into more details on that. Just a meeting cannot be called? You have not given the land. But, why is the Congress Government getting bad name. My concern is that, people say that MIM is the allay of Congress and the Congress says that the MIM are one, who are not protecting wakf lands. These people are selling the lands. But, this House knows, how sincere and committed is MIM towards protection of not only Wakf lands, but the entire Muslim Communities rights. This is very serious issue. Why should we get bad name? They have given lands, they have gone. The TDP polite Bureau member, the house committee report is there. Hotel Viceroy which is now Myriot is on Wakf Land. People wants to become Champions sitting on the wakf lands. The pucca sympathizer of the TDP 'Siasat Daily' Mr Zaheed Ali Khan who is the Editor, is sitting on Ac. 4.5 If lands at Mir Mohd Dowla Pahadi i.e. Wakf land. One more sympathizer of TRS-TDP Mr Latif Khan, the Editor of 'Munsif' he is running Cinema Theatre on Arasthul land Trust Land i.e., Wakf Land. They took that land for lease of 30 years. I went to the Court and got cancelled the lease. They have changed the location. First the parking area of that theatre was on wakf land. They converted the land and took it behind Maszid Rahamatullah. Vikaruddin Rahnuma Newspaper what does it say? All these three people, everyday, they say that Congress and MIM are doing it. It is very serious issue. I would like the Chief Minister please look upon this. This is serious issue. Lastly, with all the records, Lanco was given land or they took the land on auction? I do not want to go into dispute. I want to know whether it is a Wakf Land?

One thing, which I want to mention, under Right to Information Act, I seek the Information and the land allotted to M/s Lanco for what purpose. Or they took it for what purpose is clearly written. If I am wrong, I will give the papers. M/s Lanco helds Technology Park Pvt Ltd. Sir, we come to the question on dated 19.2.2007 where, in the Counsel, the Question was asked the Hon'ble Rosaiah Saab the very Learned Member was there. In his reply the Minister stated how the land was given to Lanco and for what purpose. An extent of 108.26 Acres at Manikonda, Rajendranagar-Mandal, Rangareddy District for I.T. Park. Why are they making the residential complexes. One more letter I have got of APIIC under Right to Information Act the land for I.T. Development. When it is for I.T Development, how can they develop it for residential purpose, selling that, making money.

Before concluding, I would again like to say that, please protect wakf land. Please protect wakf lands and take action against those people, who are illegally encroaching upon the wakf land and enjoying the Wakf Lands. Thank you.

మ2.00

శ్రీ జి. కిషన్‌రెడ్డిః మేడమ్, ముఖ్యమంత్రిగారి ప్రసంగం రాష్ట్ర ప్రజలను ఉద్ధేశించి చేశారా లేక ప్రపంచ బ్యాంక్‌ని ఉద్ధేశించి ప్రసంగించారా అనేది అర్థం కావడం లేదు. ఈ రోజు, ముఖ్యమంత్రిగారి ప్రసంగం విన్న తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా మంది మేము ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా లేక ఎక్కడైనా ఉన్నామా అని వారికి అనుమానాలు కలుగుతున్నాయి. మేము ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే ఈ పథకాలు మాకు ఎందుకు రావడం లేదనే ఆలోచనతో ప్రజలంతా ఉన్నారు. మేము ఆంధ్రప్రదేశ్‌లో లేమా, బయట ఉన్నామాఅని అనుకుంటున్నారు. రాఖశేఖరరెడ్డిగారు ఇంత బాగా మాట్లాడుతూ ఉంటే, ఆంధ్రప్రదేశ్ ఇంత బాగా ఉందంటే, గుప్తుల కాలం నాటి స్వర్ణయుగంలో ఉన్నామంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వారంతా మాకు లేదు, మేము ఎక్కడున్నామని నిన్నటి నుండి బాధ పడుతున్నారు. గుప్తుల కాలం నాటి స్వర్ణయుగం అంటారు, మరి మా ఎం.ఎల్.ఏ. మా గ్రామంలో అలా చేయడం లేదని గ్రామ గ్రామాల్లో నిన్నటి నుండి స్వర్ణయుగం గురించి చర్చ జరుగుతోంది. ఈ ఆర్ధిక ఫిలాసఫీలో పేదరికం లేకుండా చేస్తున్నామనీ, దోపిడీ లేకుండా, దారిద్ర్యం లేకుండా చేస్తున్నామని అన్నారు. ఆ ఫిలాసఫీలో ఆంధ్రప్రదేశ్‌లోని పేదవారిని చేర్చమనండి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల జీవన వ్యయం పెరిగింది. ఇది చాలా విచారకరమైన విషయం. సగటు మనిషి బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సిమెంట్ ఉపయోగం పెరిగింది. వాస్తవం. ఆ ధరలు ఎక్కడా లేని విధంగా పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, రైతుల భూములు లాక్కొని ఇస్తూ ఉంటే వారు కడుతూ ఉంటారు. కాబట్టి భూముల ధరలు, సిమెంట్ ధరలు పెరిగాయి. చుట్టు ప్రక్కల రాష్ట్రాల్లో పెరిగాయి.మన దగ్గర ఇంకా ఎక్కువ పెరిగింది. మనం భూములను దోపిడి చేసి చాలా ఇస్తున్నాము. ఈ స్వర్ణయుగం గురించి ప్రచారానికి మాత్రం ఖర్చు 450 శాతం పెరిగింది. రోశయ్యగారు చెప్పిన బడ్జట్ ప్రకారంగా క్రితంసారి నుండి ఈ సంవత్సరానికి 450 శాతం స్వర్ణయుగమని ప్రచారానికి పెంచారు. రు.85 కోట్ల నుండి రు.397 కోట్లకు పెంచారంటే స్వర్ణయుగం. ఇది గుప్తుల కాల స్వర్ణయుగమా, అవినీతిపరుల స్వర్ణయుగమా అనేది నాకు అర్థం కావడం లేదు. అవినీతిపరుల స్వర్ణయుగంగా కనబడుతోంది. ముఖ్యమంత్రిగారి ప్రసంగం విన్న తరువాత 12 శాతం జనాభా హైదరాబాదులో ఉన్నారు. ఈ హైదారాబాద్‌లో హౌజింగ్ విషయంలో , విద్య, సంక్షేమం విషయంలో దేనిలో స్వర్ణయుగంగా ఉందో చెప్పమనండి. ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, ఒక్క ఐదు నిమిషాల్లో నేను ఇక్కడ నుండి నా నియోజకవర్గానికి వారిని తీసుకువెళ్లి ఒక పాఠశాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఏదైనా ఒక బస్తీకి వారు రావాలని కోరుతున్నాను. కిరోసిన్ లేక ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో, పాఠశాలలో

మరుగుదొడ్లు లేక, మంచినీరు లేక, విద్యార్థులకు యూనిఫార్మ్ లేక, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేవారు మూడు, నాలుగు రోజులు వరుసగా వాడుకునే డ్రస్ ఉంటుంది. తలకి పెట్టుకోవడానికి నూనె మొదలైన కనీస సదుపాయాలు లేకుండా వారంతా ఉన్నారు. క్లాస్ రూమ్స్ లేవు, బెంచీలు లేవు, ఇది స్వర్ణయుగమని అంటారు, నేను కావాలంటే చూపిస్తాను. 5 నిమిషాల్లో చూపిస్తాను. ప్రభుత్వ స్కూల్ విషయంలోకానీ, బస్తీలలో సదుపాయాలు కానీ ఏదైనా ఫరవాలేదు. నేను వారికి దగ్గర ఉండి చూపిస్తాను. పూర్తిగా నేను వారి వెంట ఉంటాను. వారిని రమ్మనమనండి. రెండు నిమిషాల్లో వెళ్లవచ్చు. ఇక్కడే పూల్‌బాగ్‌అనే బస్తీలో నిర్ధ్వదంగా, వారికి ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్ చూపించకుండా ఇళ్లు కూలకొడితే ఇది స్వర్ణయుగం ఎలా అవుతుంది? పత్రికా స్వేచ్ఛ మీద కూడా దాడి చేశారు. మడమ తిప్పినంటున్నారు ముఖ్యమంత్రిగారు మరి దేనిలో మడమ తిప్పరు. నిజంగా పేదరికం, దారిద్ర్యం, అవినీతి, అక్రమాల మీద మడమ తిప్పకుండా ఉంటే నేను సంతోషపడతాను. రైతులను జైల్లో పెట్టే విధంగా, ఈ రోజు కాకినాడలో 10,000 ఎకరాలు 16గ్రామాలను ఈ ప్రభుత్వం నేలమట్టం చేసింది. ఇళ్లు, మసీదులు, గుళ్లు, చర్చిలు ఉన్నాయి. అన్నీ నేలమట్టం చేశారు. ఎన్నో సంవత్సరాల క్రిందట దేవాలయాలు ఉన్నాయి అవి అన్నీ నేలమట్టం చేస్తే ఏ విధంగా స్వర్ణయుగం అవుతుందో ముఖ్యమంత్రిగారు చెప్పాలి. చరిత్ర వ్రాస్తామని అంటున్నారు. ఈ రోజు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాల చరిత్ర వ్రాయవలసిందిగా కోరుతున్నాను. కిడ్నాప్‌ల విషయాలు చూస్తే, నిన్నటి రోజు ఇచ్చిన రిపోర్ట్ చూస్తే, 11.2.08న ఇచ్చిన రిపోర్ట్ 2004న లా అండ్ ఆర్డర్‌కి సంబంధించి, 1,100 కిడ్నాప్‌లు ఉంటే, 2007లో 1,546కి పెరిగాయి. ఇది స్వర్ణయుగం ఎలా అవుతుంది? వారు జవాబులో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా అలా ఉంది. పేదవారనేది లేకుండా చేస్తామన్నారు. ముందు పేదరికం లేకుండా చేయమనండి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి చెప్పారు. హౌజ్ కమిటి రిపోర్ట్ వచ్చింది. ఆ ఫ్యాక్టరీని వాపసు తీసుకుంటారా? కార్మికులకు ఉద్యోగాలు ఇస్తారా? వారికి ఇళ్లు ఇస్తారాఅని అడుగుతున్నాను. వోక్స్‌వ్యాగన్ గురించి చెప్పారు. ఆ రు.11 కోట్లు వాపసు వచ్చాయా? మన బడ్జెట్ నుండి ఇచ్చిన డబ్బులు వచ్చాయాఅని రోశయ్య గారిని తమ ద్వారా కోరుతున్నాను. చాలా చిన్న విషయం. ఈనాడు జీజస్ పుట్టిన ప్రదేశమైన ఇజ్రాయిల్‌లోని జెరూసలం వెళ్లడానికిగాను రు.2 కోట్లు బడ్జెట్‌లో క్రిస్టియన్లకు పెట్టారు. దేశంలో ఎక్కడా లేదు. సంతోషం. పేద క్రిస్టియన్లు వెళ్లడానికి పెట్టారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లడానికి కూడా రు. 5 కోట్లు పెట్టారు. మానస సరోవరం వెళ్లడానికిగాను మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా, ఇతర అనేక రాష్ట్రాలు పేద హిందువుల కోసం అక్కడికి వెళ్లడానికిగాను బడ్జెట్‌ను కేటాయించారు. మనకు కావాలని నేను ముఖ్యమంత్రిగారికి మెమోరాండం ఇచ్చాను. ఆ విధంగా ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వానికి హిందువుల ఓట్లు అవసరం లేదా? ముస్లింలు, క్రిస్టియన్ల ఓట్లు ఈ ప్రభుత్వానికి అవసరమా అనేది ప్రభుత్వంచెప్పవలసిన అవసరం ఉంది. ఎందుకు హిందువులకు పెట్టలేదు. ఈ విషయంలో నేను ముఖ్యమంత్రిగారిని కలిసాను. ఇప్పుడు కూడా ఉత్తరం వ్రాశాను. దానిని తమ ద్వారా వారికి పంపిస్తున్నాను ( ఉత్తరాన్ని పంపించడం జరిగింది )కనీసం మానస సరోవర యాత్ర విషయంలో ఆలోచన చేయాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. పేద హిందువులు అక్కడికి వెళ్లడం కోసం సబ్సిడీ ఇవ్వాలనీ, అనేక రాష్ట్రాలు ఇస్తున్నాయి, ఇక్కడ కొత్తగా కాదు, క్రిస్టియన్లకు మాత్రం కొత్తగా ఈ సంవత్సరమే పెట్టారు. హిందువులకు వేరే రాష్ట్రాల్లో ఇస్తున్నారు. కొత్తగా ఇక్కడ ఇవ్వమని అడగడం లేదు. అక్కడ ఉంది కాబట్టి ఇక్కడి హిందువులకు ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. ఈనాడు లా అండ్ ఆర్డర్ గురించి చెప్పారు. నేను నిన్న కూడా చెప్పాను. సెక్రటేరియట్ ఎదురుగా ముఖ్యమంత్రిగారి కార్యాలయం ఎదురుగానే బాంబు ప్రేలుడు జరిగి దాదాపు 23 మంది చనిపోతే లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉంది అధ్యక్షా? పవిత్రమైన మక్కా మసీదులో బాంబు ప్రేలుడు జరిగితే ఈ రోజు వరకూ ఒక్కరినీ పట్టుకోలేదు. లా అండ్ ఆర్డర్ చాలా బాగుందని అంటే

ఎలా అధ్యక్షా. ఒక్క ఐఎస్ఐ ఏజెంట్ దాడినీ పట్టుకోలేదు. లా అండ్ ఆర్డర్ బాగా ఉందంటే ఎలా? గోకుల్ ఛాట్ భాండార్‌లో జరిగిన ప్రేలుడుకి సంబంధించి కూడా ఒక్కరినీ పట్టుకోలేదు. పార్లమెంట్ మీద దాడి జరిగితే 22 నిమిషాల్లో ఒక్క పాకిస్తాన్ తీవ్రవాదిని వదలకుండా మా ప్రభుత్వం చంపేసింది. ఒక్కరినీ ఆ రోజు వదలలేదు.

మ.2.10

పార్లమెంటు మీద దాడిజరిగినప్పుడు పాకిస్తాన్‌కు సంబంధించిన ఐఎస్ఐ తీవ్రవాదులను ఆనాటి మా NDA గవర్నమెంటు 22 నిమిషాల్లోనే పట్టుకొని చంపడం జరిగింది. దీనికి సాక్షిగా ప్రస్తుతం ఇక్కడున్న గౌరవ సభ్యులు శ్రీ కె.కళా వెంకట రావు గారు ఆ రోజు ఆ సంఘటన జరిగిన సమయంలో పార్లమెంటు సభ్యునిగా వున్నారు. హైదరాబాదులో మూడు బాంబ్ బ్లాస్ట్ సంఘటనలు జరిగితే ఇంతవరకు ఎవరినీ అరెస్ట్ కూడా చేయలేకపోయింది ఈ ప్రభుత్వం. చాలా విచారకరంమైన అంశమేమంటే ఆయేషా హత్య కేసులో దోషులెవరో ఇంత వరకు దొరకలేదు. ఆ కేసులో వాళ్లకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అట్లాగే డిసిపి ఆఫీసులో బాంబు పేలుళ్లు జరిగితే ఎవరినీ పట్టుకోలేకపోయారు. అట్లాగే మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్థన రెడ్డి గారిపై హత్యా యత్నం జరిగితే ఎవరినీ పట్టుకోలేకపోయారు. మన రాష్ట్రం శాంతిభద్రతల విషయంలో అగ్రగామిగా వుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా వుందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో అవినీతి లేకుండా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోడి గారు పరిపాలన చేస్తున్నారు. అక్కడ విద్యుచ్ఛక్తి 24 గంటలు 18 వేల గ్రామాలకు 365 రోజులూ సరఫరా చేస్తున్నారు. కావాలంటే ముఖ్యమంత్రి గారిని వెళ్లి చూడవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: మీరు క్లారిఫికేషన్స్ అడగండి........

శ్రీ జి.కిషన్‌రెడ్డి: మేడమ్, నేను క్లారిఫికేషన్సే అడుగుతున్నాను...... ముఖ్యమంత్రి గారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ జరుగుతుందని చెప్పారు కాబట్టి నేను ఆ విషయాలు చెబుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: వారు గుజరాత్ గురించి చెప్పారా?

శ్రీ జి.కిషన్ రెడ్డి: లేదు మేడమ్...... మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వేరే రాష్ట్రాలలో ఎక్కడా జరగలేదని, ఎక్కడైనా జరిగిందని తెలిపితే అక్కడికి ఎమ్మెల్యేలను బస్సుల్లోనూ, విమానాల్లోనూ , స్పెషల్ ఫ్లైట్స్ లోనూ తీసుకెళ్లి చూపిస్తానన్నారు కదా! అందుకే అక్కడికి వెళ్లి చూడమంటున్నాను. ఇవ్వాళ గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడి గారు అవినీతి లేని పాలన అందిస్తున్నారు. 24 గంటలు విద్యుచ్ఛక్తి ఇస్తున్నారు. అక్కడ లా అండ్ ఆర్డర్ బాగుంది. కోఆపరేటివ్ సెక్టార్ బాగుంది. పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలు బాగున్నాయి. అక్కడ దౌర్జన్యాలు లేవని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

అంతెందుకు ఈ రోజు మన రాష్ట్రంలో వున్నపేదరికం గురించి చూడాలంటే సెక్రటేరియట్ ఎదురుగావున్న బస్తీకి వెళ్లి చూస్తే తెలుస్తుంది. అక్కడి వాళ్లకు రేషన్ కార్డులు లేవు. పెన్షన్లు లేవు. కిరోసిన్ ఇవ్వడం లేదు. మీరు ఇంటింటా ఇందిరమ్మ అంటున్నారు. కాని వాళ్లు ఇందిరమ్మ ఇళ్ల క్రింద కవర్ కాలేదు. ~~ఈ~~నాడు 60 శాతం

మంది ప్రజల నుండి ఇంటింటా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులే తీసుకోలేదు. నేను పాజిటివ్‌గా చెబుతున్నాను. నేను నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నాను తప్ప విమర్శించడం లేదు. మీరు స్వర్ణయుగం అంటున్నారు. దాదాపు సగం మందికి పైగా ఇళ్లు లేవు. రేషన్‌కార్డులు లేవు. వాళ్లకు కిరోసిన్ ఇవ్వడం లేదు. ఈనాడు పేద ప్రజలకు కిరోసిన్‌లేదు. వంట గ్యాస్ లేదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన వంట గ్యాస్ కోటా రావడం లేదు. ఈ రాష్ట్రాన్ని మూడు కారణాలు స్వర్ణయుగంగా మార్చాయని చెబుతున్నారు. ఒకటి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం అట. రెండవది రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు అట. మూడవది దేవుని దయ అట. ఆ మూడు కారణాలే ఈ రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా మార్చాయంటున్నారు. కేంద్రం ఈ రాష్ట్రానికి ఏమిచ్చిందని అడుగుతున్నాను. రాష్ట్రానికి రావలసిన వంటగ్యాస్ కోటా కాని, కిరోసిన్ కోటా కాని వస్తున్నదా ఒకసారి చూడాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కేంద్రంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికి ఏడుసార్లు పెట్రోల్ ధరలు పెంచారు. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్రోల్ ధరలు రు. 19/-లు, డీజిల్ ధరలు రు. 12.70 పైసలు పెరిగాయి. ఈ ప్రభుత్వం నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్ అమలులో నెంబర్‌వన్ అని చెప్పారు. కాని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు ప్రకారం మధ్యప్రదేశ్ నెంబర్‌వన్ అక్కడ బిజెపి అధికారంలో వున్నది. రాజస్తాన్ రెండవ స్థానంలో వుంది. ఇక ఈనాడు రాష్ట్రంలో పెరిగిపోతున్న సూపర్‌బజార్లు, షాపింగ్ మాల్స్, ఫ్రెష్‌ల వల్ల చిన్న చిన్న వ్యాపారాలు చేసే వాళ్లు, చేతివృత్తుల వాళ్లు, పేదలు, దళితులు అట్లాగే మాంసం, చేపలు అమ్ముకుని బ్రతికే వారు బజారున పడే పరిస్థితి వచ్చింది. వాళ్లు చిన్న చిన్న బళ్ల మీద లేక చిన్న చిన్న షాపులు పెట్టుకొని కూరగాయలు, పండ్లు మొదలైనవి అమ్ముకుంటుంటేఈనాడొచ్చిన ఈ షాపింగ్ బజార్ల వల్ల వాళ్ల పరిస్థితి రోడ్డున పడింది. అలాంటి పేదప్రజల హక్కులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. ఇక కేంద్రం పెట్రోల్ చార్జీలు పెంచినప్పుడల్లా మన ఆర్థిక మంత్రిరోశయ్య గారు చంకలు కొట్టుకుంటారు. ఎందుకంటే మన రాష్ట్రంలో సేల్స్ ట్యాక్స్ ఎక్కువ వున్నందువల్ల పెట్రోల్ చార్జీలు పెరిగినప్పుడల్లా మన రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుంది. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే సేల్స్ ట్యాక్స్ ఎక్కువగా వుంది. కాబట్టి పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సేల్స్ ట్యాక్స్ తగ్గించాల్సిన అవసరమున్నది.

శ్రీ కె.రోశయ్యః కిషన్ రెడ్డి గారు చెప్పిన మాట నిజం. పెట్రోల్ ధరలు పెరిగినప్పుడల్లా కొంత అదనపు ట్యాక్స్ వస్తుంది. అయితే యంత్రాంగానికి ఎంత ఖర్చు అవుతున్నదో అది కూడా ఆలోచించండి. గవర్నమెంటుకు ఇచ్చే ధరలు తక్కువకివ్వరు కదా? పెట్రోల్ ధరలు పెరినప్పుడు ఆ ప్రభావం ప్రభుత్వ యంత్రాంగంపై కూడా వుంటుంది కదా.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, పెరిగిన పెట్రోల్ ధరల వల్ల మాపై కూడా భారం పడుతుందని చెబుతున్నారు. అల్టిమేట్‌గా ఆ భారం పడేది ప్రజలపైనే కదా? ప్రజలకు స్వర్ణయుగం చూపిస్తామంటున్న ప్రభుత్వం ఆ భారం ప్రజలపై వేయకూడదు. వారం రోజుల క్రితం పెంచిన పెట్రోల్ చార్జీల వల్ల ప్రభుత్వానికి రు. 160 కోట్ల ఆదాయం వస్తుంది. మరి ఆ భారం ఈ స్వర్ణయుగంలో పేద ప్రజల మీద పడుతుంది కదా? ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః పేద ప్రజల కోసమే రెండురూపాయలకు కిలో బియ్యం ఇవ్వబోతున్నాము కదా !

శ్రీ జి.కిషన్ రెడ్డిః బడుగు, బలహీనవర్గాల సంక్షేమం విషయంలో, అధిక ధరలను అరికట్టే విషయంలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలేమిటన్నది గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. ముఖ్యమంత్రి గారిచ్చిన జవాబు కేవలం ప్రచారానికే పరిమితం చేశారు తప్ప వాస్తవాలకు విరుద్ధంగా వారి జవాబు ఉంది. నేను చెప్పిన విషయాలపై దయచేసి ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

మ.2.20

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) ః అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్స రాల నుంచి అనేక సంక్షేమ పథకాలు చేపట్టింది. భారీ ఎత్తున ఇళ్ల నిర్మాణం, పెన్షన్లు, బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం చేస్తున్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇదే. ఆ సంక్షేమ స్ఫూర్తినే ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది. మిగతా విషయాలు ఎలా వున్నా సంక్షేమానికి మాత్రం ఈ ప్రభుత్వం భారీ ఎత్తున ఖర్చు పెడుతోంది. అయితే ఈ సందర్భంగా ఒక విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. మీ ప్రభుత్వంలో మీ క్రింద వుండే ఆఫీసర్లు ప్రభుత్వ సంక్షేమ దృష్టికి భిన్నంగా వాళ్లు కొన్ని వ్యవహారాలు చేస్తున్నారు. ఇక్కడ సిసి యల్ఏ అనేది ఒకటి వుంది, ఇది ప్రభుత్వంలో ప్రభుత్వమో , లేక ప్రభుత్వానికి మించిన ప్రభుత్వమో నాకైతే అర్థం కావడం లేదు. మా నియోజకవర్గంలోని మామునూరు గ్రామంలో పిడబ్ల్యుడి రోడ్డు వైడెనింగులో ఒక 20 ఇళ్లు కూలగొట్టారు. ఇళ్లు కోల్పోయిన వారికి కాంపెన్జేషన్ ఏమీ ఇవ్వలేదు. అక్కడ నేను ఎమ్మెల్యేగా వుండి , పేదవారికి చెందిన 20 ఇళ్లు కూలిపోయాయి, వాళ్లంతా గాజులు అమ్ముకునే వారు, పూలు అమ్ముకునే వారు, కూరగాయలు అమ్ముకునే వాళ్లు , సైకిలు పంక్చర్లు అతుకుబెట్టే వాళ్లు, అక్కడ పశు సంవర్థక శాఖకు చెందిన ఐదు ఎకరాల ఖాళీ స్థలం వుంది, 60 గజాల చొప్పున 20 కుటుంబాలకు 1200 గజాలు ఇవ్వమని అడిగితే, దానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సరే అని ఒప్పుకుని గవర్నమెంటుకు సిఫారసు చేశారు. పశు సంవర్థక శాఖ వారు కూడా స్థలం ఇవ్వడానికి అంగీకరించారు. సిసియల్ఏ వాళ్లు ఏమంటున్నారంటే, వీళ్ల(ఇళ్లు కోల్పోయిన వాళ్లు) తాతలు, ముత్తాతలు **trespassers** అని అంటున్నారు , 60 గజాల స్థలం ఆక్రమించుకున్న పేదవాళ్లు **trespassers** అంటూ అటువంటి వారికి ఇవ్వడానికి వీలులేదని అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ మినిష్టర్, పశు సంవర్థక శాఖా మంత్రిగారిని కలిస్తే – పాపం, పేదవారికి ఇవ్వాల్సిందేనని సిఫారసు చేశారు. నేను ముఖ్య మంత్రిగారికి ఈ విషయాన్ని చెప్పాను, మీరు ఫైలు తెప్పించుకుని చూడండి, మీ సంక్షేమ స్ఫూర్తిని మీ అధికా రులు ఇలా చేస్తున్నారని చెప్పాను. 20 మంది పేద వాళ్లకు 1200 గజాల స్థలం ఇవ్వడం ప్రభుత్వానికి ఒక లెక్కా? బంజారాహిల్స్‌లో వేల గజాలు ఆక్రమించుకున్న పెద్దపెద్ద నాయకులు, ఆఫీసర్స్, బడా వ్యాపారస్తులకు రెగ్యులరైజ్ చేస్తున్నారు, మీరు 500, 1000 గజాలను నామినల్ ప్రైస్‌తో రెగ్యులరైజ్ చేస్తున్నారు, మరి మాము నూరు గ్రామంలో ఆ పేదవాళ్లకు 60 గజాల చొప్పున ఇవ్వడానికి ఇబ్బందేమిటి? వాళ్ల ముత్తాతలు ఆక్రమించు కుని ఉండవచ్చని నేను ముఖ్యమంత్రిగారితో చెప్పాను . నేను ఫైలు తెప్పించుకుని చూస్తానని వారు హామీ ఇచ్చారు. మరి ఆ విషయం ఇప్పటి వరకు వారి నోటీసుకు వచ్చిందో లేదో తెలియదు. దాన్ని గుండుసున్నా చేసి వాళ్లకు ఇవ్వడానికి వీలు లేదని అంటున్నారు. అధ్యక్షా, ఆ విషయానికి సంబంధించిన పేపర్లు నాదగ్గర వున్నాయి, ఒక్కటే కాపీ వుంది, మీకు పంపిస్తున్నాను, దాన్ని ముఖ్యమంత్రిగారికి పంపండి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, సార్, మీ సంక్షేమ స్ఫూర్తితో మా నియోజకవర్గంలో ఇళ్లు కోల్పోయిన ఆ పేద ప్రజలకు కూడా ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతున్నాను . దీనికి మీరు సుముఖంగా వున్నారా లేదా అనే విషయం చెప్పాలని కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి తన దగ్గర వున్న కాగితాలను  గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు. )

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి :  అధ్యక్షా, క్లారిఫికేషన్స్ అంటూ దాదాపు 2.15 గంటలైపోయింది. గవర్నర్స్ అడ్రస్‌కు సంబంధించి గానీ, గవర్నమెంటుకు సంబంధించిన మైక్రో ఎకనామిక్ పాలసీల గురించి గానీ, ఏదైనా ఓవరాల్ డెవలప్ మెంటు గురించి గానీ స్పెసిఫిక్‌గా  క్లారిఫికేషన్స్ అడిగితే చెప్పడానికి అవకాశం ఉంటుంది గానీ, మైక్రో డీటెయిల్స్‌లోకి పోవాలంటే రేపు బడ్జెటుపై డిస్‌కషన్ వుంది, వివిధ డిపార్టుమెంట్లకు సంబంధించిన డిమాండ్స్ వస్తాయి,  అప్పుడు వాటికి సంబంధించి ప్రభుత్వం తరపున సంబంధిత మంత్రులు జవాబు చెబుతారు.

ప్రధాన ప్రతిపక్షనాయకులుగారు మాట్లాడుతూ,  ఆల్ ఇండియా జియస్‌డిపి కంటె మన రాష్ట్ర జియస్‌డిపి ఎందుకు తక్కువగా వుంది, దానికి ఏమి జవాబు చెబుతారని అన్నారు.   దీనికి సంబంధించి నిన్ననే నేను జవాబు చెప్పాను.   నిన్న నా జవాబులో చాలా విశదంగా చెప్పాను.   మళ్లీ ఇదంతా విశదంగా చెప్పాలంటే చాలా సమయం పడుతుంది.      1994-95 నుంచి 2003-04 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఆ పది సంవత్సరాలకు సంబంధించి రాష్ట్ర జియస్‌డిపి 5.85 శాతం వుంది, దేశానికి సంబంధించి 6.13 శాతం వుంది.   మరి ఇది ఎవరి కాలం?  ఎవరిది ఎక్కువ, ఎప్పుడు ఎక్కువ అనే విషయాలు గమనించి మాట్లాడుతున్నారా లేక గమనించకుండా మాట్లాడుతున్నారా  నాకైతే తెలియడం లేదు.    2004, మే నెలలో మేము అధికారంలోకి వచ్చాం .   మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో  రాష్ట్ర జియస్‌డిపి  6.96 శాతం వుంటే, దేశానికి సంబంధించిన జియస్‌డిపి 7.45 శాతం వుంది.   దానికి సంబంధించి కూడా నేను నిన్న జవాబు చెప్పడం జరిగింది.  మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లో కూడా తక్కువ జియస్‌డిపి వుంటే, దానికి బాధ్యులం మేము కాదు, మీరే అనే విషయం కూడా చెప్పడం జరిగింది.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి :  అంతకు ముందు సంవత్సరం ఎంత ఉంది?

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి :   ఒక సంవత్సరానికి ఎప్పుడు లెక్కలోకి తీసుకోరయ్యా .   ఒక పీరియడ్‌కు తీసుకుంటారు, తెలుగుదేశం పార్టీ పీరియడ్ కన్నా లెక్క తీసుకుంటారు లేకపోతే five year plan కన్నా లెక్క తీసుకుంటారు.    ఇంతకు ముందు నేను చెప్పాను, అంతకు ముందు సంవత్సరం మైనస్ గ్రోత్ వచ్చి వుంటే, తర్వాతి సంవత్సరం ప్లస్ గ్రోత్ వస్తే,  ఆ మైనస్ కూడా పట్టించుకోకుండా తర్వాతి సంవత్సరం పట్టించుకుంటామంటే ఇదెక్కడి న్యాయమని చెప్పాను.   2005-06 లో రాష్ట్ర జియస్‌డిపి  8.72 శాతం వుంటే దేశానికి సంబంధించిన జియస్‌డిపి 9.40 శాతం వుంది.   2006-07లో రాష్ట్ర జియస్‌డిపి  8.87 శాతం వుంది, దేశానికి సంబంధించి 9.62 శాతం వుంది.   ఆ రెండు సంవత్సరాలలో రాష్ట్రం కంటె దేశానికి సంబంధించిన జియస్‌డిపి యే ఎక్కువగా వుంది.   ఈ సంవత్సరం రాష్ట్ర జియస్‌డిపి 10.37 శాతం కాగా దేశానికి సంబంధించి 8.73 శాతం వుంది.   మరి మీరు ఏ నాలుగు సంవత్సరాల లెక్క తీసుకున్నా, మొదటి నాలుగు సంవత్సరాలు కలిపి లెక్క తీసుకున్నా కూడా, మీరు  అధికారంలో వున్న చివరి సంవత్సరం 2004-05లో జియస్‌డిపి తక్కువగా వుండడానికి కారణం మీరైనా అది కూడా మా లెక్కలోకి తీసుకున్నా కూడా  ఈ నాలుగు సంవత్సరాల  రాష్ట్ర సగటు జియస్‌డిపి 8.73 శాతమైతే, దేశానికి సంబంధించి 8.80 శాతం వుంది, Almost equal గా వుంది.   పెద్ద తేడా లేదు.   0.07 శాతం మాత్రమే తేడా వుంది.   ఈ

మూడు సంవత్సరాల లెక్క తీసుకుంటే – అంటే జరుగుతున్న సంవత్సరం అంతకు ముందున్న రెండు సంవత్సరాలు 2005 నుంచి ఇంతవరకు లెక్క చూసుకుంటే రాష్ట్ర జియస్‌డిపి 9.32 శాతం వుంటే దేశానికి సంబంధించి 9 శాతం వుంది as against National Growth Rate of 9% for the same period. మీ పరిపాలనకు సంబంధించిన నేడి మా పరిపాలనకు సంబంధించిన మొదటి సంవత్సరం మీద పడిందని అనుకుంటున్నాము, అదొక్కటి ప్రక్కకు తీసేస్తే, తర్వాతి మూడు సంవత్సరాలకు సంబంధించి దేశ జియస్‌డిపి 9శాతం వుంటే, మన రాష్ట్ర జియస్‌డిపి 9.32శాతం వుంది. కొంతమంది ఎక్కడ వున్నా, ఎక్కడ కాలు పెట్టినా అంత గొప్పగా వుంటుందన్న మాట .

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి ః అంతా మీరు నిరూపించారు కదా సార్ .

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అవునవును, అదే చెబుతున్నారు ప్రజలందరూ, పోయి చూడు(నవ్వుతూ) . ప్రధాన ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ – ఇదేమిటి 2006-07 సంవత్సరానికి సంబంధించి Housing Minister గారు Assembly కి ఇచ్చిన Statement showing yearwise sanctions and completion in Rural Housing లో 11 లక్షల ఇళ్లని చెబుతున్నారు, మరి రోశయ్యగారు ఇచ్చిన Socio-economic Survey లో 5.71 లక్షల ఇళ్లని ఉందన్నారు.

మ.2.30

హౌసింగ్‌లో 11 లక్షలు లెక్క చెబుతాడు. రోశయ్యగారు ఇచ్చిన సోషియో ఎకనామిక్ సర్వే 2007-08లో 5.71 లక్షలు ఉంది అని అన్నారు.

(టిడిపి సభ్యులు ముఖ్యమంత్రిగారు చెప్పిన ఫిగర్ తప్పని చెబుతూ సభలో ఇచ్చిన స్టేట్‌మెంట్ చూపిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

2007-08లో 11.73 లక్షలు ఉంది. 2006-07కు 5.73 లక్షలు ఉంది. పదకొండు లక్షలకు సంబంధించి ఈ సంవత్సరానిదయ్యా. హౌసింగ్‌కు సంబంధించి ప్రతి నెలకు ఒకసారి రెవ్యూ చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రెండూ ఒకసారి చదవి చెప్పండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః దటీజ్ నాట్ కరెక్ట్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః విచ్ ఈజ్ కరెక్ట్?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అది ముద్రా రాక్షసమయ్యా . తెలుగులో ముద్రా రాక్షసం అంటారు. ఇంగ్లీషులో ప్రింటర్స్ డెవిల్ అంటారు. 2007-08కి సంబందించింది. ఎందుకంత ఆవేశ పడుతున్నావు?

( మరల టిడిపి సభ్యులు ముఖ్యమంత్రిగారు చెప్పిన ఫిగర్ తప్పని స్టేట్‌మెంట్ చూపిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

నేను చెబుతున్నది కరక్ట్ ఇన్‌ఫర్మేషనే. నేను చెబుతున్నాను కదా. 2006-07కు సంబంధించి ........

శ్రీ కె. అచ్చన్నాయుడుః మైకు ఇవ్వండి.

మేడం డిప్యూటి స్పీకర్ః కొట్లాడి మైకు అడుగుతారా? రికమండేషన్ చేస్తే మైకు ఇస్తారా? కొట్లాటకు దిగుతారా? మైకు ఇవ్వమని అడగండి. కొట్లాటకు ఎందుకు దిగుతారు?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః డిపార్ట్‌మెంట్ ఇచ్చిన స్టేట్‌మెంట్ లో కూడా అదే ఉంది. అసెంబ్లీకి ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తప్పుంటే అది ముద్రారాక్షసం అని చెబుతున్నాను. డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిన స్టేట్‌మెంట్, ఇక్కడున్న స్టేట్‌మెంట్ కూడా ఇదే.

(టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

ఎందుకంత గొంతులు చించుకుంటారు? ఏమిటమ్మా? What is this non-sense? What is happening in this House? I am giving clarifications sought by the Hon'ble Members.

(టిడిపి సభ్యులు స్టేట్‌మెంట్ పేపర్‌ను డిప్యూటి స్పీకర్‌కు అందించారు.)

మేడం డిప్యూటి స్పీకర్ః మీరు కొట్లాడితే మైకు వస్తుందని అనుకోవద్దు.

DR. Y.S. RAJASEKHARA REDDY: I am not yielding. హౌస్‌లో ఎందుకంత దౌర్జన్యం చేస్తున్నారు? This is not correct. మీరడిగిన క్లారిఫికేషన్‌కు జవాబు చెబుతున్నాను. ఇది పద్ధతి కాదు. స్పీకర్ వద్దకు వచ్చి దౌర్జన్యం చేయడం పద్ధతి కాదు. దయచేసి వెనుకకు వెళ్లండి. Please go back to your seats. It is not correct.

(అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ః ఆ పేపర్ ఏమి చేయాలి? అక్కడికి పంపించాను కదా. మీరు కూర్చోండి నేను అవకాశం ఇస్తాను.

(టిడిపి సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు.)

మంత్రిగారు కాగితం ఇచ్చారు కదా అది చూడద్దు. మీరందరూ అడిగితే మైకు ఇస్తానా? మీ దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. అది చెబుతున్నారు. తరువాత మీకు అవకాశం ఇస్తాను. మీరందరూ లేచి ఎందుకు మాట్లాడుతారు. అక్కడే ఉండి మాట్లాడండి. మాటకు ముందు ఇక్కడకు రాకండి. కొట్లాడితే మైకు వస్తుందని అనుకోవద్దు. మాటకు ముందు ఇక్కడికి రావద్దు. క్లారిఫికేషన్ వద్దా?

శ్రీ బొత్సా సత్యనారాయణః ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు అకడమిక్ సర్వే అంటూ అది చూపెట్టిన తరువాత ప్రతిపక్ష నాయకుడు గారు 2006 తొమ్మిదవ నెలకు వచ్చినప్పుడు 5లక్షలు ఇళ్లు మాత్రమే

ఉన్నాయి. మాకు ఇచ్చిన దానిలో 11లక్షల 86 వేల 031 ఇళ్లు ఉన్నాయి. అని మీ ద్వారా పంపడం జరిగింది. ఇది వాస్తవము.

(అంతరాయం)

వినండి మీరు. ఈ స్టేట్‌మెంట్ ఇందిరమ్మకు ముందు జరిగిన కార్యక్రమం తాలూకూ స్టేట్‌మెంట్. దీనిలో ఇచ్చిన 2006-07 మొదటి దశ ఇందిరమ్మ అని లిస్టులో పెట్టాము. ఈ రోజు వరకు 18 లక్షల 78వేల 977 ఇళ్లను మేము శాంక్షన్ చేస్తే శాంక్షన్డ్ ఫిగర్ కూడా ఉంది. ఈ రోజు వరకు కంప్లీట్ అయినవి 11 లక్షల 86 వేల 031 అనే ఫిగర్ ఉంది. దాని పక్కనే రెండవది ఉంది చూడండి. రెండవ విడతలో శాంక్షన్ చేస్తే 38 వేల 308 మాత్రమే ఈ రోజు వరకు పూర్తి చేశామని చెప్పడం జరిగింది. దానిని వక్రీకరించినట్లు చెబుతున్నారు. ఈ ప్రభుత్వానికి వక్రీకరించే అవసరం లేదు. ఇంతకు ముందు వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం ఇచ్చిన అలకేషన్సు బడ్జెట్‌లో అలకేషన్సు రు.300 కోట్లు పెట్టి 5లక్షల ఇళ్లు కట్టామని చెప్పేవారు. ఏదైతే ఇళ్లు శాంక్షన్ చేస్తున్నామో దాని దామాషా ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన రుణం ఎంత ఉందో ఆ ప్రకారం అది రావాలి. రు.5వేల కోట్లు అయితే రు.5వేల కోట్లు రు.6వేల కోట్లు అయితే రు.6 వేల కోట్లు అని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. వాస్తవంలో చూసి ఈ కార్యక్రమం చేస్తున్నాము. వారిలాగా మసిపూసి మారేడు కాయ చేసి కాగితాలలో అంకెలగారడి పెట్టి చేయడానికి ఈ ప్రభుత్వం తయారుగాలేదు. మా ముఖ్యమంత్రిగారు ఆ కార్యక్రమాలు చేయడం లేదు. ఇది మొదటి విడత ఇందిరమ్మ ప్రోగ్రెస్. ఆ పక్కన ఉన్నది రెండవ విడత ఇందిరమ్మ ప్రోగ్రెస్. దయచేసి దానిని అర్థం చేసుకోవాలి అని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఇప్పుడు రెండు విషయాలు తీసుకోవాలి. ఆన్సర్ ఎల్ఏక్యూ.9340 క్లాజ్-బికి సంబంధించింది. సమాధానం చెప్పడం నేర్చుకోండి. మీరిచ్చిన ఫిగర్సు మీకు చూపిస్తున్నాను. చేతకాకపోతే గమ్మున ఉండండి. మీ ఇష్ట ప్రకారం హౌస్‌లో బుల్డోజ్ చేయలేరు. జిల్లా వారీగా ఇచ్చారు. ఇందిరమ్మ శాంక్షన్డ్ 2006-07 కంప్లీటెడ్.

ఉ 2.40

శాంక్షన్ అధ్యక్షా, 12,78,977 కంప్లీట్ అయినవి. 12,86,031 జిల్లా వారీగా ఇచ్చారు. హైదరాబాదులో జీరో. అన్ని జిల్లాలూ ఇచ్చారు. అదే మాదిరిగా ఇక్కడకు వచ్చేసరికి పేజి నెంబరు 271, ఇది "Socio Economic Survey". రెండూ కూడా నిన్ననే వచ్చాయి. Socio Economic Survey నిన్నా,మొన్నా వచ్చింది. ఈ సమాధానం కూడా మీరు చూస్తే 5.2.2008 నాడు వచ్చింది. ఈ రెండూ కూడా మీరు చూస్తే ఈ సమావేశంలోనే ఇచ్చిన ఫిగర్స్ చూస్తే 2006-07లో "Number of Houses completed under Weaker Section Housing Programme". వీకర్ సెక్షన్ ప్రోగ్రాంలో ఇందిరమ్మ హౌసింగ్ రాదు. ఇందిరమ్మ హౌసింగ్ కూడా వీకర్ సెక్షన్ హౌసింగ్‌నే అది మర్చిపోతున్నారు.

( కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ఇంకా ఎక్కడ కట్టారు? ఇందిరమ్మవి ఆకాశం నుండి ఊడిపడ్డాయా? ఎక్కడున్నాయి మీ బడ్జెట్‌లో చెప్పకుండా ఎక్కడుంటాయయ్యా? మీకు బడ్జెట్ తయారుచేయడం తెలియదని ఒప్పుకోండి గానీ చాతగాని పనులు

సమర్థించుకోవడం మంచిది కాదు. మీ ముఖ్యమంత్రి చెప్పేవి అన్నీ అసత్యాలు. పైకి ఒకటి మాట్లాడతారు. ఆయనను చూస్తే ఇడుపులపాయ దగ్గర నుండి చూస్తున్నాము. సంతకాలు పెట్టామని ఇక్కడ మాట్లాడతారు. బయటకు పోయి నేను సంతకం పెట్టలేదని ఇక్కడ అంటారు. బయటకు పోయి సంతకం పెట్టానని అంటారు. 930 జీవోలు ఉత్తుత్తి జీవోలని మాట్లాడతారు. మీకు ఉత్తుత్తి జీవోలొస్తాయి, తప్పుడు ఫిగర్‌లు వస్తాయి. మీరు అసత్యాలు చెబుతారు. ప్రజలను ఇవన్నీ వాస్తవాలను నమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ఇది ప్రింటింగ్ మిస్టేక్ అంటున్నారు. ముఖ్యమంత్రి గారికి కనీసం సబ్జెక్ట్ అర్థం కాకపోయినా, తెలియకపోయినా పక్కన క్లారిఫికేషన్ అడుగుతారు. ప్రింటింగ్ మిస్టేక్ అని ఆయన మాట్లాడతారు. ఆయన చెప్పిన భాష మాకు అర్థం కాదు, మమ్ములను బుకాయిస్తున్నారు. ఇది జిల్లాకు, జిల్లాకు ఇచ్చారు. ఈ పక్కన Socio Economic Survey ఇచ్చారు. కాబట్టి మీరు ఈ విధంగా తప్పుడు సమాచారం అన్నిట్లో ఇస్తున్నారు. మీ ఇళ్లన్నీ కూడా కాకిలెక్కలు. మీరు ఇచ్చిన ప్రాజెక్టులు అన్నీ కూడా కాకిలెక్కలు. మీరు ఇచ్చిన దానిలో ఆయకట్టు లేదని నేను స్పష్టంగా ఎస్టాబ్లిష్ చేశాను. మీరు కాలువలు త్రవ్వారు. ఆ కాలువలు ముడుపుల కోసం కాలువలు తప్ప ఇంకొకటి కాదు, అది కూడా ఎస్టాబ్లిష్ చేశాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, అల్టిమేట్‌గా ప్రతిపక్ష నాయకుడు గారికి ఈ రాష్ట్రంలో ఇళ్లు కట్టొద్దు, ఈ రాష్ట్రంలో పెన్షన్‌లు రాకూడదు, ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టవద్దు, ఈ రాష్ట్రంలో కాలువలు కట్టవద్దు. పోలవరం కడితే నాకు సన్మానం చేస్తానని అన్నాడు

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

కళ్లున్న వాళ్లు అయితే పోలవరం చూసి రండి, జరుగుతుందో లేదో. మెయిన్ డ్యాం కూడా జరుగుతుందో, లేదో చూసి రండి. అట్లాగే వుండండి, అట్లాగే మాట్లాడుతూ వుండండి. మరో నాలుగు సంవత్సరాలలో పోలవరం పూర్తవుతుంది. అప్పటికి కూడా మీరు అక్కడే వుంటారు, మేము ఇక్కడే వుంటాము. అప్పుడే సన్మానం చేద్దువు తొందరెందుకు పడుతున్నావు. ఇంత క్లియర్‌గా మా హౌసింగ్ మినిస్టరు చెప్పిన తరువాత కూడా మళ్లీ బుకాయించడానికే ప్రయత్నం చేస్తున్నారే. ఒక్కటి చంద్రబాబూ, ఇన్‌టెన్షనల్‌గా, స్ట్రాటజీగా కావాలనే తప్పుడు సమాచారం నేను హౌస్‌కు ఇచ్చానని చెప్పి ఈ హౌస్‌లో పెట్టిన ఘనత మీది. ఎల్లంపల్లి విషయంలో ఇన్‌టెన్షనల్‌గా తప్పుడు సమాచారాన్ని కావాలనే హౌస్‌కు ఇచ్చిన ఘనత మీవారిది. మీరేమిటండీ మమ్మలననేది. ఎంత క్లియర్‌గా హౌసింగ్ మినిస్టరు గారు చెప్పారు ఇప్పుడు.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : మీకు అవకాశం ఇచ్చాను, మీ లీడరు మాట్లాడారు కదా.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : 2006-07 సంవత్సరానికి సంబంధించి ఇందిరమ్మ మొదటి విడతలో తీసుకున్న ఇళ్లు, అంతకు ముందువి అవన్నీ కలిపి ఇందిరమ్మ మొదటి విడతగా క్లారిఫికేషన్ చేశాము. మొత్తం తీసుకున్న ఇళ్లు 18,78,000 అయితే అందులో ఇప్పటికి పూర్తయిన ఇళ్లు 11,86,000 ఇళ్లని చెప్పాము కదా మీకు క్లియర్‌గా. అలాగే ఇందిరమ్మ రెండవ విడతలో తీసుకున్న ఇళ్లు 25,71,000 అయితే అందులో ఇప్పటికి పూర్తయినవి 38,308 అని చెప్పాము కదా.

(''ఓక్స్ వ్యాగన్ గురించి కూడా చెప్పండి '' అని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు శ్రీ యన్. జనార్థన రెడ్డి నుండి అంతరాయం)

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : ఎందుకు మాట్లాడతావు జనార్థన్. నిన్ననే కదా చిన్నారెడ్డి కేసు అయిపోయింది, ఎందుకు ఊరికే మాట్లాడతావు.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు గారి పోడియంను చుట్టుముట్టి సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేయసాగారు )

మేడం డిప్యూటీ స్పీకర్ : అంటే మీరు అడిగిన వాళ్లకల్లా ఇవ్వాలంటారా? నాకయితే అర్థం కాలేదు. అంటే మీరు అడుగుతా వుంటే వెంటనే ఇచ్చేస్తారా? ఏమిటండీ మీరు? కూర్చోండి. అయితే ఇక్కడే వుండండి, అక్కడకు వెళ్లకండి, కూర్చోండి. జనార్థన రెడ్డి గారు మాట్లాడతారు. మీరు అక్కడకు వెళతారా, ఇక్కడ వుంటారా? ఏమిటండీ మీరు వినిపించుకోరు. మీరు ఇక్కడే వుండండి. వారికి అవకాశం ఇచ్చానని చెప్పిన తరువాత కూడా మీరు ఇక్కడే నిలబడితే ఎట్లా అండీ? జనార్థన రెడ్డి గారూ మాట్లాడండి. మీవాళ్లందరినీ కూర్చోమనండి. మీ సభ్యులను అందరినీ కూర్చోమనండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : ఒక్కటే అమ్మా, నాకేమీ అభ్యంతరము లేదు. స్పీకరు గారు జనార్థన రెడ్డి గారిని మాట్లాడమని చెప్పినప్పుడు మాకు ఏవిధమైన అభ్యంతరమూ లేదు. వారితో మాట్లాడించండి. కాదు, కాదు అమ్మా మాకేమీ అభ్యంతరము లేదమ్మా, మీరు నాగం జనార్థన రెడ్డి గారికి అవకాశం ఇవ్వండి. మీ ఆదేశాలు తప్పక శిరసావహించాల్సిందే. కానీ ఆయనకు అవకాశం ఇచ్చినప్పుడు ఓక్స్‌వ్యాగన్ అని చెప్పి మన సత్తిబాబును అన్నాడు, ఆయనకు కూడా అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, మీకు అవకాశం ఇచ్చాను మాట్లాడండి.

డా.యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు నన్ను బియ్యం రెడ్డి అని పిలిచారు. అది మర్యాదగా వుంటుందా అమ్మా? అది ఎవరు చెబితే పిలిచినాడు? ఇదే ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్షనేతగా పరుష పదజాలంతో అగౌరవపరుస్తూ మాట్లాడినాడు. ఆనాడు వున్నటువంటి శాసనసభ్యులు గానీ, ఆనాడు వున్నటువంటి ప్రతిపక్ష నాయకులు గానీ ఆ రోజు ఏదైతే వుందో నన్ను హీనాతిహీనంగా వీళ్లు మాట్లాడినా దానిని నేను పట్టించుకోలేదు. ఇవాళ ఒక్కటే చెబుతున్నాను. ఒక కోర్టు తీర్పు ఇచ్చింది, ఆ కోర్టు తీర్పును అది సస్పెండ్ చేసింది. అది ఇప్పుడు sub judice. రెండవది మేడం నేను ఒక్కటే చెబుతున్నాను. ఒక్క దానికి సమాధానం చెప్పండి ముఖ్యమంత్రి గారూ. నేను ఆ రోజు వేసిన కేసుకు మీరు ఏదైతే దానిని విత్‌డ్రా చేసేందుకు మీరు ఇచ్చారో, చిన్నారెడ్డి గారి మీద వేసిన కేసును మీరు విత్‌డ్రా చేస్తూ మీరు జీవో ఇచ్చారు. దానిని కూడా సబ్ జడ్జ్, అక్కడ వుండేటటువంటి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ అది ఒప్పుకోలేదు.

మ. 2.50

Nothing doing, కేసు నడవవలసిందే అని హైకోర్టు చెప్పింది. మీకు చాలా తెలివి ఉంది. నా తరఫున మాట్లాడేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని అపాయింట్ చేశారు. ఫలానా ఆయనను నా కేసు వాదించమని చిన్నారెడ్డి గారు ఒక అప్లికేషన్ పెడితే, కేసు వాదించడానికి మీరు వారిని అపాయింట్ చేశారు. అంటే ఈ ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందో అర్థం అవుతుంది. మమ్మల్ని జైలుకు పంపించినా మేము భయపడము. జైలులో ఉండి మీ అవినీతి మీద పోరాడతాము. మీ అవినీతి మీద, అక్రమాల మీద పోరాడతాను కాని వెనక్కి వెళ్లే పరిస్థితి లేదని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు! గుర్తుపెట్టుకోండి. ఒక అక్యూజ్డ్ చెబితే, నా కేసును వాదించడానికి మీరు స్పెషల్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను పెడతారా? ఇది న్యాయమా, ఇది ధర్మమా? ఈ ప్రభుత్వం నిలుస్తుందా?

ఓబుళాపురం మైన్స్ విషయంలో నేను డిఫర్ అయ్యానని పొద్దున మాట్లాడారు. మేడమ్! హైకోర్టు ఆదేశిస్తే, డిస్ట్రిక్ట్ జడ్జి అనంతపురం వెళ్లి నిస్సహాయత వ్యక్తం చేశారు. శాసనసభ్యులము కూడా అక్కడికి వెళ్లాము. మొత్తం భూమిలో మైనింగ్ జరుగుతుంది, ఎవరినీ రానివ్వమని అన్నారు. ఓ.ఎన్.జి.సి వాళ్ల పక్కనున్న మోడీ భూమిలోకి వెళ్లి 26 ఎకరాలలో మైనింగ్ తోడుతున్నారు. రోజుకు అయిదు కోట్ల రూపాయల మైనింగ్ జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు పూర్తిగా సపోర్ట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారి సపోర్ట్‌తో మైనింగ్ జరుగుతుంది. 39.5 హెక్టార్లు, 25.91/2 హెక్టార్లు, 6 హెక్టార్లు తప్పిస్తే మళ్లీ అదే ఓ.ఎన్.జి.సి డైరెక్టర్ రామచంద్రారెడ్డి గారు అక్కడ మైనింగ్‌కి అప్లికేషన్ పెట్టారు. మేము ఫైల్స్ అడిగాము. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. ఫైల్స్ చూపించమంటే, చూపించడం లేదు. మీ అవినీతిని బట్టబయలు చేస్తాము.

SRI N. KIRAN KUMAR REDDY: Under the Rules of Lok Sabha, any matter which is under adjudication by the court of law having jurisdiction in any part of the State cannot be raised in the House in any form such as Questions, Adjournment Motions, Cut Motions. మా రిక్వెస్ట్ ఒక్కటే. కోర్టులో ఏమి జరుగుతుందనేది ఇక్కడ మాట్లాడడానికి అవకాశం లేదు. ఇది ఫస్ట్ ఇష్యూ. ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడలేదు. ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదు. నిన్న ఏదో జరిగిందని చెప్పారు తప్ప ఆయన ఇంకేమి మాట్లాడలేదు. గవర్నర్స్ అడ్రెస్ పై ముగించాలి. Please see that it is completed.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, నేను డాక్టర్ వృత్తి చేసి రాజకీయాలలోకి వచ్చాను. నేను మర్డర్స్ చెయ్యలేదు. మర్డర్స్‌ని ప్రోత్సహించలేదు. రేప్‌లు చేసిన వారు బయట తిరుగుతున్నారు. మర్డర్స్ చేసిన వారు, భూ ఆక్రమణలు చేసిన వారు బయట తిరుగుతున్నారు. నన్ను లోపలకి పంపిస్తారంట ! ముఖ్యమంత్రి గారు.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, మీరు చెప్పినా, ఇటు పక్క సభ్యులు చెప్పినా, ఎవరు చెప్పినా జనార్థన్ రెడ్డి గారు వినడం లేదు. వారి సాహసగుణం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. ఎవరినో ఒకరిని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. న్యాయస్థానం కూడా ఆయనకు బుద్ధి చెప్పింది.

మేడమ్ డిప్యూటి స్పీకర్: న్యాయస్థానం విషయాలు ఇక్కడ మాట్లాడకండి.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, ఓక్స్‌వేగన్ గురించి మాట్లాడారు. ఉన్న మాట అంటే వారికి ఉలుకెందుకు? ఆ పక్కనున్న నాయకుడు కూడా మాట్లాడారు. ఆ నాయకునికున్న తెలివి తేటలు నాకు లేవు. అధ్యక్షా, అధ్యక్షా ....................

("ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

MADAM DEPUTY SPEAKER: There are 33 amendments to the Motion of Thanks on Governor's Address and they are before the House.

మ.3.00

MADAM DEPUTY SPEAKER: The question is:

"That an Address be presented to the Government as follows: "That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in this Thirteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 11.02.2008."

(PAUSE)

The Motion was adopted and the Address was presented.

## ప్రకటన
## కట్‌మోషన్స్ స్వీకరించు గడువు గురించి

I am to announce to the House that Cut Motions to the Demands for Grants for Budget 2008-2009 will be received upto 5.00 PM on 25th February, 2008.

("ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్: అరుణ గారు! బడ్జెట్ పైన మాట్లాడండి.

("ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

## 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)పై సాధారణచర్చ

(మొదటిరోజు)

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల): అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖామంత్రి గారైన శ్రీ కె. రోశయ్య గారు గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా అయిదవ సారి రాష్ట్ర పన్నెండవ శాసనసభకు 2008-09 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్
ప్రభుత్వ బడ్జెట్ పైన మాట్లాడే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ఎవరు మాట్లాడుతున్నారు?

("ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు చెయ్యసాగారు)

(Continued interruptions)

The House is adjourned to meet again at 8.30 AM tomorrow

(The House then adjourned at 3.01 PM to meet again at 8.30 AM tomorrow i.e., Thursday the 21st February, 08)